02-5Pg1exHMNWJQEBPRCK.qxd:02-5Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 6:09 AM Page 1

బాబును మళ్ళీ రప్పిద్దాం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 92 పేజీలు: 16 వెల: 6.50

బాబును మళ్ళీ రప్పిద్దాం




02-5pg2exHMNWJQER.qxd:02-5pg2exHMNWJQER.qxd 1/1/02 7:24 AM Page 1





బుధవారం ధుబ్రిజిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ

# కీలక బాధ్యత కలెక్టర్లదే

>> డైన ఎన్నికల కోడ్ పరిమితులు అతిక్రమిస్తే చర్యలు తీసుకునే దిశలో ఎన్నికల అధికారులు వ్యవహరించాలన్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 182 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలో ఎన్నికల సక్రమంగా నిర్వహించే బాధ్యత జిల్లా కలెక్టర్లు,జిల్లా ఎస్పీలదేనన్నారు. సున్నిత గ్రామాలు,గ్రామాలపై దృష్టి పెట్టాలన్నారు. రీ పోలింగ్‌కు అవకాశం లేకుండా అత్యంత పటిష్టంగా చర్యలుండాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోను ఎన్నికల కోడ్‌ను రాజకీయ పక్షాలు అతిక్రమించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ ప్రతినిధులు రూ.50వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తుచేయాలన్నారు.ఈ విషయంలో వ్యాపారులు,సాధారణ పౌరులకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇందుకు రాష్ట్రమంతటా ఒకే విధానం అనుసరించేలా త్వరలోనే ప్రామాణిక నిర్వహణ పద్ధతి(ఎస్.ఓ.పి) అందుబాటులోకి తెస్తామని పునరుద్ఘాటించారు. గ్రామాల్లో ఓటర్లు ఆలోచించే దిశలో జరిగే మద్యం,నగదు,ఇతర ఉచితాల పంపిణీపై నిఘా ఉండాలన్నారు.

# జగన్‌కు 'పొలిటికల్ హాలిడే'

>> యాక్ట్ ద్వారా జగన్ ప్రజల ఆస్తులు దోచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రేపు తాకట్టు పెట్టాలంటే తన దగ్గర పేపర్‌లు ఎక్కడివి అని ప్రశ్నించారు. ఒకటి మోచేతి కింద అంబలి తాగే బ్రతుకులు మనకి కావాల్నా. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గంజాయి పండించే ఉన్మాదులను ఉక్కు పాదంతో అణిచివేస్తానని హెచ్చరించారు. జోగేశ్వరరావును జనసేన పార్టీ అభ్యర్థిగా చూడండని పేర్కొన్నారు. ఆయన పని చేయకపోతే తన చొక్కా పట్టుకుని నిలదీయండని తాను సమాధానం చెబుతానని పేర్కొన్నారు. ద్రాక్షారామ దేవస్థానం నుండి భూములు పొంది కాపులకు కల్యాణ మండపం కడతానని రెండు దశాబ్దాలైనా కట్టకుండా ఎందుకు అన్యాయం చేశారో తోట ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాపు కులం పేరు చెప్పుకుని తోట త్రిమూర్తులు తన ఆస్తులు పెంచుకున్నారే తప్ప ఆ సామాజిక వర్గానికి ఒక్కటి చేసిందేమీ లేదని విమర్శించారు. వేగుళ్ళ లీలా కృష్ణ మాట్లాడుతూ తమ కోరిక ప్రకారం గతంలో రైతు సమస్యలపై మండపేట నియోజకవర్గానికి పవన్ కల్యాణ్ రెండుసార్లు విచ్చేశారని పేర్కొన్నారు.ఇప్పుడు అడిగిన వెంటనే మండపేట వారాహి విజయభేరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వేగుళ్ళ అజయ్ బాబు పవన్‌ను సత్కరించారు. వేదికపై మండపేట మున్సిపల్ మాజీ చైర్పర్సన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వి.సాయికుమార్‌బాబు, కొత్తపేట జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# పేదల పక్షాన ఉన్నా

>> ముఖ్యమంత్రులుగా అవకాశం ఇవ్వాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సామాజిక న్యాయం పాటిస్తు 100 స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను బరిలో నిలిపిందని గుర్తు చేసారు.రాష్ట్రంలో సామాజిక న్యాయం వైఎస్సార్సీపీ ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలు నమ్మారని అందుకే తమకు పట్టం కట్టారన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీ పక్షాన నిలబడి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సిఎం జగన్ ప్రజలను కోరారు.ఏలూరు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని,ఎంపి అభ్యర్థి కారుమూరి సునీల్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి సునీల్ యాదవ్,దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయిచౌదరి,నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్‌రావు,ఏలూరు నగర మేయర్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కన్ను

>> యలు విరాళంగాలుకు 6000 రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు అందజేస్తామని ప్రతి ఒక్క తల్లికి అమ్మఒడి అందజేస్తామని ఆయన అన్నారు. రాక్షస పాలనను సాగనంపి సంక్షేమ పాలన ప్రజలు ఎన్నుకోవాలని తెలుగుదేశంపార్టీ ,జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ ఐదేళ్ల పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు మరికొద్ది రోజుల్లో స్వర్ణయుగం రానుందని అన్నారు. సామాన్యులు మొదలుకుని వ్యాపారుల వరకు అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదే విధంగా ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ని ప్రజలు ఆదరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రతలు

>> జిల్లాలో ఇప్పటి వరకు విజయవాడ, జగ్గయ్యపేట, నందిగామలో అత్యధిక ఉష్ణోగ్రతలు మే నెలలో నమోదయ్యాయి.ఈ ఏడాది మే అడుగుపెట్టే సరికే ఈ మూడు ప్రాంతాల్లో సగటు ఉష్ణోగ్రత దగ్గర.దగ్గర 45.8 ఉంది. ఏప్రిల్‌లో 46 డిగ్రీలు నమోదు కావడమే అరుదనుకుంటే కర్నూలు జిల్లా జి. సింగవరంలో గరిష్ఠంగా 46.4 డిగ్రీలు, నంద్యాల జిల్లా గోస్పాడులో 46.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు, గుంటూరు,కాకినాడ,శ్రీకాకుళం,విజయనగరం,భీమవరం,రాజమండ్రి నగరాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.బుధవారం 34 మండలాల్లో తీవ్ర వడగాలులు, 216 మండలాల్లో వడగాలులు వీచే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. 15 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. 67 మండలాల్లో తీవ్ర వడగాలులు, 83 మండలాల్లో వడగాలులు వీచాయి. ఎండలకు జనం ఇంట్లో ఉన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డీహైడ్రేషన్, విపరీత మైన తలపోటు,నిద్రలేమి,జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎండలు,కూలర్లు కూడా ఉపశమనం ఇవ్వడంలేదని ప్రజలు అంటున్నారు.

# బుద్ధి చెప్పండి

>> కవర్గంలోని అన్నిమండలాలకు కాలువకు నీరందించాలనలనే ఏర్పాటు చేశారు. అయితే నేడు బ్రహ్మంసాగర్‌కు నీటి నిల్వలు ఉంచడమే గగనంగా మారిందని, ఇక రైతాంగానికి ఏమి నీరందిస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ఒక్కటి కూడా నెరవేర్చుకోలేని స్థితిలో జగన్ ఉన్నారనని, బిజెపితో కుమ్మక్కై తనపై ఉన్న కేసులను నీరుగార్చేవిధంగా ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా అనే మాట లేకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఏపికి ప్రత్యేక హోదా వస్తుందని ఈ ప్రాంత నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రజలు గమనించాలని జిల్లాలోని రాజకీయ పరిణామాలు రాష్ట్రస్థాయిని శాసించేలా ఉన్నాయని ఇక్కడ ఓటమి జరిగితే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు.



బుధవారం పశ్చిమబెంగాల్‌లోని మాల్దా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సిఎం మమతా బెనర్జీ

# జనసేనకు నిరాశ

>> టిక్కెట్టు కేటాయించమని హైకోర్టుకు ఇసి తరపు న్యాయవాదులు వివరించారు. గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఇలా చేస్తామని ఎన్నికల కమిషన్ పేర్కొంది.దీంతో ఈ కేసును ముగిస్తున్నట్లు హైకోర్టు తెలిపింది.ఇది కొంత వరకు జనసేనకు ఊరటను ఇచ్చినా మిగిలిన నియోజకవర్గాల్లోను గాజు గ్లాసును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించవద్దన్న అభ్యర్థనను హైకోర్టు త్రోసిపుచ్చడంతో నిరాశకు గురైంది.

## కేన్సర్ బాధితుడికి జాక్‌పాట్ లాటరీలో 10వేల కోట్లు !

**లావోస్,మే 1:** కేన్సర్‌తో బాధపడుతున్న ఓ వ్యక్తి జాక్‌పాట్ కొట్టేశాడు. లాటరీలో ఏకంగా రూ.10వేల కోట్లకు పైగా గెలుచుకున్నాడు. క్యాన్సర్‌తో పోరాడుతున్న ఓ వ్యక్తి అదృష్టం వరించింది.పవర్ బాల్ లాటరీ గేమ్‌లోభారీ జాక్‌పాట్‌ను సొంతం చేసుకున్నాడు. ఏకంగా 1.3 బిలియన్ డాలర్లను గెలుచుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. లావోస్‌కు చెందిన 46 ఏళ్ల చెంగ్‌సైఫాన్ కొన్నాళ్ల క్రితం అమెరికాకు వలస వచ్చారు. ఆయన కొన్నేళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఏనిమిదేళ్లుగా కీమోథెరపీ చేయించుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పవర్‌బాల్ లాటరీ చెంగ్ టిక్కెట్లు కొనుగోలు చేశారు. ఇటీవల నిర్వహించిన ఈ డ్రాలో ఒక్క టిక్కెట్ మొత్తం ఐదు నంబర్లు (22, 27, 44, 52,69)తో సరిపోలిందని .. దీని విలు 1.3 బిలియయన్ డాలర్లు (రూ. 10వేల 842కోట్లకు పైగా) అని లాటరీ నిర్వాహకులు వెల్లడించారు. టాక్స్ భాగంలో 422 మిలియన్లు తగ్గించి మిగిలిన మొత్తాన్ని అతనికి చెల్లిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 02-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
నవమి రా.1.54, ధనిష్ఠ రా.1.48,
వర్జ్యం ఉ.6.56-8.27
దు.ఉ.10.05-10.26, మ.3.12-4.03
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యుల సలహాలు తీసుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా చివరికి విజయం సాధిస్తారు.స్వల్ప ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** కుటుంబ సభ్యుల సహాయం అందుకుంటారు. కోవ తాపాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** ఋణ వత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**సింహం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**కన్య :**కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**తుల :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. తగాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.

**మకరం :** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పనులలో జాప్యం జరిగినా విజయం సాధిస్తారు.

**కుంభం :** బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితాన్ని సాధిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 479594
2nd Prize Rs.7000/- 74700
3rd Prize Rs.3500/-
05269 29311 50228 62890 68129
69567 78549 88617 91071 94454
4th Prize Rs.200/-
0076 0163 0282 2468 3238 4096 5661
5790 8826 9183
5th Prize Rs.100/-
1390 1491 1801 2135 4281 5918 6329
7755 8570 9435
6th Prize Rs.50/-
0102 1941 3743 5303 6312 7532 9155
0218 2019 3829 5434 6317 7539 9156
0397 2129 3906 5445 6405 7582 9186
0636 2143 4013 5460 6420 7592 9209
1043 2149 4152 5469 6479 7826 9419
1126 2172 4283 5510 6552 8100 9527
1235 2218 4504 5629 6688 8118 9621
1371 2561 4517 5784 6800 8270 9689
1375 2936 4615 5844 6812 8727 9781
1410 2948 4728 5923 6867 8794 9934
1514 3088 4778 5933 7116 8893
1578 3202 4786 6044 7227 9051
1703 3258 4897 6070 7341 9086
1799 3523 4968 6087 7484 9113
1814 3618 5030 6183 7485 9147

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 154938
2nd Prize Rs.7000/- 11890
3rd Prize Rs.3500/-
10361 20590 37456 38788 44743
67527 69373 82019 82792 94748
4th Prize Rs.200/-
0945 2087 4042 4454 6375 6387 7074
7819 8385 8402
5th Prize Rs.100/-
0129 0820 2356 3410 5563 6311 6901
7350 8052 8582
6th Prize Rs.50/-
0007 1969 2984 4852 6575 7615 8827
0023 1988 3078 5512 6631 7652 9020
0267 2187 3272 5789 6774 7716 9109
0281 2227 3327 5880 7024 7887 9110
0333 2348 3381 5969 7039 7905 9203
0477 2371 3590 6002 7093 7945 9453
0638 2389 3605 6123 7109 8139 9529
0724 2441 3965 6224 7152 8387 9543
0900 2465 4091 6269 7197 8409 9960
1015 2535 4191 6291 7296 8434 9965
1069 2540 4238 6339 7344 8487
1113 2617 4243 6412 7497 8547
1447 2626 4711 6486 7532 8620
1851 2699 4784 6499 7603 8645
1934 2758 4848 6534 7607 8783

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 488371
2nd Prize Rs.7000/- 65961
3rd Prize Rs.3500/-
11126 23537 23735 36037 37274
51262 61822 63123 89141 98057
4th Prize Rs.200/-
0009 0980 2012 2993 4919 5824 6792
6886 7556 9821
5th Prize Rs.100/-
0018 2371 4503 4867 5843 6288 7421
8124 9902 9959
6th Prize Rs.50/-
0114 1493 3039 4556 6286 7514 8726
0163 1681 3114 4562 6345 7815 8849
0167 1716 3130 4580 6379 7874 9055
0227 1790 3257 4645 6518 7966 9092
0498 1966 3280 4819 6848 7978 9171
0507 2110 3407 4823 6859 8065 9306
0602 2174 3448 5279 6949 8090 9681
0621 2207 3630 5296 6985 8123 9735
0636 2269 3675 5373 7029 8131 9806
0795 2276 3898 5614 7081 8160 9936
1069 2386 4049 5743 7269 8328
1089 2653 4061 5812 7345 8330
1152 2656 4128 5905 7347 8570
1307 2679 4247 5947 7398 8623
1455 3007 4282 6115 7496 8659

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 825659
2nd Prize Rs.7000/- 50099
3rd Prize Rs.3500/-
13841 22902 30568 33336 37492
45062 71925 87338 93465 96201
4th Prize Rs.200/-
0147 0343 3810 4765 5064 6549 8619
9399 9862 9981
5th Prize Rs.100/-
0029 2499 2665 7236 7719 7767 8234
8664 8944 9357
6th Prize Rs.50/-
0115 1312 2769 3571 5228 7121 9332
0172 1373 2795 3611 5237 7131 9379
0242 1397 2836 3973 5249 7232 9485
0253 1441 2903 4231 5483 7276 9495
0340 1532 3117 4365 5548 7531 9513
0559 1553 3150 4377 5872 7609 9544
0589 1875 3177 4397 5909 7635 9652
0596 1876 3237 4436 6260 7759 9953
0665 1928 3271 4644 6434 7856 9954
0694 2032 3310 4660 6529 8365 9985
0695 2063 3332 4917 6544 8496
0697 2317 3425 5070 6636 8549
0761 2341 3440 5096 6711 8746
1072 2662 3501 5099 6881 9089
1131 2666 3525 5224 7056 9233

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 354716
2nd Prize Rs.7000/- 43720
3rd Prize Rs.3500/-
17349 24157 37672 52582 68012
71871 73235 81336 86280 99848
4th Prize Rs.200/-
2276 3550 4081 4374 5226 5512 5825
6201 6600 8771
5th Prize Rs.100/-
0061 0698 0836 1497 2076 3999 5046
5133 7332 7402
6th Prize Rs.50/-
0003 1068 2442 3678 5721 6858 8923
0055 1082 2457 3790 5765 7162 8957
0068 1260 2690 3868 5790 7472 8970
0076 1471 2870 4189 5813 7706 9083
0093 1489 2899 4313 5816 7824 9243
0171 1573 2911 4650 5947 7987 9391
0328 1855 3186 4807 6126 7989 9587
0561 1924 3213 4820 6232 8054 9692
0573 2073 3322 4839 6240 8069 9715
0605 2242 3409 5094 6244 8250 9733
0794 2245 3441 5444 6256 8365
0826 2302 3469 5543 6392 8405
0889 2369 3491 5656 6487 8443
0960 2392 3575 5677 6693 8592
0994 2399 3576 5713 6847 8607

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 948999
2nd Prize Rs.7000/- 18677
3rd Prize Rs.3500/-
03459 10576 41959 57276 58765
61975 74326 77245 79189 94104
4th Prize Rs.200/-
0205 1787 3961 4667 5985 6578 7297
8247 8252 8691
5th Prize Rs.100/-
2293 3307 3360 4258 4627 5519 7364
7601 8648 9089
6th Prize Rs.50/-
0076 1785 3364 4565 6972 7889 9071
0163 1987 3393 4605 7006 8109 9083
0417 1998 3565 4639 7013 8123 9123
0459 2054 3599 4722 7049 8179 9255
0869 2419 3654 4977 7095 8235 9266
0909 2456 3708 5178 7123 8305 9413
1036 2542 3776 5266 7310 8568 9550
1129 2561 3822 5498 7362 8604 9607
1291 2625 3860 5783 7434 8643 9791
1385 2823 3927 6097 7489 8680 9903
1413 2913 4014 6278 7605 8777
1443 2947 4209 6481 7681 8800
1639 2984 4392 6633 7682 8880
1695 3030 4448 6710 7754 8884
1746 3114 4547 6833 7789 9017

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 312523
2nd Prize Rs.7000/- 63623
3rd Prize Rs.3500/-
04523 12805 14919 24365 24899
32331 48627 59972 84301 98070
4th Prize Rs.200/-
0819 1518 1638 4205 4869 5134 5916
6583 7275 7724
5th Prize Rs.100/-
0387 0830 1457 1760 2018 5350 5792
6047 8501 8594
6th Prize Rs.50/-
0025 1622 3080 3998 5456 7308 8917
0077 1628 3190 4021 5555 7343 9033
0257 1781 3241 4164 5621 7505 9050
0329 1843 3279 4354 5624 7512 9062
0365 1969 3415 4393 5900 7639 9118
0488 2082 3557 4422 6200 7774 9337
0594 2293 3626 4548 6446 7928 9476
0657 2355 3641 4681 6751 8144 9542
0821 2505 3661 4730 6752 8250 9691
0879 2557 3704 4865 6760 8367 9944
0955 2885 3732 5178 7011 8408
1036 2887 3829 5181 7025 8585
1056 2985 3847 5242 7081 8680
1388 3048 3897 5364 7200 8742
1587 3050 3944 5432 7304 8782

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 761771
2nd Prize Rs.7000/- 89875
3rd Prize Rs.3500/-
06735 21863 26559 48419 52140
56682 58377 64819 76638 79307
4th Prize Rs.200/-
1454 2819 3516 3686 5081 6718 6891
7055 8637 9379
5th Prize Rs.100/-
0569 1264 1991 2007 3504 4707 6536
7345 8273 9120
6th Prize Rs.50/-
0419 1881 3404 4665 6119 7615 9230
0446 1905 3418 4808 6192 7725 9378
0709 2022 3534 4811 6262 7802 9383
0741 2073 3538 4882 6481 7839 9468
0758 2091 3565 4894 6494 7933 9687
0859 2275 3634 4975 6573 7967 9738
0884 2324 3645 5110 6635 8126 9789
0903 2494 3656 5196 6789 8195 9801
0910 2523 3870 5212 6911 8307 9825
1077 2538 3871 5250 7017 8420 9841
1289 2627 3973 5278 7049 8526
1298 2875 4205 5400 7185 8600
1313 3292 4210 6000 7291 8842
1407 3295 4346 6021 7339 8883
1432 3372 4489 6100 7370 9214

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 234918
2nd Prize Rs.7000/- 76519
3rd Prize Rs.3500/-
08385 14921 17288 21943 22897
29734 44065 69768 77242 82261
4th Prize Rs.200/-
0515 0712 1049 3464 5850 6236 7848
7938 7991 9046
5th Prize Rs.100/-
0334 1193 4706 5328 6065 6726 7148
7149 7707 9146
6th Prize Rs.50/-
0251 1554 2681 4145 6568 7742 9540
0285 1582 2749 4278 6594 7757 9573
0451 1643 2776 4400 6616 7871 9646
0484 1823 2880 4428 6754 8172 9776
0555 1825 2930 4500 6881 8271 9799
0614 1843 2965 4552 6883 8293 9869
0673 1977 3015 4585 6886 8364 9870
0699 1996 3300 4799 6947 8414 9906
0802 2020 3332 4955 7373 8639 9971
0943 2147 3533 5686 7384 8677 9972
0971 2326 3585 5923 7466 8908
1074 2436 3741 6153 7473 8949
1229 2464 3862 6186 7503 9357
1285 2657 3998 6448 7604 9472
1410 2662 4133 6511 7649 9492

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 338476
2nd Prize Rs.7000/- 49862
3rd Prize Rs.3500/-
20608 24780 27896 43252 48795
59031 65825 70313 70843 92408
4th Prize Rs.200/-
1881 2713 3638 3695 3872 5288 6289
6516 6965 9145
5th Prize Rs.100/-
2669 2922 4919 5700 5718 5982 6252
6332 6467 8249
6th Prize Rs.50/-
0061 1781 2996 4328 6100 7586 9152
0149 1837 3100 4355 6263 7649 9235
0221 1856 3216 4399 6358 7707 9336
0349 2004 3274 4888 6384 7797 9647
0680 2029 3598 4957 6537 7930 9705
0937 2177 3739 4985 6544 7992 9725
0944 2184 3756 5236 6554 8124 9804
0966 2223 3821 5360 6686 8296 9874
1049 2306 3825 5615 6697 8419 9890
1331 2502 4047 5653 6727 8438 9911
1368 2559 4100 5733 7243 8472
1502 2899 4146 5866 7250 8580
1508 2936 4189 5896 7331 8753
1557 2947 4202 6063 7467 8867
1652 2991 4309 6082 7533 9118

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 449989
2nd Prize Rs.7000/- 96483
3rd Prize Rs.3500/-
17490 28575 29805 36593 36870
46467 61362 72132 88447 97487
4th Prize Rs.200/-
0325 1344 1938 3824 3984 5711 6380
6606 6720 9710
5th Prize Rs.100/-
0791 1637 2351 2514 2633 3683 3686
5535 6679 7508
6th Prize Rs.50/-
0055 1853 2683 4175 5640 6856 8553
0336 1913 2883 4228 5751 6899 8630
0382 1983 2931 4241 5754 7016 8925
0525 2010 3027 4323 5825 7101 9186
0561 2068 3068 4343 5935 7286 9344
0684 2074 3086 4478 6157 7315 9391
0782 2204 3250 4484 6159 7392 9797
0875 2358 3366 4961 6175 7491 9807
0883 2376 3389 5045 6233 7649 9852
0898 2411 3577 5055 6510 8008 9981
1140 2500 3682 5091 6635 8240
1142 2520 3790 5116 6704 8448
1182 2551 3807 5130 6705 8454
1565 2595 4026 5244 6710 8462
1644 2599 4065 5451 6798 8481

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 761824
2nd Prize Rs.7000/- 18596
3rd Prize Rs.3500/-
11576 25976 29637 34888 47289
57483 73691 86705 94561 95739
4th Prize Rs.200/-
0492 0928 1836 1848 2464 3032 8568
8982 9555 9689
5th Prize Rs.100/-
0244 0314 5141 5227 6023 6291 6726
8628 9220 9875
6th Prize Rs.50/-
0008 1629 2799 4136 5507 7287 8527
0040 1663 2819 4408 5605 7362 8578
0136 1754 2928 4531 5663 7381 8586
0194 1817 2940 4645 5689 7513 8675
0461 1862 2941 4673 6076 7565 8685
0592 1881 3176 4801 6085 7849 8790
0626 1931 3793 4824 6434 8036 8891
0992 2155 3832 5000 6475 8065 9142
0999 2162 3840 5013 6670 8087 9804
1142 2399 3873 5047 6844 8136 9870
1299 2430 3912 5063 6879 8143
1358 2493 3976 5450 6940 8186
1379 2555 4000 5454 7005 8252
1413 2653 4037 5466 7202 8254
1503 2705 4054 5498 7272 8443

# దిశ ఎన్‌కౌంటర్ కేసు సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార ఘటన, అనంతరం జరిగిన నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ ఉదంతంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌ను తప్పుపడుతూ ఇందుకు కారకులైన పోలీసులతో పాటు వారికి సహకరించిన నాటి షాద్ నగర్ తహసీల్దార్‌పై చర్యలకు ఆదేశించిన జస్టిస్ సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు సింగిల్ బెంచ్ బుధవారం స్టే విధించింది. 2019 నవబంర్ 27వ తేదీ సాయ ంత్రం ఏడున్నర గంటల సమయంలో శంషాబాద్ టౌన్‌లో నివసించే వెటర్నరీ వైద్యురాలు దిశ గచ్చిబౌలి నుంచి ఓఆర్ఆర్ మీదుగా శంషాబాద్ సమీపంలో గల తొండు పల్లి చెక్‌పోస్టుకు వచ్చి అంతకు ముందు అక్కడ వున్న తన ద్విచక్ర వాహనాన్ని తీసుకునేందుకు వెళ్లగా ఒక పథకం ప్రకారం మహమ్మద్ ఆరిఫ్, జొల్లు శివ, జొల్లు న వీన్, చింతకుంట చెన్నకేశవులు అనే నలుగురు (వీరంతా లారీ డ్రైవర్ కం క్లీనర్లు) కిడ్నాప్ చేసి పక్కనే గల నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి సామూహికంగా అత్యా చారం చేసి, ఆనక హత్య చేయడం తెలిసిందే. అనంతరం హతురాలి శవాన్ని నలుగురు నిందితులు అంతకు ముందు తాము వెంట తెచ్చుకున్న లారీలో షాద్‌నగర్ స మీపంలోని చటాన్‌పల్లి వద్ద బ్రిడ్జి కింద పడవేసి పెట్రోల్ పోసి కాల్చి వేయడం విదితమే. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై అప్పట్లో వేటు పడింది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై వెంటనే రంగంలో దిగిన పోలీసులు నలుగురు నిందితులను 24 గంటల వ్యవధిలోనే వారి సొంత ఊరు మహబూబ్‌నగర్‌లో అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని తరువాత నలుగురు నిందితులను ఘటనా స్థలంలో విచారించేందుకు 2019 డిసెంబర్ ఆరవ తేదీన చటాన్‌పల్లిలో దిశను కాల్చి చంపిన స్థలానికి తీసుకువెళ్లగా అక్కడ నిందితులు పోలీసులతో గొడవకు దిగడం, ఆయుధాలను లాక్కుని దాడికి యత్నించడంతో వెంటనే తేరుకున్న పో లీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు నిందితులు అక్కడికక్కడే హతమయ్యారు. కాగా దిశ హత్యాచార ఘటన ఎంత సంచలనం రేపిందో ఈ ఘాతుకా నికి పాల్పడ్డ నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ అంతకు మించిన సంచలనం రేపింది. అప్పట్లో ఈ ఎన్‌కౌంటర్ దేశ వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా నిలిచింది. అప్పట్లో సైబ రాబాద్ కమిషనర్‌గా ప్రస్తుత ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వున్నారు. అప్పట్లో సజ్జన్నార్ సహా పోలీసుల ఫోటోలకు ప్రజలు పూలు వేసి, పాలాభిషేకం చేశారు. కాగా ఈ ఎ న్‌కౌంటర్‌పై హక్కుల సంఘాలు కోర్టును ఆశ్రయించడంతో దీనిపై విచారించేందుకు ప్రభుత్వం సుప్రీం కోర్టు రిటైర్డు జస్టిస్ సిర్పూర్‌కర్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసింది.

# కూటమి మేనిఫెస్టో

>> వైఎస్సార్సీ ప్రభుత్వం అనవసర ఖర్చులను పెట్టిందన్నారు. ఉదాహరణకు అక్కరలేని అడ్వైజర్లు ఎంతో మంది ఉన్నారన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే ఇలాంటి వేస్ట్ ఖర్చులను తగ్గించి ఇలాంటి అడ్వైజర్లను తొలగిస్తామన్నారు. రెవెన్యూ రేషియో చాలా తక్కువగా ఉందని, జగన్‌రెడ్డి జె గ్యాంగ్ దోపిడీతో ట్యాక్స్ రెవెన్యూ అంతా తగ్గిపోయిందన్నారు.. దాన్ని దారిలోకి తీసుకొస్తామని యనమల తెలిపారు. ఓన్ ట్యాక్స్ రెవెన్యూ కూడ పెద్దగా లేదన్నారు. ట్యాక్స్ జిఎస్డీపి రేసియోలో ఎపి ప్రభుత్వం చాలా తక్కువ స్థాయిలో ఉందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ట్యాక్స్‌లు పెంచకుండా, ఓన్ ట్యాక్స్ రెవెన్యూ పెంచుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

టిడిపి ప్రభుత్వంలో ఎకనామిక్ గ్రోత్ రేట్ డబుల్ డిజిట్‌లో ఉంటే. వైకాపా దాన్ని సింగిల్ డిజిట్‌కు తెచ్చిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ డబుల్ డిజిట్‌కు జిఎస్డీపిని తీసుకొస్తామన్నారు.. సంక్షేమంతోపాటు అభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని కూటమి మేనిఫెస్టోను తయారు చేసిందన్నారు. కూటమి మేనిఫెస్టోతోనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందని యనమల పేర్కొన్నారు.

# వాజ్‌పేయ్ హయాంలోనే రిజర్వేషన్లు తీయడానికి ప్లాన్

**రాజ్యాంగం మార్చేందుకు 2000లోనే బిజెపి కుట్ర మొదలైంది**

**2002లోనే జస్టిస్ వెంకటాచలమయ్య కమిషన్ నివేదిక ఇచ్చింది**

**బిజెపి ఆలోచనలను బయటపెట్టిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** అబద్దాల యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ మోడీ, రిజిస్ట్రార్ అమిత్‌షా అంటూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ మూల సిద్ధాంతమని, ఆ సిద్ధాంతాలను అమలు చేయడానికే బిజెపిని ఏర్పాటు చేశారని అన్నారు. కోరుట్ల కాంగ్రెస్ సభలో సంచలన వ్యాఖ్యలు చేసిన అనంతరం హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి బిజెపి కుట్రలను బయటపెట్టారు. కేంద్రం చేస్తున్న దాడులను మీరందరూ చూశారని, ఆర్‌ఎస్‌ఎస్ మూల సిద్ధాంతాలపై నిర్దిష్టమైన ఆరోపణ చేస్తున్నానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనేదే బిజెపి అజెండానని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చ జరగకుండా బిజెపి శాయశక్తులా ప్రయత్నించిందని తెలిపారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చించినందుకే తనపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. గాంధీభవన్‌కు వచ్చి కాంగ్రెస్ నేతలకు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. మోదీ,అమిత్‌షా పోలీసులతో నను బెదరించాలని చూస్తే అది జరగదు, అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలని సిఎం హెచ్చరించారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కెఆర్ నారాయణన్ ప్రసంగించారని, రాష్ట్రపతి ప్రసంగ సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రిజర్వేషన్ల రద్దు గురించి ఆధారాలతో సహా నేను వాదిస్తున్నాని అన్నారు. తమ వాదనలపై సరైన వివరణ ఇచ్చుకోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్‌షాకు ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ,సిబిఐ,ఢిల్లీ పోలీసులను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. బిజెపి కుట్రను తిప్పి కొట్టాడానికి తాను కచ్చితంగా పోరాడుతానని హెచ్చరించారు. రిజర్వేషన్ల అంశంపై గతంలో మీ మంత్రులు చేసిన వ్యాఖ్యలు చూడకుండా మాట్లాడుతున్నారని ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి అమిత్‌షాలను తప్పుపట్టారు. నాటి ప్రధాని వాజ్‌పేయ్ హయాంలోనే రిజర్వేషన్లు తీయడానికి ప్లాన్ జరిగిందని, 2024 ఎన్నికల్లో మీ సీక్రెట్ అజెండాను నేను బయట పెట్టానని, రాజ్యాంగాన్ని మార్చేందుకు 2000 సంవత్సరలో వాజ్‌పేయి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారంటూ అప్పటి గెజిట్ కాపీని మీడియాకు విడుదల చేశారు.

మీ ముందు లొంగిపోతానని ఈ ఢిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ సిఎంగా రిజర్వేషన్లను కాపాడాలని, నాకు ఇచ్చిన హోదా దళిత,గిరిజన,బీసఈ3లు ఇచ్చిందే,వారి కోసం కొట్లాడుతానన్నారు. రాజ్యాంగంపై సమీక్షించాలని వాజ్‌పేయి ప్రభుత్వం గెజిట్ ఇచ్చారని, రాజ్యాంగాన్ని మార్చడానికి జస్టిస్ వెంకటాచలమయ్య కమిషన్‌ను వేశారని వివరించారు. రాజ్యాంగాన్ని ఏ విధంగా సవరించాలని 2002లో వెంకటాచలమయ్య కమిషన్ స్పష్టమైన నివేదిక ఇచ్చిందని, అయితే 2002లో ఇచ్చిన నివేదిక అందుబాటులో లేదని, దానిని సీక్రెట్‌గా పెట్టారని పేర్కొన్నారు. బిజెపిని తిరస్కరించి 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బిజెపికి లేకుండా పోయిందని, రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. ఆర్‌ఆర్‌ఎస్ సిద్ధాంతకర్త ఎమ్జీ వైద్యం 2015లో రిజర్వేషన్లు అవసరం లేదని, క్యాస్ట్ పరమైన రిజర్వేషన్లు రద్దు చేయాలని రాశారని పేర్కొన్నారని గుర్తు చేశారు. దళితులకు సమానత్వం, హక్కులు లేని హిందూ సమాజం మేలని మాధవ్ సదాశివ్ గోల్వాల్కర్ రాశారని వివరించారు.

చదువు గత వారంతాల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 92 పేజీలు: 16 వెల: 6.50

**నిజాలు త్వరలో తెలుస్తాయి: ప్రజ్వల్ రేవణ్ణ** 5లో

**ఢిల్లీలో 100 స్కూళ్లకు బాంబు బెదిరింపులు**



సర్వజనుల సంక్షేమం కోసం

బాబును మళ్ళీ రప్పిద్దాం

Issued by Telugu Desam Party

## ప్రజల ఆస్తులపై జగన్ కన్ను



బుధవారం చీరాల ప్రజాగళంలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

### జగన్ పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ కరవు

### టిడిపి సర్కార్ చేనేతలను ఆదుకుంటుంది

### చీరాల 'ప్రజాగళం' సభలో చంద్రబాబు

**చీరాల ,మే 1,ప్రభాతవార్త :** ప్రజల ఆస్తులపై జగన్ ప్రభుత్వం కన్ను వేసిందని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజలను మోసం చేస్తుదని జగన్ ప్రభుత్వం ఉచ్చుల్లో ప్రజలు పడవద్దని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. చీరాలలో జరిగిన ప్రజాగళంలో ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులను లాగేసుకునే పనిలో జగన్ ప్రభుత్వం ఉందని జగన్ ప్రభుత్వంలో ప్రజలకే రక్షణ లేదు అనుకుంటే వారి ఆస్తులకు కూడా రక్షణ లేదని ప్రజల ఆస్తులపై కన్నేసి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి అని ఇటువంటి నాయకుడిని మనం ఇంటికి పంపించాలని దానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. మన ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వం అధికారంలోకివస్తే పెన్షన్ 4000 రూపా >>2

# పేదల పక్షాన ఉన్నా

- మరో రెండు వారాల్లోనే కురుక్షేత్రం
- పేదల కోసం మాట్లాడుతుంటే పెత్తందారులకు కోపం వస్తోంది
- ఏలూరు బహిరంగ సభలో సిఎం జగన్

**ప్రభాతవార్త-ఏలూరు:** మరో రెండు వారాల్లో కురుక్షేత్రం జరుగుతుంది. ఎన్నికల్లో ఎమ్మెల్యేలు ఎంపీలకు ఎన్నుకునేందుకు జరుగుతున్న యుద్ధం కాదు.ఇది మీ ఇంటి పెదవాడి భవిష్యత్ నిర్ణయించేది అని గుర్తుపెట్టుకోండి మీ జగనన్నకు ఓటు ఓటేస్తే ప్రస్తుతం ఉన్న పథకాలన్నీ కొనసాగిస్తూ మరో రెండు అడుగులు ముందుకు వేస్తాం.అదే చంద్రబాబుకు ఓటు వేస్తే నేను అమలు చేస్తున్న పథకాలన్నీ ముగింపు పలుకుతారు.పేదల కోసం మాట్లాడుతుంటే పెత్తందారీ అయిన చంద్రబాబుకు,దత్తపుత్రుడికి, వదినమ్మకు బాధగా ఉండి తట్టుకోలేకపోతున్నారు.ఈ రోజు జరుగుతుంది కులాల మధ్య క్లాస్ వార్ యుద్ధం చేస్తున్నారు.ఈ యుద్ధంలో పేదలు ఒక వైపు ఉంటే పెత్తందారులు ఒక వైపు వుండి యుద్ధం చేస్తున్నారు.ఈ యుద్ధంలో జగన్ పేదల పక్షం అని తలెత్తుకుని చెబుతున్నానంటూ సిఎం జగన్ మెహనరెడ్డి ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరు నగరంలో ఫైర్‌స్టేషన్ సెంటర్లో ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1.44కోట్ల మందికి తెల్ల కార్డులు ఉన్నాయని వీరందరికీ వైఎస్సార్సీ ప్రభుత్వం సంక్షేమ పథకాలుఅందిస్తున్నామన్నారు. వార్షిక ఆదాయం రూ.5లక్షల ఉన్నవారికి ఆరోగ్యశ్రీ వర్తింపచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 95శాతం మందికి ఆరోగ్యశ్రీ కార్డులు అందజేసామన్నారు.జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన.అమ్మఒడి పథకం కింద 45లక్షల మందికి ప్రతి ఏడాది చదువుకు సోమ్ములు అందజేస్తున్నామన్నారు.రాష్ట్రంలో 1.05కోట్ల మందికి పోదుపు సంఘాల్లోఉన్నారని వీరందరికి ఆర్థికపరిపుష్టికి రుణాలు అందిసున్నామన్నారు. రాష్ట్రంలో 55లక్షల మంది రైతులకు రైతుభరోసా అందించామని అంతేకాకుండా ప్రభుత్వమే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి గిట్టుబాటుధర అందించడంతో పాలు పగటిపూట తొమ్మిది గంటల పాటు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో 31లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేశామని వీరిలో 22 లక్షల మంది ఇప్పటికి ఇల్లు నిర్మించుకోన్నారు.

రాష్ట్రంలో కోటి మందికి పైగా అక్క చెల్లెమ్మలకు చేయూత,కాపు నేస్తం పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నామన్నారు. వీరందరూ పేదలు జాబితాలోకి రారా అంటూ తాను చంద్రబాబును ప్రశ్నిస్తున్నానన్నారు.రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ జరగని చూడని విధంగా గ త 59 నెలల్లో వైఎస్సార్సీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేసి నాడు-నేడు కింద ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఇంగ్లీష్ మీడియం బోధన ప్రారంభించి సిబిఎస్‌సి సిలబస్ ప్రవేశనపెట్టివిద్యార్థులకు ఉత్తమమైన విద్యాబోధన అందిస్తూ వారి భవిష్యత్‌కు బంగారుబాటలు వేసామన్నారు.చిన్న వ్యాపారస్తులను చేయి పట్టుకోని అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని అన్నారు.2.31లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని.వీరులో 80శాతం పైబడి ఎస్‌సి, ఎస్‌టి,బిసి,మైనారిటిలు ఉన్నారనే విషయం ప్రజలు గమనించాలని అన్నారు. 68శాతం మంత్రివర్గంలో ఎస్‌సి, బిసి, ఎస్‌టి. మైనారిటిలకు అవకాశంకల్పించామని వీరిలో ఐదుగురుకి ఉప >>2




బుధవారం ఏలూరు బహిరంగసభలో మాట్లాడుతున్న సిఎం జగన్

# ఇక జగన్‌కు 'పొలిటికల్ హాలిడే'



బుధవారం మండపేటలో మాట్లాడుతున్న పవన్

### గోదావరి జిల్లాల్లో కూటమిదే హవా

### అన్ని సామాజిక వర్గాలకు తగిన న్యాయం

### టైటిల్ డీడ్ చట్టం కూటమి ప్రభుత్వం రాగానే రద్దు: పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 1, ప్రభాతవార్త :** జగన్ రెడ్డి రాజకీయ జీవితానికి ప్రజలు హాలిడే ప్రకటించాలని జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కోనసీమ రైతాంగం గిట్టుబాటు ధర రాక కన్నీరు మున్నిరై పంట విరామం ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఈ ప్రభుత్వం రైతులను ఆదుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఇందుకు ప్రతిగా రైతాంగం, ప్రజలు, కార్మిక కర్షక వర్గాలు ఏకమై జగన్‌కు పొలిటికల్ హాలిడే (రాజకీయ విరామం ) ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భారీ ఓటమిని జగన్ చవి చూసేలా ప్రజలు వజ్రాయుధంగా మారాలని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాలోని అన్ని స్థానాల్లో కూటమి హవా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మేడే సందర్భంగా కార్మిక కర్షక వర్గాని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. మండపేట కల్వపువ్వు సెంటర్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగిన వారాహి విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సభలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ, కూటమి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, కొత్త పేట రామచంద్రపురం టిడిపి అభ్యర్థులు బండారు సత్యానందరావు, వాసంశెట్టి సుభాష్, అనపర్తి బిజెపి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గంజాయికి గిట్టుబాటు ధర ఉందని ధాన్యంకు లేదని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తానేమి సరదాకి టిడిపితో జత కట్టలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసమే జత కట్టానని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను దోచేయాలని చూస్తే వారిని పాతాళానికి తొక్కేస్తానని హెచ్చరించారు.

జగన్ రాజ్యం ఇసుక దోపిడీకి అన్ని శాఖలు సహకరిస్తున్నాయని ఆరోపించారు. బీసీలపై కేసులు పెడితే అది పవన్ కల్యాణ్‌పై చేసినట్టే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బాగుండాలని పేర్కొన్నారు. అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. యువత భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మండపేట జనసేనదేనని చెప్పడానికే తాను మండపేట వచ్చానని పేర్కొన్నారు. జోగేశ్వర రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, లాండ్ గ్రాబింగ్ >>2



## గాజుగ్లాసు గుర్తుపై జనసేనకు నిరాశ

### కేసు విచారణను ముగించిన హైకోర్టు

**విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి:** గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టును ఆశ్రయించిన జనసేనకు నిరాశ ఎదురైంది.ఈ కేసు విచారణను ముగిస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. జనసేన పార్టీకి ఎన్నికల సంఘం గాజు గ్లాసు గుర్తును కామన్ సింబల్‌గాకేటాయించింది.ఈ సింబల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఫ్రీసింబల్‌గా ప్రకటించడంతో జనసేన పోటీ చేయని నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్దులకు ఈగుర్తును కేటాయించింది. దీంతో ఆపార్టీ మంగళవారం హైకోర్టును ఆశ్రయిం చింది. దీనిపై 24గంటల్లో నివేదికను ఇస్తామని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు తెలిపింది.దాంతో హైకోర్టు విచారణను నేటికి వాయిదా వేసింది. నేటివిచారణ ఎన్నికలకమీషన్ తరపున న్యాయ వాదులు జనసేన కాకినాడ, మచిలీపట్టణం పార్లమెంటుస్దానాలకు పోటీ చేస్తోందని వివరిం చారు.ఈపార్లమెంటు స్థానాల పరిధిలోని అసెంబ్లీ సిగ్మెంట లోని ఇతర అభ్యర్దులకు గాజు గ్లాసు >>2

## ఎన్నికల నిర్వహణలో కీలక బాధ్యత కలెక్టర్లదే

### ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులు, 85ఏళ్లు దాటిన వృద్దులు.దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించిన దృష్ట్యా వారిని రాజకీయ నాయకులు,ఇతరులు ప్రభావితం చేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇంటి వద్ద సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటు వేసే అంశానికి సంబంధించి ఎవ్వరైనా సంబంధిత విధులతో సంబంధంలేని వారు గుత్తకోయగా ఓట్లు సేకరించేందుకు ప్రయత్నించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించి అనేక సాంకేతికంశాలపై, ఓటు వేసే విధానంపై దృష్టి పెట్టామన్నారు,తాము తరచు ప్రస్తావిస్తున్నట్లు గ్రామాల్లో శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించే శక్తులు, అనుమానితులను, గతంలో కేసులు ఉన్నవారిని బైండ్ చేస్తున్నామన్నారు.ఆ దిశలో పోలీసులకు ఆదేశాలు ఉన్నాయన్నారు.

క్షేత్రస్థాయి నుంచి ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బంది ఏర్పాట్లు ఉండాలని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా రాష్ట్రంలోని అన్ని స్థాయిల ఎలక్షన్ ఆఫీసర్లు, సిబ్బందిని ఆదేశిస్తూ ఉత్తర్వులు పంపామన్నారు. ఆయా రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలు,కార్యాలయాల నిర్వహణపై సమగ్ర సమాచారం ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సున్నిత పరిస్థితులుండే అవకాశాలు ఉంటుంది కాబట్టి ఆ దిశలో పకడ్బంది చర్యలుండాలన్నారు. స్థానిక సంస్థల చట్టాలను అనుసరించి వీటిని అనుమతులున్నాయా?, ఎన్నికల ప్రచారం తదితం అంశాలకు సంబంధించి నిబంధనావళిని అనుసరించి అనుమతి ఉన్నది లేని తెలుసుకోవాలన్నారు. ఆయా నాయకులు ప్రచార కార్యక్రమాలు,ర్యాలీల సందర్భంలో వీడియో రికార్డింగ్, ఫోటోలు వంటి అంశాలు సేకరించాలన్నారు. ఎక్క >>2

## ప్రజామోద యోగ్యంగా కూటమి మేనిఫెస్టో

### పరిశ్రమలు, వ్యవసాయాభివృద్ధికి దోహదం: టిడిపి సీనియర్ నేత యనమల

**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి మేనిఫెస్టో ప్రజా ఆమోదయోగ్యంగా ఉందని ప్రజలే చెబుతున్నారని, కూటమి మేనిఫెస్టోపై వైస్సార్సీ తప్ప మిగిలిన రాజకీయ పార్టీన్నీ మెచ్చుకున్నాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.. బుధవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని వినాశనం చేసిందన్నారు. వినాశనం నుంచి ఉన్నత స్థితికి తీసుకెళ్లటానికి ప్రజా మేనిఫెస్టోను రూపొందించినట్టు తెలిపారు.

ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే రూ.14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, ఈ మేనిఫెస్టోను ఎలా అమలు చేస్తారన్న అనుమానాలు కొంత మంది వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దాన్ని నివృత్తి చేయటం కూటమి బాధ్యత అని అన్నారు... ఉన్న న్యాచురల్ రిసోర్సెస్‌ను ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి చాలా ఆదాయం చేకూరుతుందని తెలిపారు. ఉన్న వనరులను వినియోగించుకుని ప్రైవేట్ పరం అవుతున్న ఆదాయన్ని ప్రభుత్వ ఖజానాకు మళ్లించటం ద్వారా ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు. దీంట్లో వైఎస్సార్సీ పూర్తిగా విఫలమైందని అన్నారు.. మైన్స్‌ను దుర్వినియోగం చేశారని, మద్యంలో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. పక్కదాని పడుతున్న సొమ్మును ప్రభుత్వానికి మళ్లిస్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్నారు. డిబిటి ఇస్తున్నామి చెబుతూ >>2

# హంతకులకు బుద్ధి చెప్పండి



బుధవారం బద్వేలు సభలో మాట్లాడుతున్న షర్మిల

### అవినాష్‌ను ఓడించడమే నా లక్ష్యం

### మహిళలను చులకనగా చూస్తున్న సిఎం

### బద్వేల్ సభలో పిసిసి చీఫ్ షర్మిల

**బద్వేలు, మే 1 ప్రభాతవార్త :** ఈ ఎన్నికలలో వైఎస్. అవినాష్‌రెడ్డిని ఓడిండచమే లక్ష్యంగా పనిచేస్తానని పిసిసి అధ్యక్షురాలు, కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి షర్మిలా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బద్వేలులో బుధవారం నాలుగు రోడ్ల కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హంతకుడిగా ఉన్న అవినాష్‌రెడ్డిని వెనకేసుకుని అభ్యర్థిగా ప్రకటించడమే కాకుండా తనను గెలిపించాలని చెప్పడం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఎంతవరకు సమంజసమన్నారు.ఈ ఎన్నికలలో అవినాష్‌రెడ్డిపై పోరాటం చేస్తానని అతనిని ఓడించేందుకు ప్రతి గ్రామం, నియోజకవర్గం తిరిగి ప్రచారం చేస్తానని కడప అభ్యర్థిగా పోటీచేస్తున్న నేపథ్యంలో ప్రజల ఆదరణ ఉంటుందని కోరుకుంటున్నానన్నారు. ముద్దాయిగా ఉన్న అవినాష్‌రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా జగన్ ముఖ్యమంత్రి హోదాలో అడ్డుకుంటూ కాపాడుతున్నారని ఆరోపించారు. వివేకా హత్యకేసులో కోట్ల రూపాయలు చేతులు మారాయని, హంతకులను చట్టసభలకు ప్రజలు పంపవద్దని విజ్ఞప్తిచేశారు. వివేకానందరెడ్డిని హత్య చేసినట్లు పూర్తి ఆధారాలు ఉన్నప్పటికీ వ్యవస్థలను జగన్ తారుమారు చేసి పక్కదోవ పట్టించారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ రాష్ట్రాభివృద్ధికి ఎంత కృషిచేశారో తెలపాలన్నారు.

ఎక్కడ చూసినా అభివృద్ధి లేదని బ్రహ్మంసాగర్, సోమశిల ఎత్తిపోతల పథకాల ద్వారా నీరందించి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడతానని ఇచ్చిన హామీ ఏమైందన్నారు. ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి బ్రహ్మంసాగర్ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలనే సంకల్పంతో కోట్ల రూపాయల నిధలు విడుదలచేసి నియోజ >>2



## $47^0$లకు చేరువలో ఉష్ణోగ్రతలు

### తీవ్రమైన వడగాడ్పులు

**విజయవాడ, మే 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రోజుకో రికార్డు సృష్టిస్తున్నాయి.మే నెల అడుగుపెట్టడంతో ఎండల తీవ్రత అధికమైంది. అనుహ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో సగటు ఉష్ణోగ్రతలు దగ్గర,దగ్గర 47 డిగ్రీలకు చేరుకున్నాయి. నంద్యాల, కడప,అల్లూరి,ఎన్టీఆర్,కృష్ణాజిల్లాల్లో సగటు ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు స్దిరంగా ఉంటున్నాయి. విజయవాడలో నేడు అత్యధికంగా 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు సమాచారం. వేసవి తరుణంలో ఎన్టీఆర్ >>2

వార్త

ఒక దేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ, పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది బీద దేశంగానే ఉంటుంది.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

అందరూ శాఖాహారులే కానీ గంపకింద కోడి మాయమైనట్టు ఉంది రైతుల పరిస్థితి. వీరూ వారు అని తేడా లేకుండానే అందరు నాయకులు, రాజకీయ పార్టీలు అంతా రైతుల సంక్షేమం గురించి మాట్లాడేవారే. అధికారంలో ఉన్నవారైతే మరొక అడుగు ముందుకు వేసి తమది రైతుల ప్రభుత్వమేనని, రైతుల సంక్షేమమే తమధ్యేయమని కొందరు చెప్పుకుంటే మరికొందరు రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని వాగ్దానాలు కురిపించేవారే. ఇప్పుడేకాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇదేమాట చెబుతున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా గ్రామాల్లో ఉండి రైతు కుటుంబాల్లో జన్మించి నాయకులుగా ఎదిగినవారు సైతం అలామాట్లాడి శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవుల్లోకి వచ్చిన తర్వాత రైతులను, గ్రామాలను విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్నికల ప్రణాళికల్లో కూడా రైతుల గురించి చేసే వాగ్దానాలు వింటుంటే, చూస్తుంటే అసలు రైతులకిక స్వర్గమేననిపిస్తున్నది. కానీ అధికారంలోకి రాగానే మరచిపోవడమో, మాటమార్చడమో ఆనవాయితీ అయింది. ఎన్నికల ముందు ఈ నాయకులు చెప్తున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలుసు. అంతేకాదు తాము వేదికలు ఎక్కి ఇస్తున్న హామీలు అధికారంలోకి వస్తే పూర్తిగా అమలు చేయలేమని నాయకులకు సైతం తెలుసు. ఎన్నికల్లో పరాజయం పాలై ప్రతిపక్షంలో కూర్చుంటే పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు తాము అధికారంలోకి వచ్చి ఉంటే రైతులకు ఎంతో చేసి ఉండే వారమని చెప్పుకునేందుకు ఇవి పనికి వస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు అదే తరహాలో ఉన్నాయి. మిగిలిన వాటి విషయం ఎలా ఉన్నా తెలంగాణలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందుకు సహకరించదని వారికి తెలియందికాదు. ఇప్పటికే అప్పుల ఊబిలో రాష్ట్రం కూరుకుపోయి జీత భత్యాలు ఇవ్వడానికి వెతుక్కోవలసిన పరిస్థితి. ఏది ఏమైనా ఆగస్టు పదిహేను నాటికి రుణమాఫీ కార్యక్రమం చేస్తామని ముఖ్యమంత్రి సభాముఖంగా ప్రకటిస్తున్నారు. కానీ రైతుల్లో నమ్మకం కలగకపోవడంతో స్థానిక దేవుళ్లపై ప్రమాణం చేసి సభా వేదిక నుంచి స్పష్టం చేస్తున్నారు. దీనిపై ప్రతిపక్షాలు, పాలకపక్షాల మధ్య వాదోపవాదాలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు జరుగుతున్నాయి. రైతులు మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇప్పుడే కాదు గతంలో తమను ఎవరు ఎంతకాలం మోసం చేసినా రైతులు తమలో తాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పరు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లుగా భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాగా నష్టం కలిగించినవారిపై ఆగ్రహంతెంచుకుంటుంది. అలాంటివారిపై ప్రతీకార చర్యలు తీసుకోలేని నిస్సహాయక పరిస్థితి ఏర్పడితే మళ్లీ ఈ రోదనే శరణ్యం. దేశవ్యాప్తంగానే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్నిఅయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కోవడానికి కొంతమేరకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే తుఫాన్‌లు, కరవులు, అకాలవర్షాల నష్టాలను కొంతవరకు మోయగలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్నమోసాలను భరించలేకపోతున్నారు. అలాని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. విత్తనాల నుండి రైతుల కష్టాలు ఆరంభమవుతున్నాయి. నకిలీ, నాసిరకంతో మోసపోయి పెట్టిన పెట్టుబడి కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక లేక తమను మోసం చేసిన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని రైతులపై ఎన్నో కేసులు పెట్టారు. ఇటు పోలీసులు, దళారుల భయంతో నిస్సహాయక స్థితిలో మౌనవేదన గురవుతున్నారు. రబీ సీజన్ పూర్తయింది. రేపు మే 25 నుంచి రోహిణికార్తెతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నది. ఇప్పడికే రైతులు సాగు సమాయత్తమవుతున్నారు. ఇప్పుడు వారికి కావలసింది నాణ్యమైన విత్తనాలు. ప్రతియేడాది ఈ నాణ్యమైన విత్తనాల సరఫరాలో పాలకులు విఫలమవుతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీడి చట్టం ప్రయోగించడానికి వెనుకాడమని పాలకులు ఎన్ని మాటలు చెప్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈసారి కూడాతెలుగు రాష్ట్రాల్లో ఈ నకిలీ, నాసిరకం విత్తన వ్యాపారులు పెద్ద ఎత్తున వీటిని సరఫరా చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నాసిరకం విత్తనాలను నిల్వ చేసినట్లు చెప్తున్నారు. ప్రతి యేడాది భారీ ఎత్తున పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. కొందరిని జైళ్లకు కూడా పంపుతున్నారు. కానీ ఈ నకిలీ, నాసిరకం వ్యాపారం ఆగడంలేదు. ఇక సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇంకొక పక్క యేడాది పొడువునా కుటుంబానికి అయ్యే ఖర్చులను వ్యవసాయం మీదనే రాబట్టుకోవాలి. పిల్లల చదువులు, మందులు, పండుగలు తదితర ఖర్చులన్నీ వ్యవసాయం మీదనే ఆధారపడాల్సిందే. ఫలితంగా అధికశాతం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. క్రమంగా వ్యవసాయానికి దూరమయ్యేవారి సంఖ్య పెరిగిపోతున్నది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.



గోల్డ్‌స్మిత్

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కాదు.



ఆండర్సన్

## ప్రజావాక్కు



### ఎన్నికల గుర్తు అయోమయానికి గురి

జరగబోయే శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడం మూలంగా అమాయక ఓటర్లు అయోమయానికి గురయ్యే ప్రమాదముంది. 175 లో కేవలం 21 స్థానాల్లో మాత్రమే ఎన్నికల సంఘం ఆమోదం పొందిన జనసేన పార్టీ గాజుగ్లాసు గుర్తుపై పోటీ చేయడం విదితమే. తెలుగుదేశం, బిజెపితో కలిసి జనసేన కూటమిగా బరిలో నిలిచింది. మిగిలిన స్థానాల్లో అక్కడక్కడ గ్లాసు గుర్తు కేటాయించడం ఆయా ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులకు పడవలసిన ఓటు గ్లాసుకు పడడం మూలంగా భారీ నష్టం జరిగే ప్రమాదముంది. గతంలోఇటువంటి పోకడలు మూలంగా విజయం సాధించవలసిన అభ్యర్థులు కొన్ని ఓట్ల తేడాతో అపజయం ఎరుగని విజేతలకూ తలరాతలు మార్చిన సంఘటనలు కోకొల్లలు. జరగబోవు ప్రమాదాన్ని ఎన్నికలసంఘం పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ ఈవిఎమ్‌లలో జనసేన పోటీచేయని నియోజకవర్గాల్లో గ్లాసు గుర్తు తొలగించి ఓటర్ల అయోమయానికి తెరదించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### పెరుగుతున్న అసమానతలు

దేశంలో పేదరికం కంటే బలమైన ప్రమాదకరమైన సమస్య అసమానతల రూపంలో పొంచి ఉన్నది. దేశంలో ఒక శాతం జనాభా దగ్గర 40శాతం సంపద ఉన్నదన్న కఠోర వాస్తవం వెలుగుచూస్తుంది. అంతమాత్రమే కాదు దేశంలో ఒకశాతం జనాభా చేతిలో 22శాతం ఆదాయం పోగుపడడం విచారం కలిగించే అంశమేమరి. ప్రభుత్వం చెపుతున్న సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం ఏమి అయినట్టు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారతదేశం ఆర్థికవృద్ధి కుంటుపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

### సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

చాలాచోట్ల రహదారులు దెబ్బతినడంతో వాహనాలు నడపడం కష్టతరమవుతోంది. అధికారులు మెయిన్ రోడ్లపైన చూపే శ్రద్ధ, కాలనీలు, బస్తీలపైన పెట్టకపోవడంతో రహదారులన్నీ అస్తవ్యస్తంగా తయారైనాయి. ఇటువంటి పరిస్థితుల్లో సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదకరమో వాహనదారులు ఆలోచించాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడకూడదు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

### రాజకీయాల్లో సినిమా హీరోలు

సినిమాల్లో నటించి కోట్లకు కోట్లు సంపాదిస్తారు. స్థిర, చరాస్తులు సమకూర్చుకుంటారు. సినిమాలు బోర్ కొట్టడం, సంపాదించినది చాలానుకోవడం వంటి కారణాలతో రాజకీయాల్లోకి వస్తున్నారు. తమకు అధికారదాహం, పదవీ వ్యామోహం వంటివి లేవనిపార్టీలు పెట్టేముందు హీరోలుచెబుతుంటారు. అయితే వారికి ఉన్నవే అవి ఇంకా చెప్పాలంటే రాజకీయ నాయకుల కన్న వీరికి అధికార దాహం, పదవీ వ్యామోహం ఎక్కువగా ఉంటాయి. వీరి కన్ను ముఖ్యమంత్రి పదవి మీదే ఉంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### చిట్‌ఫండ్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని, ప్రతినెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిటీదారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అదనపు రైళ్లను నడపాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ప్రతిరోజు కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకువస్తోంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలు చాలా తక్కువగా ఉంటున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి వీటిసంఖ్యను కేంద్రప్రభుత్వం పెంచడంలేదు. అందువల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అమృత్ భారత్, వందే భారత్, నమో భారత్ రైళ్లు ఈ దశాబ్దం చివరి నాటికి ఆధునిక రైల్వే వ్యవస్థకు సింబల్‌గా మారుతుందని ప్రధాని చెప్పారు. ప్రయాణికుల రద్దీదృష్ట్యా ఇప్పుడున్నటువంటి రైళ్లను కూడా ఆధునీకరించి, అదనపు రైళ్లను నడపాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# దక్షిణాదిపై ఎవరిది పైచేయి?

**ఈ లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల్లో మెజార్టీ లోక్‌సభ స్థానాలు ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాతే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. అలాగే ఈ రాష్ట్రాలలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికం తగ్గటమే కాదు దేశ జీడీపీలో ఈ రాష్ట్రాల వాటానే అధికం. కాబట్టి దక్షిణాది ఒక రాజకీయ కేంద్రంగా మారిన తరుణంలో దక్షిణాదిలో బలపడాలని కాంగ్రెస్ బిజెపిలు ఆశిస్తున్నాయి. కాబట్టి జాతీయ పార్టీల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయి అనేది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.**



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో దక్షిణాదిలో ఉన్న కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి లాంటి ఆరు రాష్ట్రాలలో ఉన్న 130 లోక్‌సభ స్థానాలలో తమ బలాన్ని పెంచుకోవాలని జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మరొకవైపు బలమైన ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలలో రాజకీయం భిన్నంగా కనిపిస్తుంది. కేరళ, కర్ణాటక, తెలంగాణ జాతీయ పార్టీలు అధికారంలో ఉంటేతమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో మాత్రం ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాల నుండి జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీలే అత్యధిక లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో దక్షిణాదిలో తమ బలాన్ని నిలుపుకోవడానికి ప్రాంతీయ పార్టీలు పూర్వవైభవాన్ని సాధించడానికి కాంగ్రెస్, బలం పెంచుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఎవరు పై చేయి సాధిస్తారనే చర్చ రాజకీయవర్గాలలో విస్తృతంగా జరుగుతుంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత బలమైన పార్టీగా ఎదిగిన బిజెపి దక్షిణాది రాజకీయం కొరకుడు పడటం లేదనే చెప్పాలి. ఉత్తరాదిలో, పశ్చిమ రాష్ట్రాలలో, ఈశాన్య రాష్ట్రాలలో విస్తరించినంత వేగంగా బిజెపి దక్షిణాదిలో విస్తరించ లేకపోతుంది. 400 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాలనే లక్ష్యాన్ని బిజెపి చేరుకోవాలంటే బిజెపి దక్షిణాదిలో తన బలాన్నిపెంచుకోవాలి. దక్షిణాదిలో పాండిచ్చేరితో సహా ఆరు రాష్ట్రాలలో ఉన్న130లోక్‌సభ స్థానాలలో 2019 లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలు మాత్రమే బిజెపి గెలువగలిగింది. ఈ 29 లోక్‌సభ స్థానాలలో కూడా ఒక్క కర్ణాటక నుండే 25 లోక్‌సభ స్థానాలలో గెలిస్తే తెలంగాణ నుండి నాలుగు లోక్‌సభ స్థానాలలో మాత్రమే భారతీయ జనతాపార్టీ విజయం సాధించింది. మిగతా నాలుగు రాష్ట్రాలలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో బిజెపికి ప్రాతినిథ్యమే లేదు. తమిళనాడులో ఎన్డీయే కూటమి నుండి ఏఐడీఎంకె వైదొలిగినా టిఎంసి, పిఎంకె, ఎండిఎంకె, ఏఎంఎంకె, ఏడిఎంకె లాంటి స్థానిక పార్టీలతో పొత్తుపెట్టుకుని అన్నామలై నాయకత్వంలో ద్రవిడ పార్టీలకు దీటుగా బిజెపికూడా ఎదిగింది. కాబట్టి తమిళనాడులో బిజెపి కూటమి దక్షిణాదిలో పది లోక్‌సభ స్థానాలు వస్తాయని ఆ పార్టీ అంచనా వేస్తుంది. అలాగే కేరళలో కూడా బిజెపికి రెండు మూడు లోక్‌సభ స్థానాలలో గెలిచే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా బిజెపి లోక్‌సభ ఎన్నికలలో గెలుపు సాధించడం కోసం టిడిపితో పొత్తు పెట్టుకుని ముందుకు వెళుతుంది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి లోక్‌సభ స్థానాలను గెలవగలిగితే బిజెపికి దక్షిణాదిపై పట్టుచిక్కినట్లే కానీ కర్ణాటక శాసనసభకు జరిగిన ఎన్నికలలో బిజెపి ఓడిపోవడం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈసారి బిజెపి తన బలాన్ని పెంచుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు వెళుతుంది. కాబట్టి కర్ణాటకలో బిజెపి తన పట్టు నిలబెట్టుకోవడానికి ఒక్క లింగ ఓట్ల కోసం జెడిఎస్‌తో పొత్తు, లింగాయత్ ఓట్లకోసం బివై విజయేంద్రను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి కర్ణాటకలో తన పట్టు నిలబెట్టుకునే ప్రయత్నాలు చేస్తుంది. కానీ



కేరళలో తమిళనాడులో బిజెపి తన బలాన్ని పెంచుకోవటం అంత ఆషామాషి విషయం కాదు. కర్ణాటకలో తన బలాన్ని నిలబెట్టుకోవడానికి జేడిఎస్‌తో ఆంధ్రప్రదేశ్ లోక్‌సభస్థానాలు గెలవడానికి టిడిపితో బిజెపి పొత్తుపెట్టుకుంది అలాగే తమిళనాడులో దరిదాపు ఏడు చిన్నపార్టీలతో పొత్తుపెట్టుకుని దక్షిణాదిలో తన బలాన్ని పెంచుకోవాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది. ఒకనాడు దక్షిణాది రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా బలమైన రాజకీయ కేంద్రాలుగా ఉండేవి. కానీ దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీ ఆవిర్భావం తర్వాత బిజెపి బలం పెంచుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని కోల్పోయిందనే చెప్పాలి. 2004, 2009లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దక్షిణాది రాష్ట్రాల బలమే కారణం. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి గెలిచిన లోక్‌సభ స్థానాలే కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చాయి అనే విషయాన్ని గమనించాలి. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా బలహీనపడిందని చెప్పాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కేవలం28లోక్‌సభ స్థానాలకు మాత్రమే విజయం సాధించింది. వీటిలో ఒక్క కేరళ నుండే 15 స్థానాలను కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. మరొక 8 స్థానాలలో తమిళనాడులో డిఎంకెతో పొత్తుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ గెలవగలిగింది. 25 లోక్‌సభ స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఒక్క లోక్‌సభ స్థానాన్నికూడా గెలవలేకపోయింది. అయితే కాంగ్రెస్‌పార్టీ కర్ణాటకలో తెలంగాణలో అధికారంలోకి రావడం వలన ఈసారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో తమబలాన్ని పెంచుకోగలమనికాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తుంది. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో గత లోక్‌సభ ఎన్నికలలో ఒకేఒక్క లోక్‌సభ స్థానాన్ని గెలిచింది. కానీఈ లోక్‌సభ ఎన్నికలలో మెజార్టీ లోక్‌సభ స్థానాలలో గెలిస్తే దక్షిణాదిలో కాంగ్రెస్ బలం ఖచ్చితంగా పెరుగుతుందనటంలో సందేహం లేదు. ఇక్కడ బిజెపికి కాంగ్రెస్‌కి స్పష్టమైన తేడా గమనించాలి. బిజెపి అధికారంలో ఉన్న గుజరాత్ లాంటి రాష్ట్రంలో 26లోక్‌సభ స్థానాలు ఉంటే అన్ని లోక్‌సభ స్థానాలలో విజయం సాధిస్తుంటే కాంగ్రెస్ పార్టీమాత్రం తాను అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఉన్న 28 లోక్‌సభ స్థానాలలో ఒకటి రెండు స్థానాలకు మాత్రమే పరిమితమైతే కాంగ్రెస్ పార్టీ బిజెపిపై ఎలా పైచేయిసాధిస్తుంది. కాంగ్రెస్ పార్టీ దక్షిణాదిలో పూర్వవైభవం సాధించాలంటే తాను అధికారంలో ఉన్న కర్ణాటకలో, తెలంగాణలో మెజార్టీ లోక్‌సభ స్థానాలలో గెలవడంతోపాటు కేరళలో తన పట్టుని నిలుపుకోవాలి. దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి లాంటి మూడు రాష్ట్రాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, డీఎంకే, ఎన్ఆర్ కాంగ్రెస్ లాంటి ప్రాంతీయ పార్టీలే అధికారంలో ఉన్నాయి. ఇటీవల వరకు ఒక దశాబ్దం పాటు తెలంగాణలో కూడా ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ అధికారంలో ఉంది. 2019లోక్ సభ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాలలో దరిదాపు 70లోక్‌సభ స్థానాలలో ప్రాంతీయ పార్టీలు విజయం సాధించాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి లాంటి పార్టీలు కూడా గెలుపుకోసం ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నాయంటే దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల బలాన్ని అంచనా వేయవచ్చు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బలమైన ప్రాంతీయ పార్టీలు గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల్లో మెజార్టీ లోక్‌సభ స్థానాలు ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాతే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. అలాగే ఈ రాష్ట్రాలలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికం తగ్గటమే కాదు దేశ జీడీపీలో ఈ రాష్ట్రాల వాటానే అధికం. కాబట్టి దక్షిణాది ఒక రాజకీయ కేంద్రంగా మారిన తరుణంలో దక్షిణాదిలో బలపడాలని కాంగ్రెస్ బిజెపిలు ఆశిస్తున్నాయి. కాబట్టి జాతీయ పార్టీ ల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయి అనేది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. ●

# ద్వైపాక్షిక యుద్ధాలను ఆపలేని యుఎన్‌ఒ

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

ఎంతో శక్తివంతమైన ఏకైక రాజ్యం ఆయా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలను ఆపలేకపోతుందనే చెప్పాలి. 1945 రెండవ ప్రపంచ యుద్ధం ముగిశాక మరో అంతటి యుద్ధం జరగలేదు. దానితో ఆయుధాల ఉత్పత్తిదారులు, ఆయుధాల స్మగ్లర్స్ పలు దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడానికి తమ వద్ద ఉన్న ఆయుధాలను అమ్ముకొనుటకు ఎంతో ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. అగ్రరాజ్యహోదాను కోల్పోయిన సోవియెట్ రష్యా, తనతోనున్న కమ్యూనిస్టు గ్రూపు దేశాలను నియంత్రణలో ఉంచి కలిసికట్టుగా ఉంచుటకు రష్యా ప్రావిన్స్ వాటి మీద దాడులు చేసి అయినా అందరిన్న ఐక్యం చేయడానికి పెద్దన్న పాత్రను పోషించుతూ క్రిమియా మీద స్లోవెకియా మీద యుద్ధం గత శతాబ్దంలోను 2021లోను క్రిమియా వలె ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి నేటివరకు యుద్ధం రష్యా చేస్తుంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాల ఆయుధ ఉత్పత్తిదారులు, ఆయుధాల ఎగుమతిదారులు, స్మగ్లర్లు కలిసి ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఫిబ్రవరి 2022 నుండి సరఫరా చేస్తున్నాయి. చివరకు అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్సు, జర్మనీ, ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు అమ్ముకుంటున్నాయి. ఉక్రెయిన్‌ను ఐరోపా యూనియన్‌లో సభ్యత్వాన్ని పొందుటకు అమెరికా అనుమతితో పొందుటకు ప్రయత్నించింది. అది తెలుసుకొన్న సోవియెట్ రష్యా పెద్దన్న పాత్రను పోషించాలని ఎంచుతూ ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్‌లో సభ్యత్వాన్ని తీసుకోవద్దని రష్యా కోరింది. దానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ మాటను తోసి పుచ్చి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఇయులో సభ్యత్వం పొందుటకు నిర్ణయించాడు. దానితో రష్యా అధ్యక్షుడు



పుతిన్ ఆగ్రహించి ఉక్రెయిన్‌ని అదుపు చేయడానికి యుద్ధాన్ని ప్రకటించారు. ఉక్రెయిన్ ఎదురు తిరిగి రష్యాతో యుద్ధం మొదలు పెట్టింది. వారంరోజుల్లో ఉక్రెయిన్‌ను లొంగ తీసుకోవచ్చని రష్యా భావించింది. కాని ఉక్రెయిన్‌కు అమెరికా, ఇయు దేశాలు పూర్తి స్థాయిలో మద్దతును ఇవ్వడమే కాక కోట్ల డాలర్లతో ఖరీదైన ఆయుధాలు, యుద్ధ విమానాలను, మిస్సైళ్లను ఉక్రెయిన్‌కు సరఫరా చేశాయి. చేస్తున్నాయి. ఆధునిక టెక్నాలజీ కాలంలో ఆయుధాలను కలిగిన దేశాల మీద అమెరికా ప్రత్యక్ష యుద్ధాలలో చొరబడటం లేదు. అంతేగాక ప్రాంతీయంగా అమెరికా సమిష్టి దళాలను ఆయా ప్రాంతాల నుండి తొలగించుకొంది. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాలంలో జరిగింది. ఏకైక అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు బిడెన్ సంయమనం పాటించి ప్రత్యక్షయుద్ధానికి దిగకుండా మూడో ప్రపంచ యుద్ధం రాకుండా నియంత్రించుకొంటుంది. కాని అమెరికాఅటు రష్యా, ఇటు చైనాను తనకు పోటీకి ఎదగకుండా జాగ్రత్త పడుతుంది. మరో ద్వైపాక్షిక యుద్ధం అక్టోబరు 2023న హమాస్ ఉగ్రవాదులు సడెన్‌గా ఇజ్రాయెల్‌పై అటాక్ చేయడం 250 మందిని చంపివేయడం, 1650 మంది ఇజ్రా యేలీయులను బందీలుగా పట్టుకోవడంతో ఇజ్రాయెల్ ఉలిక్కిపడి మేల్కొని హమాస్ పాలస్తీనీయులపై యుద్ధం ప్రకటించింది. ఆనాటి నుండి నేటి వరకు ఇజ్రాయెల్, హమాస్‌పై యుద్ధం చేస్తూనే ఉంది. ఈ యుద్ధంపై ఐక్యరాజ్యసమితి, సెక్యూరిటీ కౌన్సిల్, రెడ్‌క్రాస్, డబ్ల్యుహెచ్‌ఒ, ఆహారసంస్థఎఫ్‌ఎఒలు యుద్ధ బాధితులకు సహాయపడుతూ సామాన్య పౌరులు, పిల్లలు, మహిళలను కాపాడుతూ యుద్ధాన్ని నిరోధించాలని కోరుతున్నాయి తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇక ఏకైక అగ్రరాజ్యం కూడా ఈ యుద్ధాలను ఆపలేకపోతున్నది. వీటిని వెంటనే ఆపాలని ప్రపంచ దేశాలు కోరుతున్నాయి. ●

# ప్రతిష్ఠను దిగజారుస్తున్న విద్వేష ప్రసంగాలు

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

దేశంలో మొదటి విడత పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి అనుకూలంగా ఆశించిన ఫలితాలను వచ్చే అవకాశం లేదని ఆయనకు ఉన్న ఇంటెలిజెన్స్ సమాచార వ్యవస్థ ద్వారా కబురందింది. దానితో ఆయన మానసిక సమతుల్యతను కోల్పోయారు. మోడీ తాను ఈ దేశ ప్రధానమంత్రిననే విషయాన్ని మరచి, తన వ్యక్తిగత స్థాయి, దేశగౌరవాన్ని మంటగలపి అదుపుతప్పి పచ్చిఅసత్యాలతో, అసంబద్ధంగా రాజస్థాన్ ఎన్నికల సభలో ప్రసంగించారు. అకారణంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లేని మాటలు, మాజీప్రధాని మన్మోహన్ సింగ్ అనని మాటలను అన్నట్లుగా ఆయన ప్రసంగంలోని మాటలను అసందర్భంగా వక్రీకరించి అసహనంతో, ఆవేశంగా ప్రసంగించారు. క్షణాల్లో ప్రపంచ మీడియా మోడీని, ఆయన సంకుచిత మతత్వ విద్వేష రాజకీయాలను ఎండగడుతూ పలు వ్యాఖ్యానాలు, కథనాలతో దుమ్మెతిపోసింది. ఎప్పుడో 2006 నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ 'దేశ వనరుల మీద తొలి హక్కుదారులు ముస్లింలకేనని' చెప్పాడని ఆయన ఉపన్యాసాన్ని వక్రీకరించి ప్రస్తావించాడు. ఈ దేశంలో ముస్లింలు, 'వారు ఇతర దేశాల నుండి వలస వచ్చిన చొరబాటుదారులు అని ముద్రవేశారు. కాంగ్రెస్ అధికారానికివస్తే హిందూ మహిళల పుస్తెలతోసహా, హిందువుల ఆస్తులన్నీ స్వాధీనం చేసుకొని ముస్లింలకూ, అధిక సంతానం గల చొరబాటుదారులకే పంచుతుందని' తన ఎన్నికల ప్రణాళికలో రాసుకుందని కాంగ్రెస్‌ను ఆడిపోసుకున్నారు. హిందువులు కష్టపడి సంపాదించుకున్న సొమ్మును చొరబాటుదారులు అయిన ముస్లింలకు పంచుతారని, అలా ఇవ్వాలా? మీరు దానికి అంగీకరిస్తారా? అంటూ హిందువులు, ముస్లింల మధ్య మతచిచ్చు పెట్టే విధంగా ప్రధాని నరేంద్రమోడీ రాజస్థాన్ బన్స్‌వారా ఎన్నికల సభలో ఆరోపించారు. పైగా ప్రస్తుత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇదే విషయాన్ని ప్రస్తావించిందని మరో అబద్ధాన్ని మోడీ గట్టిగా వాదించారు. కానీ మన్మోహన్ సింగ్ లాంటి గౌరవప్రదమైన వ్యక్తి మాటలను వక్రీకరించి మోడీ అలా అబద్ధాలు మాట్లాడి ఉండాల్సింది కాదు అని బిజెపి, ఆర్ఎస్సెస్ అభిమానులే కొందరు బహిరంగంగా అంటున్నారు. అసలింతకు మోడీ అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చింది? లోగుట్టు పెరుమాళ్లకెరుక అన్న చందాన లోక్‌సభ ఎన్నికల్లో పరిస్థితి దిగజారిన స్థితి గురించి మోడీకి పీపుల్స్ పల్స్ రేట్ తెలియవచ్చింది. తన అంచనాలు గతి తప్పిన స్థితిలో అసత్యాల ప్రేలాపనలు వచ్చాయి. ప్రతిసారి ఎన్నికలలో ఏదో ఒక జిమ్మిక్కులతో ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడం ఆయనకున్న అలవాటే. ఈ ఎన్నికల్లో కూడా అలాంటి ట్రిక్‌నే ఎంచుకున్నాడు. అందుకే హిందూ, ముస్లిం మతస్తులను ఏదో నెపంమోపి చీలిస్తే తప్ప ఈసారి ఎన్నికలలో బయటపడలేమనే భయం పట్టుకుందేమో? అందుకే ఈ అబద్ధాల ప్రచారానికి ఒడిగట్టారు. మోడీ చెప్పిన అంశాల్లో నిజాలను వక్రీకరించే ప్రయత్నం కాస్తా బెడిసికొట్టింది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర ఉండి కేంద్రంలోనూ, అధిక రాష్ట్రాలలోనూ పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీనే కదా? అప్పుడు ఏ మహిళల మెడలో బంగారం తీసుకొని, ఏ ముస్లిం స్త్రీలకు ఎన్నడు కాంగ్రెస్ ఇచ్చింది? చొరబాటుదారులు ఎవరు? ఎవరి సంపద గుంజుకొని ఎవరికి పంచింది? అధిక సంతానం కనేది కేవలం ముస్లింలేనా? వెనుకటి రోజుల్లో అధిక సంతానం వారూ వీరు అనే తేడా లేకుండా కనేవారు. సంతానం భగవంతుడు ఇచ్చేవరం. మనం కృత్రిమంగా సంతానం కనకుండా ఆపుకుంటే పాపం అనే భీతి ప్రజలకు ఉండేది. ఫ్యామిలీ ప్లానింగ్ పథకం అమలులోకి వచ్చేంత వరకు బర్త్ కంట్రోల్ ఉండేది కాదు. ఇద్దరులేక ముగ్గురు చాలు నినాదం ప్రభుత్వం ఇచ్చింది. ఆ తరువాత 'ఒక్కరూ లేక ఇద్దరు చాలు' నినాదంగా బలపడింది. ప్రభుత్వ ఉద్యోగుల పరిమితి కుటుంబాన్ని కలిగిఉంటే ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కుటుంబ నియంత్రణ చేయించుకున్నందుకు బహుమతులు, ఉద్యోగులు అయితే సెలవులు ఇచ్చేవారు. ఇవన్నీ మరచి మొదటి విడత పోలింగ్ చూసి బంబేలు పడిపోయి, రానున్న ఎన్నికల ఫలితాలు తనను అధికారానికి ఎక్కడదూరం చేస్తాయో అన్న ఫోబియాలో అర్థం, పర్థం లేకుండా ఒకదానిపై మరొకటి అసత్యాలను చెబుతూ రాజస్థాన్‌లో ఎన్నికల సభలో మాట్లాడిన ప్రతీమాట అసత్యమేనని ప్రపంచ మీడియా క్షణాల్లో వైరల్ చేసింది. గతంలో రాహుల్ గాంధీ విదేశాల్లో మోడీ విధానాల గురించి మాట్లాడి దేశ పరువు తీశారని విమర్శించిన బిజెపి ఇప్పుడు నరేంద్రమోడీ దేశంలో ఉండే చేసిన వ్యాఖ్యలు దేశపరువును ప్రశ్నార్థకం చేసినందున ఏం సమాధానం చెబుతుంది. ఫ్రాన్స్ 24 టీవీ, వెబ్‌సైట్ ఆశ్చర్యం కలిగించని అసహ్యకర ప్రసంగం అన్న శీర్షికతో వార్తను ప్రసారం చేసింది. ఆ ప్రసంగం తరువాత మోడీ మీద చర్య తీసుకోవాలని పదిహేడు వేలమంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు పంపిన వినతి పత్రాల మీద సంతకాలు చేసినట్లు పేర్కొన్నది. గత పది సంవత్సరాలుగా భారత్‌లో ఎన్నికలను పరిశీలిస్తున్న వారికి మోడీ ప్రసంగం ఆశ్చర్యం కలిగించలేదని, తన పార్టీ పునాదిని పెంచుకొనేందుకు ఎంతకైనా దిగజారి విద్వేష ప్రసంగాలు చేయడంలో జయప్రదమైనట్లు పేర్కొన్నది. తాజాగా చేసిన అసహ్యకర ప్రసంగం గత పదిసంవత్సరాలలో చేసిన ప్రచారానికి అనుగుణంగా ఉందని, ప్రపంచ వేదికల మీద చెప్పే మాటలకు పూర్తి విరుద్ధంగా స్వదేశంలో ప్రసంగాలు చేస్తున్నట్లు ఒక విశ్లేషకుడు చెప్పిన మాటలను ఉటంకించింది. మోడీ ప్రసంగాల గురించి అంతర్జాతీయ మీడియా ఇచ్చిన వార్తను ప్రపంచ పత్రికలన్నీ ప్రచురించాయి. టీవీలలో చెప్పారు. మనదేశంలోని ముస్లింలు, హిందువులందరి జన్యువులు ఒకటేనని ఆర్ఎస్ఎస్ నేతలు గతంలో సెలవిచ్చారు. వసుధైక కుటుంబమని చెబుతారు. కుట్రతో విభజించారని అఖండ భారత్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతారు. మరి నరేంద్రమోడీ ముస్లింలను చొరబాటుదారులని ఎలా వర్ణించారు? సాధారణ పరిస్థితుల్లో అక్రమంగా వచ్చిన వారిని అలావర్ణిస్తారు. అంతర్యుద్ధాలు, ఇతర విపత్తులు తలెత్తినప్పుడు వచ్చేవారిని చొరబాటుదారులు అంటారు. శ్రీలంకలో ఉగ్రవాదుల దాడులు, ప్రభుత్వ ప్రతిదాడులు సమయంలో అనేక మంది అక్కడి తమిళులు మనదేశానికి ఆశ్రితులుగా వచ్చారు. ఆ మాటకు వస్తే మన పూర్వీకులందరూ ఆఫ్రికా, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినవారే, రాజులు, రాజ్యాలు, సరిహద్దులు లేనప్పుడు జీవనపోరులో ఎక్కడో ఒకచోట స్థిరపడ్డారు. అంటే మోడీ భాష్యంప్రకారం అందరూ చొరబాటుదారులే కదా. ఈ విద్వేష ప్రసంగాలతో తన వ్యక్తిగత ఇమేజ్‌తోపాటు భారతదేశ ఇమేజిని కూడా దెబ్బతీయడం ఏమాత్రం మంచిదికాదు. ●

02-5pg5.qxd:02-5pg5.qxd 1/1/02 6:06 AM Page 1



# అమేథి, రాయ్‌బరేలిపై నేడో, రేపో నిర్ణయం



## పలు పేర్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ,మే 1:** రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని అమేథి, రాయ్‌బరేలి నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక మరో 24 గంటల్లో వెల్లడి అవుతుందని పార్టీ శ్రేణులు చెపుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిటీ ఇందుకుగాను అన్ని అధికారాలు ఉంటాయని, కమిటీ మరో 24 గంటల్లో పేర్లనుప్రకటిస్తుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. ఈనియోజక వర్గాల్లో పోటీకి ఎవ్వరూ భయపడటంలేదని, ఎవ్వరూ పారిపోవడం లేదని, ఎన్డీయే చేస్తున్న వ్యాఖ్యలు అసలు పరిగణనలోనికే తీసుకోవడం లేదని ఆయన అన్నారు. అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులనుప్రకటించినా ఈరెండింటికి మాత్రం అభ్యర్థులనుప్రకటించకపోవడంతో వీటిపై సస్పెన్స్ కొనసాగుతోంది. ముందురోజు కొందరు అభ్యర్థులనుప్రకటించినా ఈరెండు నియోజకవర్గాలకు మాత్రం కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటించలేదు.

అమేథిలో అయితే కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యర్థులప్రకటనలో జాప్యంపట్ల నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు. అమేథి గాంధీ కుటుంబాన్ని కోరుతోందంటూ నినాదాలుచేసారు. పార్టీ ఆఫీసు ముందు బైఠాయించి కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. అమేథిలో గత ఎన్నికల్లో ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర మంత్రి స్మృతి ఇరాని చేతిలో ఓటమి చవిచూడటం, అక్కడితో ఆగకుండా కేరళలోని వాయనాడులో కూడా పోటీచేసి ఎంపిగా గెలవడం జరిగింది. అమేథి గాంధీ కుటుంబానికి పెట్టనికోటగా నిలిచింది. అలాంటి నియోజకవర్గంలో గాంధీ కుటుంబసభ్యుడు ఓటమి చవిచూడటంతో రాహుల్‌కు తీవ్ర అసంతృప్తి కలిగిన మాట వాస్తవమే. అయితే ఈసారి కూడా అమేథితోపాటు వాయనాడులో కూడా పోటీచేస్తారని చెపుతున్నారు. ఇక రాయ్‌బరేలి నియోజకవర్గంనుంచి ఎఐసిసిమాజీ అధ్యక్షురాలు, యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ 2004నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈనియోజకవర్గంనుంచి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పోటీచేస్తారని, లేనిపక్షంలో ఆమె భర్త రాబర్ట్ వాద్రా కూడా పోటీచేయవచ్చున్న అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రియాంక పోటీపై సిఇసి నిర్ణయం తీసుకుంటుందని కాంగ్రెస్ నేత రాజీవ్‌శుక్లా తెలిపారు. గాంధీ కుటుంబం ఇక్కడ ఎంతోప్రాధాన్యత కలిగిన కుటుంబం అని లక్షలాదిమంది వారి బహిరంగసభలకు వస్తుంటారని, సిఇసికే ఎంపిక నిర్ణయాన్ని వదిలిపెట్టినట్లు చెప్పారు. ఈ రెండుస్థానాలకు ఎన్నికలు 2 నెల 20వ తేదీ జరుగుతాయి.



## పాకిస్థాన్‌లో 5లక్షల సిమ్‌కార్డులు బ్లాక్!

**ఇస్లామాబాద్, మే 1:** పాకిస్థాన్‌లో 5లక్షల సిమ్‌కార్డులు బ్లాక్ చేయాలని అధికారులు నిర్ణయించారు. మరి ఈ నిర్ణయం వెనుక కారణం.. ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న పాక్ పన్ను ఆదాయం పెంచుకునేందకు కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను ఎగవేత దారులపై కఠిన చర్యలకు ఉపక్రమించింది. గతేడాది రిటర్నులు ఫైల్ చేయని 5లక్షలమంది ఇమొబైల్ ఫోన్ సిమ్‌కార్డులను బ్లాక్ చేయాలని టెలికాం సంస్థలను ఆదేశించింది.పన్ను చెల్లింపుల పరిధి పెంచడంపై పాక్ ఫెడరల్ బోర్డు ఆఫ్ రెవెన్యూ దృష్టిపెట్టింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 24 లక్షల మంది పన్ను చెల్లించడం లేదని గుర్తించి వారికి నోటీసులు జారీ చేసింది. వీరు గత మూడేళ్లలో కనీసం ఒక సంవత్సరానికైనా తమ ఆదాయాన్ని ప్రకటించాలని స్పష్టం చేసింది. అయితే ఈనోటీలువచ్చినా 5,06,671 మంది రిటర్నులను దాఖలు చేయలేదు.దీతో వారి సిమ్ కార్డులను తక్షణమే బ్లాక్ చేయాలని పాకిస్థాన్ టెలికమ్యూనికషన్ అథారిటీ సహా అన్ని టెలికాం ప్రొవైడర్లను ఎఫ్‌బీఆర్ ఆదేశించింది. దీనిపై మే 15లోగా నివేదిక ఇవ్వాలని సూచించింది. ఈ వ్యక్తులు రిటర్నులుదాఖలు చేసిన తర్వాత ఆటోమెటిక్‌గా సిమ్‌కార్డులు పునరుద్ధరిస్తామని వెల్లడించింది.

## కాంగ్రెస్ నుంచి మరో ఇద్దరు కీలక నేతలు ఔట్!

**న్యూఢిల్లీ, మే 1:** లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు కలవరపెడుతున్నాయి. తాజాగా ఢిల్లీకి చెందిన ఇద్దరు పరిశీలకులు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఢిల్లీలోని రెండు లోక్‌సభ స్థానాలకు పరిశీలకులుగా ఉన్న నీరజ్ బసోయా, నసీబ్‌సింగ్ ఇద్దరూ కాంగ్రెస్ జాయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు వేర్వేరుగా రాజీనామా లేఖలు పంపారు. పశ్చిమ ఢిల్లీ పార్లమెంటరీ స్థానానికి పరిశీలకుడిగా ఉన్న నీరజ్ బసోయా మాట్లాడుతూ ఢిల్లీలో ఢిల్లీలో ఆప్‌తో మే 1న కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం నాకునచ్చలేదు. ఈ చర్య కాంగ్రెస్ కార్యకర్తలకు చెడ్డపేరు తీసుకువస్తోంది. ఆత్మగౌరవం ఉన్న పార్టీ నాయకుడిగా నేను ఇకపై పార్టీతో కలిసి ఉండలేను. నేను కాంగ్రెస్‌లో అన్ని పదవులు అనుభవించాను. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. గత 30 ఏళ్లలో నాలాంటి సామాన్యుడికి అన్ని అవకాశాలు కల్పించినందుకు ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి ధన్యవాదాలు అని అన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్‌గా దేవేంద్ర యాదవ్ నియామకాన్ని వాయువ్య ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ పరిశీలకుడు నసీబ్‌సింగ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 'దేవేంద్ర యాదవ్ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అజెండాను అమలు చేస్తున్నాడు. అలాంటి వ్యక్తికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వటం నచ్చలేదు. అందుకే పార్టీ నుంచి బయటకి వస్తున్నా' అని నసీబ్ తన లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీలో మే 25న లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ విభాగం తాత్కాలిక అధ్యక్షుడిగా దేవేంద్ర యాదవ్‌ను ఏప్రిల్ 30న ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఆయన నియామకం తక్షణం అమల్లోకి వచ్చినట్లు ఎఐసిసి ఒక ప్రకనటలో తెలిపింది. డిపిసిసిఐ చీఫ్ పదవికి అరవింద్ సింగ్ లవ్లీ రాజీనామా చేయడంతో తాజా నియామకం జరిగింది. కీలకమైన ఢిల్లీ యూనిట్ చీఫ్ పదవికి దేవేందర్ యాదవ్ పేరుతో పాటు రాజేష్ లిలోతియా, అభిషేక్ దత్ పేరుకూడా పరి శీలనకు వచ్చినట్లు డిపిసిసి వర్గాలు తెలిపాయి. కాగా, డిపిసిసి చీఫ్ పదవికి అరవిందర్ సింగ్‌లవ్లిరాజీనామా చేయడం పార్టీలో ఒకింతకలకలంరేపింది. ఢిల్లీయూనిట్ వ్యతిరేకత వ్యక్తంచేసినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం తనకు అసంతృప్తి కలిగించినట్లు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌కర్గేకు పంపిన లేఖలో లవ్లీ అసంతృప్తి వ్యక్తం చేశారు.

### సల్మాన్ ఇంటివద్ద కాల్పుల ఘటన నిందితుడు

# పోలీసు కస్టడీలో ఆత్మహత్య



**ముంబయి,మే 1:** సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులు జరిపిన కేసులో ఒక నిందితుడు పోలీసు కస్టడీలో ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద ఇటీవల కాల్పులు చోటు చేసుకోవడం తీవ్రకలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ముంబయి పోలీసు క్రైమ్ బ్రాంచ్ అధికారులు కొంతమంది నిందితులను అరెస్టు చేసిన కస్టడీలోకి తీసుకున్నారు. వీరిలో ఒకడైన అనూజ్ తపన్ బుధవారం బలవనర్మణానికి పాల్పడ్డారు.పోలీసు లాకప్‌లో ఉన్న అతడు ఈ ఉదయం బాత్రూమ్‌కు వెళ్లి బెడ్‌షీట్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన అధికారులు వెంటనే అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతడు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. పంజాబ్‌కు చెందిన 23 ఏళ్ల అనూజ్ ఏప్రిల్ 26న పోలీసులు అరెస్టు చేశారు. ఏప్రిల్ 14న సల్మాన్ ఇంటి వద్ద కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.

ఆయన నివాసం.. ఉంటున్న ముంబయిలోని బాంద్రా ప్రాంతంలో గల గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద మోటారు సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు నాలుగు రౌండ్ల కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయాయరు. ఘటన అనంతరం దుండగులు బైక్‌పై వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్‌ల ఆధారంగా కాల్పులు జరిపిన నిందితులు విక్కీ గుప్తా,సాగర్ పాల్‌ను అరెస్టు చేశారు. అనంతరం వీరికి ఆయుధాలు సరఫరా చేశారన్న ఆరోపణలపై అనూజ్ తపన్, సోనూ సుభాష్ చందర్‌ను అదుపులోకి తీసుకున్నారు.వీరిని కోర్టులో హాజరుపర్చగా సోనూ మినహా మిగతా ఇద్దరికి కస్టడీ విధించింది. అనారోగ్యం కారణంగా సోనూను కస్టడీకి ఇవ్వాలని పోలీసులను కోరలేదు.

ఈనలుగురు నిందితులు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యులని పోలీసులు తెలిపారు. సల్మాన్‌ఖాన్ వద్ద కాల్పులకు పాల్పడింది. తమేనంటూ లారెన్స్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ ఇప్పటికేసోషల్ మీడియాలో ప్రకటించిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఖాన్‌పై బిషోణయ్ పలుమార్లు బెదిరింపులకు పాల్పడింది. దీంతో అప్పటినుంచి నటుడికి వై ప్లస్ భద్రత కల్పిస్తున్నారు.

# వేరుపడిన గోద్రెజ్ కుటుంబం



## రెండు గ్రూపులుగా విభజన

**ముంబయి, మే 1:** పారిశ్రామికరంగంలో 127 ఏళ్లపాటు నిరాఘాటంగా కొనసాగిన గోద్రెజ్‌గ్రూప్ ఎట్టకేలకు విడిపోయింది. సబ్బులనుంచి గృహోపకరణాలు,రియల్ ఎస్టేట్ రంగాలకు విస్తరించిన గోద్రెజ్‌గ్రూప్‌ను కుటుంబసభ్యులు పంచుకున్నారు. ఆదిగోద్రెజ్, ఆయన సోదరుడు నాదిర్‌గోద్రెజ్‌లు గోద్రెజ్ ఇండిస్ట్రీస్, అనుబంధంగా ఉన్న ఐదు సంస్థలు, తర్వాత సోదరులు జమ్‌షిడ్; స్మిత గోద్రెజ్‌లు గోద్రెజ్ అండ్ బాయిస్ అనుబంధ సంస్థలు, రియల్‌ఎస్టేట్, ముంబయిలోని కీలకప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తులు వంటి వాటిని పర్యవేక్షిస్తారు. గోద్రెజ్ వ్యవస్థాపక కుటుంబంలో ఉన్న రెండువిభాగాలుగా మారుతోంది. 82 ఏళ్ల ఆదిగోద్రెజ్ ఆయన సోదరుడు73 ఏళ్ల నాదిగోద్రెజ్‌లు ఒకవైపు, ఇతర సోదరులు జమ్‌షిడ్‌గోద్రెజ్(75), స్మితాగోద్రెజ్‌కృష్ణ(74) మరోవైపు ఉన్నారు. గోద్రెజ్ విడుదలచేసిన ప్రకటనలో యాజమాన్య పునరేకీకరణ, సమన్వయం జరిగిందని వెల్లడించింది. గోద్రెజ్‌అండ్ బాయిస్ విభిన్నరంగాల్లో విస్తరించింది. ఏరోస్పేస్,ఏవియేషన్, రక్షణరంగం, ఫర్నిచర్, ఐటి సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఉంది. ఈగ్రూప్‌నకు సీఎండిగా జమ్‌సిడ్‌గోద్రెజ్ వ్యవహరిస్తారు. ఆయన సోదరి స్మితా కుమార్తె నైరికా హోల్కర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉంటారు. వీటితోపాటు ముంబయిలోని కీలక ప్రాంతంలో ఉన్న 3400 ఎకరాల ల్యాండ్‌బ్యాంక్‌కూడా వీరిపరిధిలోనే ఉంటుంది. ఇక నాదిర్‌గోద్రెజ్ ఆదిగోద్రెజ్‌లు గోద్రెజ్ ఇండస్ట్రీస్‌గ్రూప్‌ను పర్యవేక్షిస్తారు. గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్టులు, గోద్రెజ్ ప్రాపర్టీస్, గోద్రెజ్ ఆగ్రోవెట్; ఆస్టెక్ లైఫ్‌సైన్సెస్ వంటివి ఉన్నాయి. నాదర్ ఛైర్మన్‌గాను, ఆది నాదిర్ కుటుంబాలు సంయుక్తంగా పర్యవేక్షణ చేసుకుంటాయి.

పిరోజ్‌షాగోద్రెజ్ జిఐజికి ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్‌గాను ఉంటారు. 2026 ఆగస్టునుంచి ఆయన ఛైర్మన్‌గా వ్యవహిరిస్తారు. 1897లో ఆర్దేషిర్‌గోద్రెజ్ ఆయన సోదరుడుకలిసి ఈ సామ్రాజ్యాన్ని స్థాపించి దశదిశలా విస్తరింపచేసారు. అయితే ఆర్దేశిర్‌కు పిల్లలు లేరు. దీనితో చిన్నతమ్ముడు పిరోజ్‌షా పర్యవేక్షించారు. ఆయనకు సొహ్రాబ్, దోశా, బుర్జర్, నావల్ అనే నలుగురు పిల్లలున్నారు. బుర్జర్ పిల్లలు ఆది, నాదిర్, నావల్ పిల్లలు జమ్‌షడ్, స్మితా పిల్లలు గోద్రెజ్‌లోకి ప్రవేశించారు. అలాగే సోహ్రాబ్‌కు పిల్లలు లేకపోవడంతో దోషాకు రిషద్ కుమారుడున్నా ఆతనికికూడా పిల్లలులేరు. మొత్తంగా ఇపుడు తరాలు మారి గోద్రెజ్ పర్యవేక్షణ యువతరం చేతుల్లోకి వెళుతోంది.

## ఢిల్లీలో దాదాపు 100 స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదరింపులు..

**న్యూఢిల్లీ, మే 1:** బాంబు బెదిరింపులతో దేశ రాజధాని ఉలిక్కిపడింది. బుధవారం ఉదయం ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలోని పలు స్కూళ్లకు బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. ముందు జాగ్రత్తగా పాఠశాలలను ఖాళీ చేయించారు. పోలీసులు వెంటనే ఆయా స్కూళ్లకు వెళ్లి బాంబ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. ఢిల్లీలోని ద్వారక, చాణక్యపురి, మయూర్ విహార్, వసంత్‌కుంజ్, సాకేత్ స్కూళ్లకు తొలుత ఈబదరింపు వచ్చాయి. ఆ తర్వాత రాజధానితో పాటు నోయిడాలోని దాదాపు 100 పాఠశాలకు బెదిరింపు ఈ మెయిల్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని స్కూళ్లలో ఈ రోజు పరీక్షలు జరుగుతున్నాయి. బెదిరింపుల నేపథ్యంలో వాటిని మధ్యలోనే ఆపి విద్యార్థులను ఇంటికి పంపించారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు ఆయా స్కూళ్లకుచేరుకుని పిల్లలను తీసుకెళ్లారు. ఒకే సమయంలో ఇన్ని స్కూళ్లకు బెదిరింపు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రిత్వశాఖ దీనిపై స్పందించింది. ఈ బెదిరింపు మెయిల్స్ నకిలీ మాదిరిగానే కనిపిస్తున్నాయి. ప్రజలెవరూ కంగారు పడొద్దు. పోలీసులు, భద్రతా ఏజెన్సీలు తనిఖీలు చేపడుతున్నాయి అని హోంశాఖ అధికారి వెల్లడించారు. అటు ఢిల్లీ పోలీసులు కూడా ఇదే అనుమానాన్ని వ్యక్తం చేశారు. తనిఖీల్లో ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని తెలిపారు. అవి నకిలీ బెదిరింపులే అయి ఉంటాయని పేర్కొన్నారు. మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ మెయిల్ ఐపి అడ్రస్‌లను బట్టి విదేశాల నుంచి వచ్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఒకే వ్యక్తి నుంచి ఈ బెదిరింపులు వచ్చి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. రష్యా నుంచి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. కాగా ఈ యేడాది ఫిబ్రవరిలోనూ ఢిల్లీలో పలు స్కూళ్లకు ఇలాంటి బాంబు బెదరింపులే వచ్చాయి. పోలీసులు తనిఖీలు జరపగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. అది నకిలీ బెదిరింపు అయి ఉంటుందని పోలీసులు అప్పట్లో వెల్లడించారు.

## నిజాలు త్వరలోనే తెలుస్తాయి: హాసన్ ఎంపి అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ

**బెంగళూరు, మే 1:** లైంగికవేధింపులకు పాల్పడినట్లు విడియో క్లిప్‌లు బయటికి రావడం ఆపై కర్ణాటక ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసి కేసులునమోదుచేయడంతో తనపై వచ్చిన ఆరోపణలు దర్యాప్తులోనే నిజానిజాలు వెల్లడి అవుతాయని మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణ పేర్కొన్నారు. తానుప్రస్తుతం విదేశాల్లో ఉన్నానని, దర్యాప్తుకు పూర్తి సహకారం అందిస్తామని సిఐడికి తన న్యాయవాదిద్వారా సమాచారంఇచ్చినట్లు ప్రజ్వల్ రేవణ్ణ తెలిపారు. ఆరోపణలన్నీ అవాస్తవమని, కుట్రచేసి తన ప్రతిష్టకు భంగం కలిగించడంతోపాటు ఓటర్ల మనస్సుల్లో విషం నింపేందుకు ప్రత్యర్థులే ఈ కుట్రలకు పాల్పడినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం దౌత్యపరమైన కేటగిరీ పాస్‌పోర్టుపై ఆయన జర్మనీలో ఉన్నారు. తాను వచ్చిన వెంటనే సిఐడి దర్యాప్తునకు సహకరిస్తామని వెల్లడించారు. మరోపక్క కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ వ్యవహారంపై ప్రధాని మోడీకి లేఖరాసారు. ప్రజ్వల్‌కు ఉన్న డిప్లొమాటిక్ పాస్‌పోర్టును రద్దుచేయాలని కోరారు. ఈకేసులో కీలక నిందితుడే అయినప్పటికీ ఈ కేటగిరీ పాస్‌పోర్టు కారణంగా సులువుగా తప్పించుకోగలిగారని అన్నారు.ప్రస్తుతం తాను బెంగళూరులో లేనని, సిఐడికి తాను ఇప్పటికే తెలియ జేసానని, నిజాలు త్వరలోనే వెలుగు చూస్తాయని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేసారు. ఇప్పటికే ప్రజ్వల్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదుచేసారు. కర్ణాటకప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. ఈటీమ్ త్వరలోనే ప్రజ్వల్‌పోటీచేస్తున్న హాసన్ నియోజకవర్గంలో పర్యటిస్తుందని ఆరోపణలపై దర్యాప్తు షురూ అయిందని సిఐడి ప్రకటించింది. జెడిఎస్ నేత హెచ్‌డి కుమారస్వామి ఆరోపణలు వచ్చిన వెంటనే హాసన్ ఎంపిని పార్టీనుంచి సస్పెండ్‌చేసారు.

# 'పోల్' పదనిసలు




బుధవారం బిజెపిలో చేరిన నటి రూపా గంగూలి

## బిజెపిలో చేరిన నటి రూపా గంగూలీ

**న్యూఢిల్లీ,మే 1:**లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఓవైపు బిజెపి దూసుకుపోతోంటే మరోవైపు పలువురు నేతలు ఆపార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. తాజాగా ప్రముఖ బుల్లితెరనటి నటి రూపాలీ గంగూలీ బిజెపిలో చేరారు.'సారాభాయ్ వర్సెస్ సారాభాయ్స్‌'అనుపమ సీరియల్స్ ద్వారా ఆమె బాగా పాప్యులర్ అయ్యారు.బుధవారం బిజెపి పార్టీ కార్యాలయంలో వినోద్ తావ్డే, అనిల్ బలూని సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు.అనంతరం రూపాలి గంగూలీ మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోడీ పనితీరును, ఆయన నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిజెపిలో చేరానని ఆయన అడుగుజాడల్లో నడవాలనుకుంటున్నాని .. ప్రజా సేవ చేసేందుకు తనకు ఏ పని అప్పగించినా చేస్తానని తెలిపారు.అమిత్‌షా మార్గనిర్దేశంలో అందరూ గర్వపడేలా పని చేస్తానని చెప్పారు. బిజెపి హయంలో ఒక యజ్ఞంలా జరుగుతున్న అభివృద్ధి చేసినప్పుడు అందులో నేను కూడా భాగం కావాలని భావించాను. నేను చేసిన మంచికి. మీ దీవెనలు, మద్దతు నాకు కావాలి అన్నారు.

వినోద్ తావ్డే మాట్లాడుతూ .. సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు, ఆలం 'ఓట్‌జీహాద్' వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఫరూఖాబాద్ ఎంపీ స్థానం నుంచి ఇండియా కూటమి తరఫున మరియా పోటీ చేస్తున్నారు. బిజెపిని మైనార్టీ కమ్యూనిటీ అధికారం నుంచి దించడం అవసరమని చెప్పారు.ఈ వ్యాఖ్యలపై తావ్డే స్పందిస్తూ ఓట్‌జీహోద్‌ను ప్రారంభించాయని మండిపడ్డారు.

## ఓటేయండి డైమండ్ రింగ్ పట్టేయండి: ఇసి



**బోపాల్,మే 1:** ఓటింగ్ శాతం పెంచడానికి ఎన్నికల సంఘం అధికారుల వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఓటువేయండి. గిఫ్ట్‌లు పట్టండి. అంటూ ఓటర్లు ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఓటువేసిన వారికి లక్కీడ్రా ద్వారా డైమండ్ రింగ్‌తోపాటు ఇతర బహుమతులను ఆఫర్ చేయనున్నారు. మధ్యప్రదశ్‌లోని ఓటర్లకు సంబంధించిందే ఈ వార్త ఓటింగ్‌ను పెంచడానికి గిఫ్ట్‌ల పేరుతో ఓటర్లను పోలింగ్ వైపు మళ్లించేలా చేస్తున్నారు. రాష్ట్రంలో రెండు దశల ఓటింగ్ ముగిసిన తర్వాత పోలింగ్ శాతం అతి తక్కువగా నమోదైంది. దీంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను రప్పించేందుకు లక్కీడ్రాను ప్రకటించింది. ఓటు వేయడం ద్వారా లక్కీ డ్రాలో భాగస్వామ్యం కావచ్చు. ఇందులో పాల్గొన్న వారికి డైమండ్ రింగ్‌ని గెలుచుకునే అవకాశం ఉంది. ఈ మధ్యే రెండో దశపోలింగ్ రోజుల భోపాల్ లోక్‌సభ నియోజక వర్గంలో ఎన్నికల సంఘం ప్రతి రెండు గంటలకు ఒక లక్కీ డ్రాను ప్రకటించింది. ఓటు వేసిన తర్వాత సిరామార్క్ చూపించిన వారికి డైమండ్ రింగ్, ఫ్రిడ్జ్, టీవీ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గెలుచుకునే ఛాన్స్ కల్పించింది.మే 7న భోపాల్ మూడో దశ పోలింగ్ జరగనుంది. మధ్యప్రదేశ్‌లో మొదటి రెండు దశల్లో సగటున 8.5 శాతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం తగ్గింది. 2019లో ఇతర చోట్ల పోలింగ్ శాతం పెరగగా, భోపాల్‌లో పోలింగ్ శాతం 65.7శాతం నమోదైంది. దీంతో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ఇసి వివిధ మార్గాలను అన్వేషిస్తోంది.కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ మాట్లాడుతూ..పోలింగ్ రోజు ప్రతి బూత్ వద్ద మూడు లక్కీడ్రాలు ఏర్పాటు చేస్తాం. ఉదయం 10.గంటలకు, 3గం.లకు సాయంత్రం 6గంటలకు విజేతలను ప్రకటిస్తాం. పోలింగ్ పూర్తయ్యాక ఒకటి లేదా రెండు రోజులు మేగా డ్రా నిర్వహిస్తాం. అక్కడ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తాం అని ఆయన అన్నారు. పోలింగ్ రోజు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతాయనే ఆందోళన నడుమ ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నారు.


## సుల్తాన్‌పూర్ లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేసిన మేనకాగాంధీ



**లక్నో,మే 1:** సుల్తాన్‌పూర్ లోక్‌సభ నియోజక వర్గ స్థానానికి మేనకాగాంధీ నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ లోక్‌సభ నియోజక వర్గ స్థానానికి మేనక గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. భారతీయ జనతాపార్టీ తరఫున ఆమె ఇవాళ సుల్తాన్‌పూర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

ఈ క్రమంలో బుధవారం కార్యకర్తలతో ర్యాలీగా వచ్చి కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలు సమ ర్పించారు. అనంతరం కార్యాలయం వెలుపల మీడియా అడిగిన పలు ప్రశ్నలకు మేనక సమాధానం ఇచ్చారు. ఈక్రమంలో అమేథీ, రాయబరేలీ లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించకపోవడంపై స్పందిచాలని కోరారు.ఆ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల పేర్లు ఎప్పుడు ప్రకటిస్తుందో తమకు తెలియదన్నారు. ఆయా లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులు నామినేష్ గడువు మే 3వ తేదీతో ముగియనుందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మరోవైపు సుల్తాన్‌పూర్ నుంచి మరోసారి గెలిపిస్తే ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద మరిన్నీ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.లోక్‌సభ సభ్యురాలిగా గతంలో కష్టపడిన దానికంటే మరింత కష్టపడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. నామినేషన్ వేసి సమయంలో ఆమె వెంట నిషాద్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ నిషాద్ అప్నా దల్ నాయకుడు కేంద్ర మంత్రి అషిష్ పటేల్ ఉన్నారు.బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం కోసం రాజానయంగాన్ని మార్చడం ద్వారా రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకు వస్తుందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఖండించారు. అలాగే కుమారుడు వరుణ్ గాంధీ రాయబరేలీ నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో నిలుస్తారంటూ సాగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కాగా సుల్తాన్‌పూర్‌లోక్‌సభ స్థానం నుంచి మేనకా గాంధీకి బీజేపీ మరోసారి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇక సుల్తాన్‌పూర్‌లోక్‌భ స్థానానికి ఆరో విడత ఎన్నికల్లో భాగంగా మే 25న పోలింగ్ జరగనుంది.

## మహారాష్ట్రలో కొలిక్కి వచ్చిన సీట్ల పంపకాలు



**ముంబయి, మే 1:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమి మధ్య సీట్ల పంపకాలపై బుధవారం ఏకాభిప్రాయం కుదిరింది. 48 లోక్‌సభ నియోజకవర్గాల్లో బిజెపి 28 సీట్లలో పోటీ చేయనుంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 15 సీట్లలో, ఎన్సీపి 4 సీట్లలో పోటీ చేస్తున్నాయి. మహారాష్ట్రలో విపక్ష కూటమి మధ్య కుదిరిన సీట్ల ఒప్పందం ప్రకారం శివసేన 21 స్థానాల్లో పోటీ చేయనుంది. కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 10 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఈ మూడు పార్టీలు మహా వికాస్ అఘాడి ప్రభుత్వంలో అధికారాన్ని పంచుకోగా శివసేనలో చీలికతో 2023 జూన్‌లో ఆ ప్రభుత్వం కూలిపోయింది. కాగా, మహారాష్ట్రలో ఇంతవరకు 2 విడతల పోలింగ్ జరిగింది. ఏప్రిల్ 19న 5 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. 63.70 శాతం పోలింగ్ నమోదైనట్లు ఇసి తాజా గణాంకాలు చెబుతున్నాయి.

2-5pg6exHMNWJQE.qxd:2-5pg6exHMNWJQE.qxd 1/1/02 7:40 AM Page 1



## మహిళా సర్పంచ్ హేమకుమారికి యుఎన్‌లో ప్రసంగించే అవకాశం


**పశ్చిమగోదావరి జిల్లా పేకేరు సర్పంచ్‌గా ఉన్న హేమకుమారి**



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి చెందిన మహిళా సర్పంచి హేమకూమరికి అరుదైన అవకాశం లభించింది. అమెరికాలో న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో నిర్వహించే అంతర్జాతీయ వేదికపై ప్రసంగించే అవకాశం దక్కింది. ఈ నెల 3న 57వ మకిషన్ ఆన్ పాపులేషన్ అండ్ డెవలప్‌మెంటు సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత అయిదేళ్ళులో సాధించిన ప్రగతిని ,స్దానిక సంస్దలల్లో మహిళల పాత్ర.స్త్రీ సాధికారతకు మార్గాలకు గురించి ఆమె ప్రసంగిస్తారు. త్రిపుర రాష్ట్రంలో సెపాహిజాల జెడ్పీ చైర్మన్ సుప్రియ దాస్‌దత్తా,రాజస్దాన్ నుంచి ఝుంజున్ జిల్లా లంబిఅహిర్ సర్పంచి నీరు యాదవ్‌లతో పాటు హేమకుమారి ఈ సదస్సులో పాల్గొంటున్నారు.తమ,తమ రాష్ట్రాల్లోను,దేశంలోను స్దానిక సంస్దల పరిధిలో చోటు చేసుకున్న అభివృద్ధిని వివరిస్తారు.వీరితో పాటు కేంద్రపంచాయతీరాజ్ కార్యదర్శి వివేక్ భరద్వాజ్, సహాయ కార్యదర్శి అకోక్ ప్రేమకుమార్ న్యూయార్క్ సదస్సులో పాల్గొంటారు.మన రాష్ట్రం నుంచి సదస్సుకు హాజరవుతున్న హేమకుమారి పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు గ్రామ సర్పంచిగా ఉన్నారు. ఈ సదస్సులో సీఎం జగన్ ఆధ్వర్యంలో క్షేత్రస్దాయి నుంచి చోటు చేసుకున్న అభివృద్ధి,రాజకీయ,ఇతర కీలకరంగాల్లో మహిళలకు 50శాతానికిపైగా భాగస్వామ్యం కల్పించడం తదితరంశాలపై అంతర్జాతీయ వేదికపై వివరిస్తారు.ఇక హేమకుమారి జెఎన్‌టియు(కాకినాడ) నుంచి ఎంటెక్ పట్టాపొందారు.ఐదేళ్ళ పాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ లెక్చరర్‌గా పనిచేసారు.

## ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు

**- రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ**
**- అన్నివర్గాల డ్రైవర్లకు ప్రమాదబీమా, ఆరోగ్యబీమా, విద్యారుణాలు - చంద్రన్న బీమా పునరుద్ధరణ..**
**అసంఘటిత కార్మికులకూ వర్తింపు -'మేడే' సందేశంలో టిడిపి అధినేత చంద్రబాబు**



**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూత నిచ్చేశ్రామికుల హక్కులను కాపాడటంలో టిడిపి ఎల్లప్పుడూ ముందుంటుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రమదోపిడీని ఎదిరించి శ్రమశక్తి గెలుపొందిన మహోజ్వల చారిత్రాత్మక దినం మేడే అని పేర్కొన్నారు. తాజాగా తాము విడుదల చేసిన 2024 ఎన్నికల కూటమి మేనిఫెస్టోలో కూడ కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్నివర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు రూ.4లక్షల వరకు పొందే రుణాలపై 59శాతం పైబడిన వడ్డీ సబ్సిడీని ఇస్తామన్నారు. బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్‌కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15వేలు ఆర్థికసాయం అందజేసామని తెలిపారు.

గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ చేత్తో సాయం ఇచ్చి ఆ చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు మేం చేయమని అన్నారు. అందుకే జీఓ21 రద్దు చేసి సెస్‌ల భారం తగ్గిస్తామని తెలిపారు. అలాగే వాహనాలపై వైసిపి ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్‌ను రద్దు తగ్గించటానికి కృషిచేస్తామన్నారు.

గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన చంద్రన్నబీమా పథకాన్ని పునరుద్ధరించి, అసంఘటిత కార్మికులందరికీ వర్తింపజేస్తామని, సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10లక్షల బీమా సౌకర్యం కల్గిస్తామని తెలిపారు. భవననిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తామని,ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు.

# తిరుమల సమాచారం

## భవిష్యత్ తరాలకు 'నాలెడ్జ్ బ్యాంక్'గా వేదసమ్మేళనం సదస్సు


**- వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉంది :టిటిడి ఇఒ ధర్మారెడ్డి**




**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ వైదిక ధర్మంలో దాగివున్న విజ్ఞాన బీజాలను అన్వేషించడమే లక్ష్యంగా నాలుగురోజులు జరిగే వేదసమ్మేళనం సదస్సు భవిష్యత్ తరాలకు "నాలెడ్జ్‌బ్యాంక్"గా ఉపయోగపడుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉందన్నారు. ఆధునిక శాస్త్రాలను వేదశాస్త్రాలను కలపడం ద్వారా పరిమితులకు మించి, వినూత్న ఆవిష్కరణలను తీసుకురావడానికి ఈ సమ్మేళనం ఒక వేదికగా పనిచేయాలని ఆకాంక్షించారు. మానవజాతి శ్రేయస్సు కోసం వేద,ఆధునిక శాస్త్రాలను అధ్యయనం చేయాలన్నారు.వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వేదాలు, ఆధునిక శాస్త్రాలను మిళితం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీవేంకటేశ్వర వేదవిశ్వ విద్యాలయం, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ, భారతీయ విజ్ఞాన వ్యవస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో నాలుగురోజుల విజ్ఞాన సమ్మేళనం బుధవారం ప్రారంభమైంది. ఈ సమ్మేళనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. శాస్త్రోక్తమైన,ధార్మిక విధానాలు రెండింటిని మేళవించి పదిరోజులుపాటు దాదాపు 8లక్షలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనాన్ని కల్పించినట్లు ఆయన చెప్పారు. తిరుపతిలో శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం స్థాపనలో వైదిక ధర్మ పరిరక్షణ, ప్రచారంతోబాటు భవిష్యత్ తరాలకు మానవాళికి ఉపయోగపడే నూతన ,సుస్థిర పద్ధతులను స్థాపించడం కోసం వేద, ఆధునిక శాస్త్రాలు రెండింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే టిటిడి ప్రధాన లక్ష్యమని ఇఒ అన్నారు. ప్రపంచ వేదవిజ్ఞానకేంద్రంగా శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం తయారవుతుందన్నారు. న్యూఢిల్లీలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య శ్రీనివాస వరఖేడి ,ప్రఖ్యాత సంస్కృత పండితులు చంద్రశేఖర సరస్వతి, విశ్వమహా విద్యాలయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుటుంబశాస్త్రి, తిరుపతి ఐఐటి డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ, న్యూఢిల్లీకి చెందిన ఐకెఎస్ డివిజన్ జాతీయ కో ఆర్డినేటర్ ఆచార్య జిఎస్ ఎన్ మూర్తి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, డీన్‌లు పాల్గొన్నారు.

## కూటమి మేనిఫెస్టోలో వాగ్దానాలను అమలు చేయడం సాధ్యం కాదు:

**ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు ఐవైఆర్ కృష్ణారావు**



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు,పవన్ కల్యాణ్ అమలుగాని వాగ్దానాలతో రూపొందించిన ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను సమర్ధించలేమని ఏపీ ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి,బిజెపి నాయకులు ఐవైఆర్ కృష్ణారావు వ్యాఖ్యానించారు.దీనిని స్వాగతిస్తోందోమోగాని, సమర్ధించదన్నారు.ఇది ఉమ్మడిగాని ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక అన్నారు.దీనిని అమలు చేయడం సాధ్యం కాదన్నారు.నిన్న కూటమి నాయకుల నడుమ చంద్రబాబు,పవన్ కల్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టోపై బిజెపి నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఎన్నిక ప్రణాళికను స్వాగతిస్తాంగాని సమర్ధించమని పార్టీ నాయకులు జీవీఎల్ నరసింహారావు,నందమూరి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి,బిజెపి నాయకులు ఐవైఆర్ కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీనేత సిద్దార్ నాథ్‌సింగ్ సమక్షంలో చంద్రబాబు.పవన్ విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలో పలు అంశాలు అమలు చేయడానికి సాధ్యం కానివన్నారు.అంతేకాకుండా కొన్ని అంశాల్లో స్పష్టత లేదన్నారు.టీడీపీ.జనసేన ఇచ్చిన హామీలకు, బిజెపి విధానాలకు సారూప్యత లేదన్నారు.అనేక అంశాల్లో బిజెపి జాతీయ విధానం అమలు చేస్తోందన్నారు.ఈ విధానాలను మేనిఫెస్టోలో గౌరవించిన పరిస్దితి లేదన్నారు.,అందుకే ఏపీలో మేనిఫెస్టోకు దూరంగా ఉంటామన్న వైఖరిని బిజెపి కన్పర్చిందన్నారు.ఇది జనసేన,టీడీపీ మేనిఫెస్టోగానే భావించాలన్నారు.ఇందులో కొన్ని వాగ్దానాలు బిజెపి విధానాలకు భిన్నంగా ఉండటాన్ని గమనించాలన్నారు. పార్టీ నాయకత్వం ఈ ప్రణాళికను సమర్ధించబోదన్నారు.తమ పార్టీ ఈ విషయంలో ఒక స్పష్టతతో ఉందన్నారు.

## కార్మికులే సౌభాగ్య ప్రదాతలు: పవన్‌కళ్యాణ్

**అమరావతి, మే1, ప్రభాతవార్త ప్రతినిధి:** కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకునే ఏకైక పండుగ మే.డే అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం మేడే సందర్భంగా ఆయన స్పందిస్తూ, కష్టే ఫలి అంటారని, ఎక్కడకష్టం ఉంటుంటో , ఎక్కడ స్వేదం చిందుతుందో అక్కడ సౌభాగ్యం విలసిల్లుతుందనేది జరగమెరిగిన సత్యమని అన్నారు. కార్మికులు, కర్షకులు లేనిఇ దేశం ఉండదని, కార్మికులు లేని దేశం మనజాలదు అని పేర్కొన్నారు. వారే దేశానికి రథసారధులు అన్నారు. ఎండనక, వాననక, అన్నికాలాలు, ప్రతికూల పరిస్థితుల్లో సైతం తమ రక్తాన్ని స్వేదంగా మార్చి దేశానికి, ప్రజలకు సంపదను సమకూర్చేది కార్మికులే అని అన్నారు. శ్రమైక జీవనంలో తరలించే ప్రతిఒక్కరికీ నమస్కారాలు అని పవన్ పేర్కొన్నారు.

## జగతికి మూలమైన కార్మిక ప్రపంచం: లోకేష్

**అమరావతి, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం, సాలెల మగ్గం.. శరీర కష్టం, స్ఫురింపజేసి గొడ్డలి,రంపం, కొడవలి, నాగలి, సహస్ర వృత్తుల, సమస్త చిహ్నాలతో జగతికి మూలమైన కార్మిక, కర్షక, శ్రామిక ప్రపంచానికి మేడే శుభాకాంక్షలు అంటూ లోకేష్ తెలిపారు.

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనం, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులపై తమ సూచనలు,సలహాలు తెలిపేందుకు 3వతేదీ శుక్రవారం (రేపు) "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు తమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## జగన్‌ను చంపేందుకు కుట్ర జరుగుతోంది, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తా- పోసాని కృష్ణమురళి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రెడ్డికి ప్రాణహాని ఉందని ఏపీ చలనచిత్ర,టీవీ.నాటకరంగ అభివృద్ధి సంస్ద చైర్మన్ పోసాని కృష్ణమురళి ఆరోపించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన వీడియో విడుదల చేసారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం జగన్‌ను నిన్ను చంపితే దిక్కెవ్వరు అని బహిరంగంగా వ్యాఖ్యలు చేసినా పట్టించుకునేవాడే లేరని ఆవేదన వ్యక్తం చేసారు.ఈసీగాని, రాష్ట్రపోలీసు యంత్రాంగాలు గాని ఈ విషయంపై స్పందించలేదన్నారు. అందుకే సీఎం వైఎస్ జగన్‌కు ప్రాణహానీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) చంద్రచూడ్‌కు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కి ఒక రోజు రండి తిరిగి చూడండి. వైఎస్ జగన్ ను కాపాడండి అని లేఖలో సీజేఐను కోరనున్నట్టు పోసాని వెల్లడించారు .వైఎస్ జగన్‌ను కాపాడండి అని సీజేఐకి రాసే లేఖలో విజ్ఞప్తి చేస్తా అన్నారు. ఇక, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు పెట్టుకుని ఏదైనా చేస్తా అన్నట్టుగా చంద్రబాబు ఉన్నారని మండిపడ్డారు. భారత్ దేశంలో నెంబర్ వన్ డాన్ చంద్రబాబు అన్నారు.ఆయన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మాలని విజ్ఞప్తి చేశారు



ప్రతి యుగానికి ఒక రాక్షసుడు ఉంటాడు. ఈ యుగంలో చంద్రబాబు రాక్షసుడు అంటూ ధ్వజమెత్తారు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే. ఆ పార్టీలో చేరితే ఎవరు ఏం చేసినా నడుస్తుందా అన్నారు.వారితో కలిస్తే చంద్రబాబు చేసిన అవినీతి కూడా కనిపించదా అని పోసాని కృష్ణమురళి అన్నారు. ఫేక్ వీడియోపై వెంటనే స్పందించి వెంటవెంటనే కేసులు పెడుతున్నారు. మరి బహిరంగంగా సీఎం వైఎస్ జగన్‌పై చంద్రబాబు నాయుడు చంపుతానంటూ చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడంలేదు. చంద్రబాబు కామెంట్లను రాష్ట్రపతి, ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా..ఇతర నేతలు ఎవరూ వినలేదా.. ఈ ఘటనపై అసలు చర్యలు తీసుకోరా..అని ఆగ్రహం వ్యక్తం చేశారు పోసాని కృష్ణమురళి.

## తెలుగు రాష్ట్రాల నుంచి తమిళనాడు.. అసోంలకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 1 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి తమిళనాడు, అస్సాం రాష్ట్రాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం రల్వేశాఖ మే 1 నుంచి వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి తమిళనాడులోని రామనాధాపురం వెళ్లే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి తమిళనాడులోని రామనాధపురం వెళ్లే నెంబర్ 07695 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు మే 01 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారాల్లో బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో రామనాధాపురం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07696 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 28 వరకు ప్రతిశుక్రవారాల్లో బయల్దేరుతుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి అస్సాంలోని డిబ్రుఘర్ టౌన్ వెళ్లే నెంబర్ 07046 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో డిబ్రుఘర్ టౌన్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07047 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23 నుంచి జూన్ 27 వరకు ప్రతి గురువారాల్లో బయల్దేరుతుంది.

## నేటి నుంచి రాష్ట్రంలో తిరిగే పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 1 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రైల్వే మౌలిక సదుపాయాల క ల్పన పనుల కారణంగా బెళగావి-భద్రాచలం-భద్రాచలం మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేయడంతోపాటు, తిరుతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్ య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి స్టేషన్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశామన్నారు. బెళగావి నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్ 07335 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 01 నుంచి, భద్రాలం నుంచి బెళగావి వెళ్లే నెంబర్ 07336 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ( ఈ నెల 02 న ఉంచి ) తదుపరి ఉ త్తర్వులు జారీ చేసే వరకు రద్దు చేశామన్నారు. అలాగే నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ బళ్లారి-రాయదుర్గం సెక్షన్లఓని సిద్దాపూర్, కారతగే, కదిరిదేవరపల్లి స్టేషన్లలో జరుగుతున్న యార్డ్ విస్తరణ పనుల కారణంగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను, మరో మూడు మాసాలపాటు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లుల మధ్య పాక్షికంగా రద్దు చేశ్రారు. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును మే 01 నుంచి జులై 31 వరకు, కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్07589 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును మే 01 నుంచి జులై 31 వరకు, కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07590 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 02 నుంచి ఆగస్టు 01 వరకు మూడు మాసాలపాటు రద్దు చేశామన్నారు.

## 18,19తేదీల్లో మొగలిచెర్ల దత్తాత్రేయ ఆరాధన మహోత్సవాలు



**తిరుపతి,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో నెల్లూరుజిల్లా లింగ సముద్రం మండలం మొగలి చెర్లలో కొలువైన దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవాలు రెండురోజులు వేడుకగా జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ ఆరాధన మహో త్సవాల్లో మేనలె 18వతేదీ శనివారం సాయంత్రం కలశ ఉత్సవం,రాత్రికి అభిషేకాలు, 19వతేదీ ఆదివారం దత్తదీక్షాపరులచే పండరీ భజనలు, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం ఉంటుందన్నారు. ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయ బడుతుందని తెలిపారు. భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరాధన మహోత్సవాలకు సంబంధించి 9908973699నంబర్‌కు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

## భక్తులు తగ్గినా వందకోట్లుదాటిన ఏప్రిల్ నెల వెంకన్న హుండీ ఆదాయం !

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వరుసగా నాల్గవనెల ఏప్రిల్‌లోనూ హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డుచేకూరింది. గడచిన నెలలో దాదాపు 101.63కోట్ల రూపాయల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది.భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడునెలలు వేసవిసెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కుబడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకుసంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే 16వతేదీ హుండీ ద్వారా 4.28కోట్లు రూపాయలు, 2వతేదీ 4.04కోట్లు రూపాయలు, 29న 4.10కోట్లు, ఏప్రిల్ 30న 3.59కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 3కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరింది. గతనెలలో 24వతేదీ తక్కువగా 2.66కోట్లు రూపాయలు, 9న 2.71కోట్లు రూపాయలు, 25న 2.72కోట్లు రూపాయలు ఇలా 3కోట్లకంటే తక్కువ చేకూరింది. సరాసరి 30రోజులకు సంబంధించి 101.63కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.17లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 27న 86,241మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 29న 77,673మందికి, 30న 72,310మందికి, 20న 77,366మంది, 26వతేదీ 81,212మంది, 13న 82,139మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేయించారు.

## లోకేష్‌ను సిఎం చేయాలనే చంద్రబాబు తాపత్రయం

**- వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి**

**- రేవంత్‌రెడ్డి..సుజనా..సిఎం రమేష్..పురందేశ్వరిలు బాబు కోవర్టులు !!**



. కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న లక్ష్మీ పార్వతి

**కుప్పం, మే 1 ప్రభాతవార్త** తన తనయుడు నారా లోకేష్‌ను సిఎం చేయాలనే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తాపత్రయపడుతున్నారని గతంలో వీరిద్దరూ రాష్ట్రాన్ని లూటీ చేశారని ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ పార్వతి విమర్శలు చేశారు. బుధవారం కుప్పంలో జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, కుప్పం అభ్యర్థి భరత్‌తో కలసి ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి, సుజనాచౌదరి, సిఎం రమేష్, పురంధేశ్వరిలు చంద్రబాబు కోవర్టులు అని విమర్శించారు. గతంలో చంద్రబాబునాయుడు అధికార దాహంతో తనమామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబుకు జీ హుజూర్ అనే పవన్ కళ్యాణ్ లీడర్, హీరో కాదని సిఎం జగన్ రియల్ హీరో అని ఆమె ప్రశంసల్లో ముంచెత్తారు. విజనరీ అంటే సిఎం జగన్ దేనన్నారు. 25 కేసులున్న చంద్రబాబు న్యాయ వ్యవస్థల్ని సైతం పక్కదారి పట్టించారని ఆరోపించారు.

దివంగత ఎన్టీఆర్ ప్రజలకు మేలు చేయాలని తొమ్మిది నెలల్లోనే అధికారంలో వచ్చారని ఆ సమయంలో చంద్రబాబు ఎక్కడున్నారని ప్రశ్నించారు. తాను,ఎన్టీఆర్ కలసి 1994 ఎన్నికల్లో 258సీట్లు గెలిచామన్నారు.

## పుష్పగిరి మఠంలో గురుసంక్రమణ హోమాలు

**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో విరాలజిల్లుతుంది. ఈ నేపథ్యంలో సామాజిక సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తిలోని తేరువీధిలో వెలసిన పుష్పగిరి మఠంలో ఆదివారం జయనిధి సేవా సంఘం సారధ్యంలో గురు సంక్రమణ హోమాలు నిర్వహించారు.వరదగురుకుల్ సారధ్యంలో కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించారు. నవగ్రహాల్లో పంచమగ్రహమైన గురు గ్రహం మేషరాశి నుంచి వృషభరాశిలోకి ప్రవేశించిన సందర్భంగా పూజలు హోమాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా గురుకుల్ వివరిస్తూ నేడు గురుగ్రహ సంక్రమణ పూజలు హోమాలు నిర్వహించామన్నారు. ఆ తరువాత శతృబాధ నివారణకు, రుణ విమోచనకు కాలభైరవ హోమం నిర్వహించినట్లు తెలిపారు. గురు దక్షిణామూర్తి చిత్రపటానికి పాలు, పెరుగు, గంధం, కుంకుమ, సికాయ, పంచామృతం వివిధ రకాలు అభిషేకాలు నిర్వహించినట్లు వివరించారు. తరువాత స్వామి వారికి వివిధ పుష్పాలతో అలంకరణ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పంచహారతులు అందించారు. భక్త జనానికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## నేటి నుంచి ఉత్తరాంధ్రలో బాలకృష్ణ 'స్వర్ణాంధ్ర సాకార యాత్ర'

**అమరావతి, మే1, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా టిడిపి నాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం నుంచి ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యటించనున్నారు. ఈమేరకు షెడ్యూల్ విడుదలైంది..గురువారం సాయంత్రం 4.30గంటలకు చీపురుపల్లి, అనంతరం 6 గంటలకు విజయనగరంలో జరిగే సభల్లో బాలకృష్ణ ప్రసంగిస్తారు. మే3వ తేదీ శుక్రవారం సాయంత్రం 4.30గంటలకు భీమిలి, అనంతరం 6 గంటలకు శృంగవరపుకోట, తదుపరి వైజాగ్ రోడ్‌షోలో ఆయన పాల్గొనున్నారు.

## రాష్ట్రంలో ఎన్డీఎ కూటమి మేనిఫెస్టోలో అభివృద్ధి జాడ ఎక్కడ

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి:** అస్పష్టమైన హామీలతో ప్రజల్ని మభ్యపెడుతున్న బీజేపీ, టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో అభివృద్ధి జాడ ఎక్కడ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు ప్రశ్నించారు. ఉమ్మడి మేనిఫెస్టోలో విభజన హామీలు, ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల ప్రస్తావనే లేకపోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆయన అన్నారు. మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన కూటమి ఎన్నికల ప్రణాళిక ప్రజలను మోసగించేదిగా ఉందన్నారు.కేజీ టు పీజీ సిలబస్‌ని రివ్యూ చేయడం అంటే బీజేపీ మతోన్మాద ఎజెండాకి మద్దతిచ్చి విద్య కాషాయికరణకి అంగీకరించడమేనన్నారు. బీజేపి మాయలోపడి ముస్లింలకి నష్టం చేస్తున్న సీఏఏపై మాటమాత్రం ప్రస్తావించకపోవడం మైనార్టీలను వంచించడమేనని విమర్శించారు. సీపీఎస్ రద్దుపైన, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై అస్పష్టమైన హామీలు ఇచ్చారన్నారు. సంపద పెంచుతామని చెబుతున్నారు తప్ప మేనిఫెస్టోలో ఎలా సంపద పెంచుతారో ఎక్కడా పేర్కొనలేదన్నారు.

# కాపులకు టిడిపి హాయాంలో పెద్దపీట

కాపుల ఆత్మీయ సమావేశంలో మాజీమంత్రి గంటా శ్రీనివాస్ .... హాజరైన అనిత, సీఎం రమేష్





10లో

# యువతా మేలుకో.. నీ భవిష్యత్ చూస్కో

అచ్యుతాపురం ప్రచార సభలో జనసేన పార్టీ అధినేత పవన్ పిలుపు.. భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు, కార్యకర్తలు





8లో

# అభివృద్ధి విప్లవం సృష్టించా

పాయకరావుపేట సభలో సీఎం జగన్మోహన్‌రెడ్డి





8లో



ఎన్నికల్లో భాగంగా సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బుధవారం విశాఖ పట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. టిడిపి, జనసేన, బిజెపీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ అందరినీ పలకరిస్తూ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
- ప్రభాతవార్త, విశాఖపట్నం

## ప్రజావ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పాలి

ఎన్నికల ప్రచారంలో కూటమి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత



10లో

## వస్తున్నా మీ కోసం పాదయాత్రకు శ్రీకారం

నర్సీపట్నం కూటమి అభ్యర్థి అయ్యన్న పాత్రుడు ఆధ్వర్యంలో...



12లో

## పవన్ బహిరంగ సభను విజయవంతం చేయండి

-దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్




13లో

## కూటమి అభ్యర్థి బెదిరింపులకు భయపడకండి

-పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్



13లో

## జగనన్నను మళ్లీ సీఎం చేయడమే మన లక్ష్యం

-48వ వార్డు ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి కెకె రాజు



13లో



10లో

## జగన్ ప్రభుత్వంపై సంఘటిత కార్మికుల ఉక్కుపాదం

మేడే వేడుకల్లో టిడిపి కూటమి అభ్యర్థులు పల్లా శ్రీనివాసరావు, మితుకుమిల్లి శ్రీభరత్

## ఓట్లు అడిగే నైతిక హక్కు జగన్‌కు లేదు

భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు



14లో

## రానున్నది టిడిపి ప్రభుత్వమే

- ఎంపి అభ్యర్థి శ్రీ భరత్ సోదరుడు సిద్దార్థ



**విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు బాగుండాలని ఆశించే టిడిపి ఎంపి అభ్యర్థి ఎం.శ్రీభరత్ అభీష్టమని ఆయన సోదరుడు సిద్ధార్థ్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గం 11,12, వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి ఎన్నికల ప్రచారం జరిపిన సిద్ధార్థ మాట్లాడుతూ అందరి కష్టాలు తీర్చేందుకే చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలు రూపొందించారన్నారు. ఇవి కార్యరూపంలోకి మిగతా 13లో

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దినప్పుడే పారిశ్రామిక ప్రగతి

- విశాఖ టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



**విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త**
రూ. లక్షల కోట్ల రుణాలతో ఆర్థికంగా దిగజారుతున్న ఏపీలో పరిస్థితులను చక్కదిద్దినప్పుడే విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలమని, నిజమైన పారిశ్రామిక ప్రగతిని సాధించగలమని విశాఖ పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెలుగుదేశం యువనేత ఎం. శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. బుధవారం స్థానిక దసపల్లాలో జరిగిన విశాఖ పారిశ్రామిక వేత్తల ఆత్మీయ సమ్మేళనంలో - మిగతా 13లో

## గెలుపు అవంతిది...అభివృద్ధి భీమిలిది

38వ రోజా దూసుకుపోయిన భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసరావు



8లో

## నా పేరు బొత్స ఝాన్సీ.. మీ ఆడపడుచును ఆశీర్వదించండి

- విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఎన్నికల ప్రచారం



13లో





36వ వార్డులో కూటమి అభ్యర్థి వంశీకృష్ణ తనయుడు, యువనేత సందీప్ ఎంవివిఎన్ కాలేజీ జంక్షన్ నుంచి ర్యాలీ బుధవారం ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో భారీ ర్యాలీగా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ప్రభాతవార్త, విశాఖపట్నం

## ప్రతి వర్గానికి మేలు చేసేలా ఉమ్మడి మేనిఫెస్టో

నాతవరంలో ఇంటింటికీ టిడిపిలో అయ్యన్న సతీమణి పద్మావతి



12లో



పూర్ణామార్కెట్‌లోని దుర్గాలమ్మ గుడి వద్ద గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి సభ నిర్వహించనున్నారు. పెందుర్తి, అచ్యుతాపురం సభ తరువాత ఆయన నగరంలోని ఓ హోటల్‌లో బస చేశారు. ఈ సభ సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమౌతుంది.
ప్రభాతవార్త, విశాఖపట్నం

## వీర జవానుకు నివాళులు అర్పించిన రవితేజ



భీమిలి, మే 1, ప్రభాతవార్త

దేశ రక్షణలో అసువులు బాసిన వీర సైనికుడికి మాజీ మంత్రి, భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ బుధవారం నివాళులు అర్పించారు. భీమిలి జీరుపేటకు చెందిన చిల్ల త్రినాధరెడ్డి ఆర్మీలో పనిచేస్తున్నారు. సరిహద్దుల్లో పని చేస్తున్న త్రినాథ్ ఆదివారం మరణించగా పార్థీవ దేహాన్ని భీమిలిలోని స్వగ్రామానికి తీసుకువచ్చారు. తల్లిదండ్రులు అప్పన్న, దుర్గ, భార్య పావని కన్నీరు మున్నీరుగా విలపించారు. రవితేజ వారిని ఓదార్చి దేశ రక్షణ కోసం త్రినాథ్ చేసిన సేవలను శ్లాఘించారు.

## దేశ ఆర్థిక ప్రగతిలో కార్మికశక్తిదే కీలకపాత్ర

### అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం ప్రత్యేక పాలసి -వైసిపి ప్రభుత్వ విధానాలతో పారిశ్రామిక రంగం కుదేలు -కార్మికదినోత్సం సందర్భంగా కూటమి పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ -కూటమి గాజువాక నియోజకవర్గం అభ్యర్థి పల్లా శ్రీనివాస్



గాజువాక, మే 1, ప్రభాతవార్త

దేశ ఆర్థిక ప్రగతిలో శ్రామిక శక్తిదే కీలక పాత్ర అని విశాఖ పార్లమెంట్ కూటమి అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. గాజువాక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పల్లా శ్రీనివాస్‌తో కలిసి టిఎన్ టీయుసీ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం తిరోగ మనంలో ఉందన్న భరత్ వైసిపి ప్రభుత్వ విధానాలతో ఉత్పాదక రంగం కుదేలయ్యే పరిస్తితికి వచ్చిందని విమర్శించారు. గత 5సం.గా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించ కపోవడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో విశాఖకు పరిశ్రమలు తీసుకువచ్చి 70 వేల మందికి పైగా ప్రత్యక్ష ఉద్యోగ అవ కాశాలు కల్పించామన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం రాయితీలు కల్పించక పోవడం పవర్ హాలిడేలు ఇవ్వడంతో ఉత్పాదక తగ్గి కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోవలసి వచ్చిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విశాఖ పారిశ్రామిక రంగాన్ని మరింతగా ప్రోత్సహించడం ద్వారా లక్ష ఉద్యోగాలు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని వివరించారు. సమాజంలో కష్టపడే తత్వం తగ్గిపో తుందన్న భరత్ ఏ ప్రభుత్వం అయినా ప్రజలు వారి కాళ్లపై నిలబడేలా తీర్చిదిద్దాల ఆకాంక్షించారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణకు అవకాశాలు కల్పించి ఉత్పాదన పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అసంఘటిత రంగంలో ఉన్న భవననిర్మాణ కార్మికులు, హమాలీలు ఇతర కార్మికవర్గాల కోసం ప్రత్యేక పాలసీ రూపొందించి వారందరికి ఆరోగ్యబీమాతో ఇతర సౌఖ్యర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే కేరళ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన పాలసిపై తెలుగుదేశం పార్టి అధ్యయనం చేస్తున్నట్లు గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్బంగా కార్మిక రంగానికి విశిష్ట సేవలు అందించిన పలువురు కార్మికులను భరత్ పల్లా శ్రీను జనసేన నేత కోన తాతారావులు సన్మానించారు. క్రేన్ ఆపరేటర్స్ కార్మికసంఘం రిక్షా కార్మికులతో పాటు పలు కార్మిక సంఘాలు టిడిపి అనుబంధ కార్మికసంఘాల సభ్యులు సింహాద్రి. రాజేశ్వర్ రావు, నాగరాజు, బొడ్డి రమణ, రామెమోహన్ రావు, సిహెచ్ వెంకటేశ్వరావు, వెంకటేశ్వరరావు, అప్పారావు, శ్రీనివాస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను కూడా అవమానించిన వైసిపి ప్రభుత్వం

### వైసిపి అసత్య ప్రచారాలపై ప్రజలకు ఉపాధ్యాయులే అవగాహన కల్పించాలి -కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు

గాజువాక, మే1 ప్రభాతవార్త



రేపటి పౌరులకు దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులే అని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. గాజువాక లో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఉపాధ్యాయులలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో కూటమి గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం ఉపా ధ్యాయులను కూడా అవమానిం చిందన్న భరత్ మద్యం పాపుల వద్ద పనిచేయించడం పట్ల విచారం వ్యక్తం చేసారు. అవాస్తవాలు ప్రచా రం చేసి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మధ్యతరగతి ప్రజల జీవనం మరింత చితికిపోయాలా చేసిందని విమర్శించారు. భాధ్యత లేకుండా అప్పులు విపరీతంగా తీసుకువచ్చి రాష్ట్రంపై ఆర్థిక భారం మోపిందన్నారు. ఆ భారం తిరిగి మధ్య తరగతి ప్రజలే పన్నుల రూపంలో ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి పక్షాలు ప్రజలు సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించినా కేసులు పెడుతూ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేందన్నారు. ప్రస్తుతం వైసిపి నేతలు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తూ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో నెలకొన్న పరిస్తితులను ఉపాధ్యాయులు అందరి అర్థమయ్యేలా వివరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు రాష్ట్రంలోని వాస్తవ పరిస్తితులను పది మందికి వివరించేలా కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతా వరణం తిరిగి నెలకొంటుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గిరిజనుల గోడు!!!

### గిరిజనం కళ్లల్లో వెలుగులేవి -ఇదేనా? నాఎస్సీ..నా ఎస్టీ -ఓట్లతోనే బుద్ధి చెబుతామంటున్న అడవి బిడ్డలు -కొత్తపల్లి గీతకు మద్దతుగా ఇప్పటికే ఆనంద ర్యాలీలు



అరకులోయ, మే 1, ప్రభాతవార్త

నా ఎస్సీలు, నా ఎస్టీలు అని చెప్పుకొంటున్న సీఎం జగన్‌కు ఈ సారి ఓట్లడిగే పరిస్థితి ఉండనీయబోమని గిరిజనులు హెచ్చరిస్తున్నారు. అడవి బిడ్డల మహోన్నతికి చాలా చేశామని చెబుతూనే వారికి అప్పటికే ఉన్న అనేక పథకాల్లో కోత పెట్టడాన్ని గిరిజన గూడేలు సహించలేకపోతున్నా యి. మారుమూల పల్లెల్లో ఉండే తమ బతుకులు ఎలాగూ పోయాయి. కనీసం తమ పిల్లలైనా ఉన్నత విద్యావంతులవుతారనే వారి కోరికకు వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచింది. అరకు పార్లమెంట్ పరిధిలోని పాలకొండ, రంపచోడవరం, అరకు, పాడేరు, సాలూరు, పార్వతీపురం, కురుపాం పరిధిలో ఈ ఐదేళ్లలో పాలకుల నిర్లక్ష్యం. అధికార యంత్రాంగం వైఖరి ఫలితంగా అనేక మంది గిరిజన విద్యార్థులు వెనకబడి పోయారు. అందుకే ఈ సారి తాము వైసీపీకి ఓటేయమని, ఎంపీగా బరిలో ఉన్న కొత్తపల్లి గీతకే మద్దతు పలుకుతామని వారంతా ఘంటాపథంగా చెబుతున్నారు. కేంద్రంలో ఆమెకున్న పలుకుబడితో కనీసం సెంట్రల్ పథకాలైనా అమల్యేలా చూస్తారని వారి నమ్మకం కావచ్చు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే డబుల్ ఇంజిన్ సర్కార్ సాయంతో నిధుల్ని రాబెడతారనే భావన కావచ్చు. వైసీపీ హయాంలో తామెంత గా నష్టపోయింది.. ఇప్పుడు తమింటికి ఓట్లకోసం వస్తున్న ప్రజాప్రతినిధులకు చెబుతున్నారు.

### సీట్లేవి మామా?..

ఏపీలో ఒకేసారి 14వైద్య కళాశాలలు ఏర్పాటు చేయిస్తున్నామంటూ వైసీపీ నేతలు గొప్పలు చెప్పుకొంటున్నారు. ఇప్పటికీ అవి అందుబాట్లోకి రాలేదు. ఆ విషయం పక్కన పెడితే ఆ కళాశాలల్లో కేవలం 50 శాతం సీట్లే విద్యార్థులకు. మిగతా 50శాతం సీట్లు అమ్ముకుంటారు. ఎస్టీలు సీట్లు కొనుక్కునే స్తోమత ఉంటుందా అనేది ప్రభుత్వాలకు తెలియదా.. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మందికి ఉచితంగా ఇళ్లు ఇచ్చామని చెబుతున్న వైసీపీ నేతలు ఏపీలో ఎక్కడైనా ఒక్కచోటైనా పేద ఎస్టీలకు స్థలాలిచ్చారో చెప్పాలంటూ బదులుగా ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రైవేట్‌గా పీజీలు చేస్తే సర్కారే ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. ఆ పథకానికి తూట్లు పొడిచేశారు. ఆర్థికంగా స్తోమత లేని ఎస్టీ విద్యార్థులపై చదువులకు అవకాశం లేకుండా పోయింది. ఏడు నియోజకవర్గాల్లో ఇలాంటి విద్యార్థుల లెక్కలు అడిగితే సమాధానం చెప్పే అధికారే లేరంటే నమ్మండి. మాకేమీ తెలియదంటూ తప్పించుకుంటున్నారని సాక్ష్యాత్తూ బాధిత విద్యార్థులే చెబుతున్నారు.

### హాస్టళ్లకు సున్నాలే లేవు..

గిరిజన విద్యార్థుల హాస్టళ్ల పరిస్థితి చెప్పనలవి కాదు. వసతి గృహాలకు కనీసం సున్నాలు కూడా వేయడం లేదు. కనీస సౌకర్యాలు ఇక్కడ మృగ్యమే. కొన్ని చోట్ల విద్యార్థులకు తలకు రాసేందుకు కొబ్బరి నూనెకు డబ్బులు కూడా ఇవ్వడం లేదు. నాడు-నేడు పనులంటూ హడావుడి చేసినా అది కొన్నిచోట్లకే పరిమితమైంది. విద్యా సంవత్సరం ఆఖరులో పనులు చేపట్టి స్కూళ్లు, కళాశాలలు తెరిచే సమయానికి పనులు పూర్తవ్వాలన్నది లక్ష్యం కాగా అసలు పనులే మొదలెట్టని గృహాలెన్నో ఆయా నియోజకవర్గాల్లో ఉన్నాయి. అదే విధంగా సివిల్స్‌కు ప్రిపేరయ్యే వారికి రూ.30వేల నుంచి రూ.1.2లక్షల వరకు గతంలో నిధుల సాయం చేసేవారు. పుస్తకాల కొనుగోలు కోసం మరికొంత సాయం చేసేవారు. ఇప్పుడీ పథకం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మరో బాధాకరమైన విషయం ఏంటంటే గత ఐదేళ్లలో స్టడీ సర్కిళ్లనూ నిర్వీర్యం చేసేశారు. విదేశీ విద్యకు వెళ్లే వారికి కొర్రీలు పెడుతున్నారు. ఇన్నేళ్లలో ఎంతమందికి లబ్ధి చేకూర్చారంటే లెక్కలు చెప్పలేని పరిస్థితి.

### కేంద్ర నిధులేమవుతున్నాయి?..

పేద గిరిజన విద్యార్థుల సంక్షేమం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజనాభివృద్ధి పథకం పేరిట అన్ని రాష్ట్రాలకు నిధులిస్తోంది. అయితే ఏపీ విషయంలో మాత్రం ఆ నిధులన్నీ ఇతర సంక్షేమ పథకాలకు తరలిపోయాయి. అణగారిన వర్గాలకు స్వయం ఉపాధి పథకాల ఊసే లేదు. కొండ శిఖర గ్రామాల్లోని సాగు కోసం కనీసం సెంటు భూమైనా ఇవ్వలేకపోయింది ప్రభుత్వం. అంతేకాకుండా బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల పరిస్థితేంటో ఈ రాష్ట్రంలో అందరికీ తెలిసిందే. అంబేద్కర్ స్టడీ సర్కిళ్లనూ నిర్వీర్యం చేసేశారనే ఆరోపణలకు ఎవరు సమాధానం చెబుతారు. అందుకే ఇప్పుడంతా చెబుతున్నారు..మా గీతమ్మకే మా ఓటు అని. అరకు కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత కచ్చితంగా గెలిచి తీరుతారని, ఆమె తన సొంత నిధులతో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గిరిజనులు గుర్తు చేస్తున్నారు. రెండోసారి కూడా ఆమె ఎంపీగా వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఆశగా చూస్తున్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి విప్లవాన్ని సృష్టించాను

### పాయకరావుపేట ఎన్నికల సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి -భూములు ఇచ్చేవాడే తప్ప లాక్కునేవాడు కాడు జగన్ -చంద్రబాబును నమ్మవద్దు : వైఎస్ జగన్

నక్కపల్లి/పాయకరావుపేట, మే 1, ప్రభాతవార్త





రాష్ట్రంలో 59 నెలల కాలంలో అభివృద్ధి విప్లవాన్ని సృష్టించామని ఇది భారతదేశంలోనే ఏ ఒక రాష్ట్రంలో జరగలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం పాయకరావుపేటలో జరిగిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. పాయకరావుపేటలో జరిగే సిద్ధం సభకు బొబ్బిలి నుంచి నేరుగా ప్రత్యేక హెలికాప్టర్లో మంగళవారం వద్ద ఏర్పాటుచేసిన ప్రదేశానికి చేరుకున్న ఆయనకు ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావు పేట అసెంబ్లీ అభ్యర్థి కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ రాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ జిల్లా నాయకులు దగ్గుపల్లి సాయి, ధరిశెట్టి బాబురావు, లంకా సూరిబాబు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. హెలికాప్టర్ దిగిన మంగవరం వద్ద ఉన్న లేఔట్ నుంచి ప్రత్యేక ప్రచార వాహనంలో మంగవరం సెంటర్ వద్ద ఉన్న పార్కు వద్దకు ఆయన చేరుకున్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడారు కురుక్షేత్ర యుద్ధం జరుగుతుందని పేదలకు చంద్రబాబు మోసా లకు జరిగే యుద్ధమని అన్నారు. పథకాల కొనసాగింపు ఇంటింటా అభివృద్ధి జగన్ లక్ష్యమని అది జరగాలంటే జగనన్నకు ఓటు వేయాలని చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలు ముగింపు తప్ప అభివృద్ధి ఉండదని జగన్ అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే కొండ సిలువ నోట్లో తలపెట్టినట్లేనని విలువలకు విశ్వసనీయతకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మనం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు చంద్రబాబుకు కోపం వస్తుందని పిచ్చివాడిలా వ్యవహరిస్తున్నారని ఇది మీరందరూ ఆలోచన చేయాలని గతంలో ఎన్నడు జరిగిన అభివృద్ధి 59 నెలల పాటు చేయగలగామంటే మీ అందరి ఆశీస్సులతోనే చేయగలిగామని అన్నారు. అవ్వతాతలకు 3000 పెంచిన కాకుండా నాడు నేడు విద్యా కానుక పాఠశాల అభివృద్ధి బైజుస్ కార్యక్రమాలు ఇలా చెప్పుకొని పోతే ఊహించిన అభివృద్ధి చేపట్టి ఒక విప్లవాన్ని సృష్టించానని అందుకు ప్రధాన కారణం మీ అందరి ఆశీస్సులు అని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇదంతా ఏ విధంగా జరిగిందనేది ఆలోచన దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆలోచన చేసి అది ఒక జగన్మోహన్ రెడ్డికి సాధ్యం అనేది తెలుసుకోవాలని చంద్రబాబు పచ్చి అబద్దాలతో పచ్చి మాసాలతో 2014లో మోసం చేశాడు మళ్లీ మోసం చేసేందుకు ముందుకు వస్తున్నారని ఇది మీరు గమనించి సహకరించాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో ఊహించిన విధంగా పేదలకు 35 లక్షల ఇండ్ల పట్టాలను శాశ్వతంగా ఇవ్వడం జరిగిందని అందులో 25 లక్షలు ఇల్లులు కట్టడం జరిగిందని ఇది ఒక చరిత్ర అన్నారు. మహిళలకు పెద్దపేట వేసామని 50% రిజర్వేషన్‌తో అన్ని విభాగాల్లో గౌరవం వచ్చేటట్లు కృషి చేశామని రక్షణ బాధ్యత ప్రభుత్వం తీసుకుందని జగన్మోహన్ రెడ్డి అన్నారు. రైతులకు ఊహించిన విధంగా ఎటువంటి లంచాలకు తావు లేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా ఆర్బికే సెంటర్లు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన ఎరువులను అందించడం జరిగిందని అన్నారు. ఇదే కాకుండా 25 లక్షలు ఆరోగ్య పరీక్షలకు కేటాయించడం జరిగిందంటే ఇది చరిత్ర ఇది ఏ ఒక్కరు కూడా ఊహించనిదని జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. ఈ విధంగా నవరత్నాల ద్వారా అన్ని వర్గాలని ఆదుకోవడం జరిగిందని రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందంటే ఆ కేటాయించిన సొమ్ము మీ ఖాతాల్లోకి ఎవరు మధ్యవర్తులు లేకుండా నేరుగా 150 సార్లు బటన్ నొక్కడం ద్వారా ఖాతాల్లోకి చేరిందని అదే మీ జగనన్న ఉన్న దీక్షని అన్నారు. ఈ రాష్ట్రంలో 14 సం.లు ముఖ్యమంత్రిగా చేశాను అని, చెప్పుకునే చంద్రబాబు నాయుడు మోసాలతో మీ ముందుకు వస్తున్నారని, ఒక పేదవాడు కూడా తను న్యాయం చేశాడంటే ఎక్కడా కనిపించదని అన్నారు పథకం కూడా కనిపించదని అది లెక్కల్లోకి వెళితే అబద్ధాలు మాసాలు కనబడతాయని అన్నారు. అదే బాటలో బిజెపి కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఇది ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని ఆ విశ్వాసం తనకుందని అన్నారు. పింఛన్లు సొమ్ము విషయంలో కూడా నిమ్మగడ్డ రమేష్ ను అడ్డుపెట్టుకొని నాటకాలు ఆడి అది నేనే ఇబ్బంది పెడుతున్నట్లు చంద్రబాబు మాట్లాడారంటే ఎంత దిగజారుడు పాల్పడ్డారు అర్థం అవుతుందని అన్నారు. ప్రపంచ చరిత్రలో ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేసే వ్యక్తి ఉండాలని విమర్శించారు. చంద్రబాబుకు ల్యాండ్ టైటింగ్ యాడ్‌కి అర్థమే తెలియదని అర్థం తెలియక ఏదో పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని, జగన్ భూములు ఇచ్చే వాడే తప్ప లాక్కొని వాడు ఏమాత్రం కాదని అన్నారు. భూములు విషయంలో ఉన్న అనేకమైన ఇబ్బందులు ఈ ల్యాండ్ టైటిలింగ్ యాడ్ ద్వారా సమగ్ర సర్వే చేయించి పూర్తి హక్కులు కల్పించే బాధ్యత జగన్ ప్రభుత్వం తీసుకునే తప్ప దీన్ని రాజకీయం చేశారని అన్నారు. 2014 సంవత్సరంలో మోసాలతో కూడుకున్న ఒక కరపత్రాన్ని చంద్రబాబు ప్రజల్లోకి తీసుకొచ్చారని ,అందులో ఏది సాధించారు మీరే చెప్పాలని, దీన్నిబట్టి చంద్రబాబు ఎంత నిజాయితీగల వ్యక్తి ఎంత అబద్ధాలు కలిగే వ్యక్తి అనేది నిర్ణయించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని సచివాల వ్యవస్థ గాని వాలంటీర్ వ్యవస్థ గాని ఎంతో మేలు చేకూర్చిందని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అసెంబ్లీ అభ్యర్థిగా మంచి వ్యక్తి మీకు సేవ చేసేవాడు కంబాలు జోగులనుతోపాటు అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా పోటీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి ఓటు వేసి గెలిపించాలని జగన్మోహన్ రెడ్డి హాజరైన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు 25 ఎంపీ స్థానాలు మనం గెలుచుకోబోతున్నామని, ఇది నగ్న సత్యం అని ఎవరు ఎన్ని మోసాలు చేసినా జరిగి తీరుతుందని జగన్ జోస్యం చెప్పారు.



## మాజీ మంత్రి అయ్యన్న వస్తున్న మీ కోసం పాదయాత్ర ప్రారంభం

నర్సీపట్నం, మే 1, ప్రభాతవార్త



మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేపట్టిన వస్తున్న మీ కోసం మహా పాదయాత్ర బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. నర్సీపట్నం మున్సిపాలిటీలోని పీనారిపాలెం నుంచి ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. అక్కడ నుంచి కళాసీ కాలనీ, వికాస్ భవన్, బీసీ కాలనీ మీదుగా పాదయాత్ర కొనసాగింది. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, దౌర్జన్యం చేయడం తప్పా అభివృద్ధిపై కనీసం దృష్టిసారించలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామలను తుంగలో తొక్కారన్నారు. మద్యపాన నిషేదం అని చెప్పి సొంతంగా మద్యం అమ్ముకునే దుస్థితి తెచ్చారన్నారు. ఐదేళ్ల కాలంలో టిడ్కో ఇళ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో కనీసం గుంతలు పూడ్చలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. మళ్లీ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉపాధి కల్పన కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## వైసీపీ కొత్త మేనిఫెస్టో గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో మేలు

### చింతపల్లి వారపు సంతలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు -ర్యాలీలో భారీగా తరలివచ్చి విజయవంతం వైసీపీ శ్రేణులు

పాడేరు, మే1, ప్రభాతవార్త






పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రం వారపు సంతలో పాడేరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ర్యాలీ నీ ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఉండి మన గిరిజన ప్రాంతా ప్రజలకు అండదండగా ఉండి గిరిజన ప్రజల పక్షపాతిగా ఉంటూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్ర ప్రజలకు అలాగే మన గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేసిన ఘనత మన జగనన్న, భీమన గిరిజన ప్రాంత మారుమూల ప్రాంతాల గతంలో ఎన్నో అవస్థలు పడుతూ ఎన్నో మరణాలు సంభవించాయి కానీ మన జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత కరోనా కష్టకాలంలో రెండు సంవత్సరాలు అండగా ఉండి తరువాత మూడు సంవత్సరాలు పూర్తిగా మారుమూల గ్రామము సైతం రహదారి సదుపాయాలు మంచినీటి సదుపాయాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసి రాష్ట్ర ప్రజలకు మన గిరిజన ప్రజలకు మేలు చేశారు. మళ్లీ కొత్త సంక్షేమ పథకాలతో మేనిఫెస్టో విడుదల చేసి ప్రజలకు మరెంతో మేలు జరిగేలా చేపట్టారు. ప్రజలారా గమనించండి ఈ ఎన్నికల్లో కూటమితో రాష్ట్ర ప్రజలకు కుట్ర పన్నడానికి గుంపులుగా వస్తున్నారు కల్లిబొల్లి మాటలు నమ్మకండి ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పి మన సంక్షేమని కాపాడుకుందాం జగనన్న చెప్పిందే చేస్తాడు మాట తప్పడు మడమ తిప్పడం ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను పార్లమెంట్ అభ్యర్థికి రెండు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ కోరబు అనుషాదేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, కార్యదర్శి వినయ్, మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, జీకే వీధి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, మండల వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జేసీబి మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## గెలుపు అవంతిది - అభివృద్ధి భీమిలిది

భీమునిపట్నం, మే1, ప్రభాతవార్త



అవంతి రాజకీయ బాట ఎప్పుడూ ప్రజా హితమే ప్రజాశ్రేయస్సే అంటూ ప్రజలు కోసం వారికి మంచి చేయడానికి అహర్నిశలు శ్రమిస్తామనే లక్ష్యంతో 38వరోజు కూడా గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో అవంతి దూసుకుపోతున్నారు. భీమిలిలో ఎవరు పోటీ చేసినా ప్రత్యర్థి ఎవరైనా సరే మేమంతా ఓటు వేసేది ఫ్యాన్ గుర్తుపై గెలిపించేది నిరంతర ప్రజా సేవకుడైన అవంతినే అంటూ తమ మనసులో ఉన్న మాటను సంతోషంతో 6వ వార్డు ప్రాంత వాసులు బయటపెట్టారు. 38వ రోజు ఎన్నికలు ప్రచారంలో భాగంగా భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ప్రియాంక, శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులుగా వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం 6వ వార్డు ఘనంగా నిర్వహించడం జరిగింది. 38వ ప్రచార కార్యక్రమంకి విచ్చేసిన అవంతికి 6వ వార్డు నాయకులు భారీ బైక్ ర్యాలీతో, డీజే మోతలతో, సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో జై జగన్ జై అవంతి నినాదాలతో ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది. ఈ 5ఏళ్ళులో వైసిపి ప్రభుత్వంలో జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలుపమని ప్రజలను అవంతి అడగగా ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషంతో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భీమిలి ఎమ్మెల్యేగా మిమ్మల్ని అఖండ మెజారిటీతో గెలిపించకుంటామని జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగన న్నే రావాలి భీమిలిలో మీరే కావాలి అప్పుడే మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా 6వ వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో ఏ పథకం కావాలన్నా కాళ్ళు అరిగేలా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితి మార్చి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా పైసా లంచం లేకుండా వివక్ష చూపకుండా మీ గడప దగ్గరకు ప్రతీ పథకం వాలంటీర్లు ద్వారా అందించిన సంక్షేమ పాలన మీకు మళ్ళీ కావాలి అంటే రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతిని విశాఖ ఎంపీగా బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని ఓటును అర్థించారు. కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న పాలన జనరంజకంగా ఉందని ఆయన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని దానికి ప్రధాన కారణం మేనిఫెస్టో హామీల్లో 99.5 శాతం అమలు చేసి నిబద్ధత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, అందించే ఆ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి స్థాయిలో అందించడం ఆయన ధ్యేయం అని, ఆయన ఈ నాలుగున్నర ఏళ్ళలో 99.5 శాతం అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించిన జగనన్నకు సంతృప్తి లేదు ఇంకా పథకం అందని ఒక్కరైనా ఉన్నారేమో అనే ఆలోచనతో జగనన్న సురక్ష – జగనన్న ఎందుకు కావాలి – జగనన్నే భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడప గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలు తెలుసు కుని తక్షణ పరిష్కారం చేయడం జరిగిందని, జగనన్న పాలనలో డిబిటీ నాన్ డిబిటీ రూపంలో పేదలకు రూ.5 కోట్ల 80 లక్షల కోట్ల మెర పాలనను వికేంద్రీకరణ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలన్నీ అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి విప్లవాత్మక సంస్కరణలతో ప్రగతి పథంలో ప్రతీ గ్రామంలో వార్డులలో సుపరిపాలనతో అగ్రభాగాన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టిన గొప్ప నాయకులు జగనన్న అని, ఆయన పాలన కోసం మనం చెప్పుకోవడం విదితమే అయిన ఆయన పాలనను పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరిం చేలా చేశారని, దేశ ప్రధాని మంత్రి మోదీ సైతం మెచ్చుకోవడం జరిగింది అని,ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్నకు ఉందని, తండ్రి సంపాదించిన ఆస్తులకు వారసులు ఉన్న ఈరోజుల్లో తండ్రి ప్రజా పాలన ఆశయాలకు అనుగుణంగా సేవా వారసత్వం పునతిపుచ్చుకున్న గొప్ప నాయకుడు జగనన్న అని, కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అందించారని, మహిళలు సాధకారికతతో మహిళలే మహరాణులని చేసిన ఘనత ఒక్క జగనన్నదే అని, ఆయన మహిళా పక్షపాతి కనుక వైసిపి ప్రభుత్వంలో అన్నింటా మహిళలకు పెద్దపీట వేశారని, రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడి ఫ్లాన్ గుర్తుపై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో నన్ను ఎమ్మెల్యే గా గెలిపించాలని, మరో ఓటు మన విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక, భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు శ్రావణ్ కుమార్, 6వ వార్డు వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## యువత మేలుకో నీ భవిష్యత్ చూసుకో : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

యలమంచిలి, మే1 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం అచ్చుతా పురం విచ్చేశారు. బ్రాండిక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఆయనకు యలమంచిలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సుం దరపు విజయ్ కుమార్ సాదరంగా స్వాగతం పలికారు. ఆయన సోదరుడు సుందరపు వెంకట సతీష్ కుమార్, జనసేన పార్టీ స్థానిక నేత లాలం చందు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్కు సుందరపు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఇక్కడి బ్రాండిక్స్ సంస్థ సుమారు 22 వేల మందికి ఉపాధి అందించిందంటూ సుందరపు.. వపను వివరించారు. అదే సమయంలో ఏడో తరగతి చదువకుంటే చాలు అంతర్జాతీయ పరిశ్రమల్లో సైతం ఉద్యోగాలిప్పిస్తామంటూ వారిద్దరి మధ్య కాసేపు చర్చ జరిగింది. అనంతరం సభా ప్రాంగణానికి వచ్చి ప్రజల్ని ఉద్దేశించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ యువత మేలుకో నీ భవిష్యత్ చూసుకో పరిశ్రమలో ఉన్న తానేకులకి ఉపాధి లేకపోవడం చాలా దారుణమని, వచ్చే ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలోనూ స్థానికులకు ఉపాధి కల్పించిన తర్వాతే ఇతరులకు ఉపాధి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఒక ఛాన్స్ ఇవ్వమని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ భూములు అమ్మేసి ఇప్పుడు మీ భూమి మీద కన్నేసాడని, మళ్లీ కానీ జగన్ మోహన్ రెడ్డిని గెలిపిస్తే మీరు ఉండడానికి ఇల్లు కూడా ఉండదని తెలిపారు. అలాగే సుందర విజయకుమార్‌కి, సీఎం రమేష్‌కి ఓటు వేసి గెలిపించండి అని నేను అడగను, మీకు అభివృద్ధి, సంక్షేమం కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. దశాబ్ద కాలర్ నుండి ఒక ఎమ్మెల్యే లేకుండా నేను మీ మనిషిని అన్ని విధాలుగా మీకు అండగా ఉంటున్నానని నన్ను నమ్మి మీరు ఓటేసి గెలిపిస్తే మంచి సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేస్తానని, లేదు జగనే కావాలనుకుంటే మీ భవిష్యత్తు, మీ పిల్లలు భవిష్యత్తు నాశనం చేసుకున్న వాళ్ళు అవుతారని తెలిపారు. యలమంచిలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, సుందరపు వెంకట సతీష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, బిజెపి నాయకులు రాజాన సత్యనారాయణ, కూటమి నాలుగు మండలాల పార్టీ నాయకులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలు నమోదు ప్రజలు అప్రమత్తం ఉండాలి

### ఏజెన్సీలో అత్యధికంగా 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హెచ్చరిక

పాడేరు,మే1,ప్రభాతవార్త



ఏజెన్సీలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయని పేర్కొన్నారు. ఎండ తీవ్రత, వడగాలు వీస్తున్నాయని ఇళ్లలో నుండి ఎవరూ బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర సమయంలో బయటకు వెళితే గొడుగు, మంచి నీళ్లను వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు బయట తిరగ కూడదన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఎండలను దృష్టిలో పెట్టుకుని అటవీ ఉత్పత్తులు సేకరణకు అడవులకు వెళ్లి వద్దని సూచించారు. ఎండ తీవ్రతకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెల్లటి పలుచటి కాటన్ వస్త్రాలు ధరించాలని నెత్తికి టోపి లేదా రుమాలు కట్టుకోవాలని ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని, ఓ ఆర్ ఎస్ని తాగాలని వడదెబ్బ తగిలిన వారి శరీరాన్ని తడిగుడ్డతో తుడవాలి, సీతల వాతా వరణంలో ఉంచాలి. వెంటనే దగ్గరలోని పి.హెచ్.సి తరలించాలి. వేసవిలో మంచి నీరు ఎక్కువగా తాగాలి. ఇంటి నుండి బయటకు వెళ్లే టప్పుడు ఒక గ్లాసు మంచి నీళ్లు తాగాలి. ఎండలో బయట నుండి వచ్చిన వెంటనే తీపి పదార్థములు తినకూడదు. శీతల పానీయాలు, మంచు ముక్కలు తింటే గొంతు సమస్యలు వస్తాయి. బయట నుండి ఇంటికి వచ్చిన వెంటనే నిమ్మరసం తాగాలి. వడదెబ్బ తగిలితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్యుడిని సంప్రదించాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించి వేసవి ఉష్ణోగ్రతల నుండి రక్షణ పొందాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూచించారు.

## అరకు వ్యాలీ నియోజకవర్గంనకు ర్యాండ్ మైజేషన్ చేసి 398 ఈవిఎంల కేటాయింపు

పాడేరు, మే1,ప్రభాతవార్త



ఈ నెల 29న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తికా వడంతో అరకు నియోజకవర్గ బరిలో 17 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అధికారులు అంచనా వేశారు. ఇటివల మొదటి ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ప్రతి పోలింగ్ స్టేషనుకు ఒక బ్యాలెట్ యూనిట్ అవసరమని తొలుత భావించినప్పటికీ ప్రస్తుతము రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అధికారులు నిర్ణయించారు. అదనంగా కావలసిన బ్యాలెట్ యూని ట్లను బుధవా రం డిగ్రీ కళాశాలలోని ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లో జిల్లా కలెక్టర్ ఎం.విజయ్ సునీత పర్యవేక్షణలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి చేసి 398 యూనిట్లను అరకులో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం తాత్కాలిక .స్ట్రాంగ్ రూమ్‌కు తరలిచడం జరిగింది. జిల్లా కలెక్టరుతో పాటు డిఆర్ఓ బి.పద్మావతి, ఈవిఎంల నోడల్ అధికారి గణేష్ కుమార్, అరకు నియోజక వర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి బెదిరింపులకు భయపడకండి

**వ్యాపారస్తులు, ఉద్యోగులు, ఆర్‌పీ లకు హెచ్చరించినట్లు పత్రికల్లో చదివా - వైసీపీ అండగా నిలుస్తుంది - ఓటమి భయంతో దిగజారుడు రాజకీయాలు - పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి**

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



కూటమి అభ్యర్థి గణబాబు బెదిరింపులకు ఎవరూభయపడవద్దని అందరికీ వైసీపీ అండగా ఉంటుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ భరోసా ఇచ్చారు. వ్యాపా రసంస్థలు, వ్యాపస్తులు, ఉద్యోగులు, ఆర్ పీలను లొగద దీసుకునేందుకు బెది రింపులకు పాల్పడుతున్నట్లు పలు పత్రి కల్లో చదివానని అన్నారు. ఓటమి భయ ంతోనే ఇలాంటి ఆరాచక రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదరింపులకు బెదరవద్దని తాము అండగా ఉంటామని తెలిపారు. 91వ వార్డు రామ కృష్ణనగర్ లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు వార్డు కార్పొరేటర్ కుంచె జ్యోత్స్న వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన ఇంటింట ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీకి మద్దతు తెలిపినందుకు ఉద్యోగస్తుల్ని కాంట్రాక్టర్‌లని స్దానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు బెదిరించడం దారుణమని అప్రజాస్వా మ్యమని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. గత పదేళ్లలో గణబాబు చేసిందేమీ లేదని ప్రజలు విసిగిపోయినా 265కోట్లోతో అబివృద్ది పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే బడుగు బలహీన వర్గాలకు అర్ధికంగా ఆదుకునే కార్యక్రమాలు చేసినట్టు వివరించారు. వైసీపీకి ప్రజా మద్దతు మెండుగా ఉందని పశ్చిమలో వైసీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో పలవురు వైసీపీనేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు ప్రత్యేక స్థల ఏర్పాటుకు కృషి:కెకెరాజు

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



చిరువ్యాపారస్తులకోసం ఇన్ ఆర్బెట్ మాల్ సమీపంలో ఒక ప్రత్యేక స్థలం కేటాయించి మీ వ్యాపారాలు అభివృద్ధికి మరింతతో డ్పాటు ఇస్తానని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకెరాజు అన్నారు. ఈ మేరకు జివిఎంసి 45వ వార్డు పరిధి తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డు వద్దనున్న వార్డు ఎన్నికల కార్యాలయంలో 45వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపాహానోక్ ఆధ్వర్యంలో వెజిట బుల్ మార్కెట్ సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయసమావేశంలో కెకెరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల పక్షపాతి అన్నారు. పేదలకు అన్ని విధాలుగా చేయూతనిచ్చే విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేసారు. ఆయా సంక్షేమ పథకాల్పుతి పేదవాడి ముంగిట చేరే విధంగా సచివాలయ వ్యవస్థను స్థాపించి చరిత్రసృష్టించారనీ అన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించే విధంగా ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తిచేసారు. ఈ సమావేశం అనంతరం పలువురు చిరువర్తక సంఘం నాయకలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కెకెరాజు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో దుర్గావెజిటబుల్ మార్కెట్ సంఘం అధ్యక్షుడు వెంకటసత్యనారాయణ, కార్యదర్శి రమణమ్మ, ఇతర సభ్యులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీల కులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, 45వ వార్డు అధ్యక్షుడు పైడిరమణ, పార్టీ శ్రేణులు, సీనియర్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పార్టీలకే మాదిగల మద్దతు

## మాదిగ కుల సంఘాల ఐక్యకూటమి వెల్లడి

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త




టీడీపీ, బీజేసీ, జనసేన పార్టీల కూటమికి మాదిగ ఉపకులాల తరఫున మద్దతు ఇస్తున్నా మని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) జాతీయ అద్యక్షుడు ఆరే జే ప్రకాష్ మాదిగ తెలిపారు. ఈమేరకు మాదిగ కుల సంఘాల ఐక్యకూటమి జాతీయ, రాష్ట్ర నాయ కులు ఆధ్వర్యంలో బుధవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీలోని 35సంఘాల సమన్వయంతో రాష్ట్ర పర్యటనలో వున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ అభివృద్ధిలో విఫలం ఆయ్యి మూడు కార్పొరేషన్ల నిర్వీర్యం చేసిందని విమర్శించారు. సబ్‌ప్లాన్ నిధుల్లో 25వేలకోట్లు వేరే పథకలకు మళ్లింపు చేశారని మండిపడ్డారు. ఎస్సీల పట్ల వేధింపులు అత్యాచారాలు జరుగుతున్నాయని డాక్టర్‌సుధాకర్, దళిత యువకుడి హత్య వైసీపీ సర్కార్ పాలనకు నిదర్శనం అని స్పష్టంచేశారు. జై మాదిగ సేవా సంఘం అధ్యక్షుడు పొన్నెగంటిబెంజిమన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మాదిగలంతా కూటమి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 27ఎస్సీ పథకాలురద్దు చేశారని తెలిపారు. మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెగంటి రమేష్ మాట్లాడుతూ మాదిగలమద్దతు టీడీపీకే అన్నారు ఎస్సీ వర్గీకరణ టీడీపీ తోనే సాధ్యం అని చెప్పారు. వైసీపీకి పదిమందికి మాత్రమే టిక్కెట్లు ఇచ్చారని విమర్శించారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ ఉభయ రాష్ట్రాల సమన్వయకర్త పేరేపోగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరిలోవలో వైకాపా నుండి టీడీపీలోకి చేరికలు

ఆరిలోవ, మే 1, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవ వెర్నిదుర్గానగర్‌లో ప్రసంగి వాసు ఆధ్వర్యంలో 200 మంది వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం కూటమి అధ్యర్థి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో పాటు అక్కరమాని వెంకటరావు కలిసి వారిని అభినందించి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపా నుండి సీనియర్ నాయకులు బాలరాజు, శ్రీదేవి, మొగ్గ మహేశ్వరి, నంసింహామూర్తి, కొండబాబుతో పాటు సుమారు వివిధ సంఘాల నాయకులు తెదేపా కండువ ధరించారు. ఈ సందర్భంగా వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ పార్టీ కండువా వేసుకున్న సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్నది రామరాజ్యమని, అద్భుతమైన మేనిఫెస్టో తయారు చేసి ప్రజల అవసరాలు తీర్చేందుకు కూటమి పార్టీలు సిద్ధంగా ఉన్నాయని, ప్రజల విజ్ఞతతో ఓటు వేసి సైకో జగన్ పాలనను తరిమి కొట్టాలని, బిజెపి, జనసేన టీడీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.

# వైసీపీ విజయానికి కృషి చేయ్యండి

**జెండా పాతెద్దాం - 12రోజులే కీలకం - పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి**

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త




ఈనెల 13న జరగనున్న ఎన్నికలకు వైసీపీ క్యాడర్ అంతా సిద్ధంగా ఉండాలని వైసీపీవిజయానికి పరీక్ష సమయమని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌కుమార్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పటిష్ట ప్రణాళికతో పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయమని పిలుపునిచ్చారు. కరాసలోగల శ్రీదుర్గా వేమన భవనంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ వార్డు అధ్యక్షులు జియ్యాని మారుతి ఆద్వర్యంలో 52వ వార్డు క్యాడర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు సార్వత్రిక ఎన్నికలకు కేవలం 12రోజులు మాత్రమే ఉందని ప్రతి నిమిషం విలువైనదని గ్రహించి ప్రణాళిక బద్ధంగా పనిచేయ్యాలని సూచించారు. 2024ఎన్నికలకు సంబందించి మేనిఫెస్టో అంశాలను ప్రజలకు తెలియజేస్తూ వారి ఓటు వేసీపీకి వేసేవిధంగా చూడాలిని కోరారు. 2019ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన విషయాన్ని గుర్తుచేయ్యాలని కష్టపడే వారందరినీ పార్టీ గుర్తిస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రహమాన్ సహ పరిశీలకులు పేడాడ రమణికుమారి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అల్ఫా కృష్ణ రాష్ట్ర పార్లమెంట్ సిటీ నాయకులు, బిసి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు బూత్ కన్వీనర్లు గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో విస్తృత ప్రచారాలు

## మద్దతుగా పశ్చిమ నియోజకవర్గం పరిశీలకలు పేడాడ

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



జివిఎంసి కో ఆప్షన్ సభ్యులుబెహరాభాష్కరరావు ఆధ్వర్యంలో వైసిపి విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి, పేడాడరమణికుమారి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 92వ వార్డు పరిధి లో పద్మనాభంకాలనీ వుడాకాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ప్రజలతో కొంతసేపు ముచ్చటించి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. విశాఖ ఎంపి అభ్యర్థి డా.బొత్స ఝాన్సీలక్ష్మికి, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్య క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడరమణికుమారి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 92 వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామినాయుడు, 91వ వార్డు అధ్యక్షులు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్రపార్లమెంట్ సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఇచ్చిన హామీల మాటేంటని టిడిపిని నిలదీయండి

**ప్రజల బాగోగులు కాదు....కర్చీనే టీడీపీ వాళ్లకు ముఖ్యం - విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఫైర్**

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



పేదల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తూ చెప్పిందే చేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉత్తరాంధ్ర ప్రజలపై ఉందని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. అర్హతలుంటే చాలు కులం మతం, పార్టీ అన్న అంశాలను చూడకుండా గడప ముగింటకే అన్ని పథకాలను అందిస్తున్న వైయసాఆర్‌సి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని ఆమె వివరించారు. శృంగవరపు కోట అసెంబ్లీ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం నాడు కొత్త వలసలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో రెండు సార్లు ఎంపీగా గెలిచిన తాను విశాఖ అభివృద్ధికి దోహదపడే అనేక అంశాలపై పార్లమెంట్ లేవనెత్తానని ఇప్పుడు ఇదే ప్రాంతానికి ఎంపిగా ఎన్ను కుంటే సమస్యల పరిష్కారంతోపాటు కేంద్ర నుంచిరావాల్సిన పథకాలన్నిటిని రాబట్టి విశాఖ సర్వతోముఖా భివృద్ధికి తద్వారా ఉత్తరాంధ్ర వికాసానికి కట్టుబడి ఉంటానని భరోసా ఇచ్చారు. ఇంతకాలం తన మెట్టినిల్లైన విజయనగరం నుంచి ప్రజా సేవ చేశానని ఇప్పుడు పుట్టినిలైన విశాఖు సేవ చేసే అవకాశం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కల్పించారని అన్నారు. ఆడపడుచుగా తనను ఆదరించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పేదవాడికి పెత్తందారుకు మధ్య జరుగుతున్న పోరులో పేదల పక్షాన నిలిచిన జగన్‌కు అండగా ఉండాలని కోరారు కొత్త వలస గ్రామ అభివృద్ధికి రైల్వే లైన్ రోడ్ల నిర్మాణం తదితర వారి నిమిత్తం గతంలో తాను చేసిన కృషిని ఝాన్సీ వివరించారు. గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలుచేయలేదో చెప్పాలని తెలుగుదేశం పార్టీ వారిని నిలదీయాలని పిలుపు నిచ్చారు. గతంలోమోసం చేసిన ఇప్పుడు కొత్తవాటితో ఎందుక వస్తున్నారని ప్రశ్నించాలన్నారు. ఎన్నికలనగానే ఏవో కట్టుకథలు చెపుతూ మనముందుకు వచ్చి ఎన్నికలవ్వగానే మొహం కూడా చూడని విపక్షాలను విశ్వసించ వద్దని ఆమె అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి గెలిపించుకుంటే విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందనని లక్ష కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన విజన్ విశాఖ ప్రాజెక్టుతో రోడ్డు పోర్టులు ఫైఓవర్లు తదితర మౌలిక వసతలు ఏర్పాడి విశాఖలో అనేక కొత్త సంస్థలు వస్తాయని అది ఈ ప్రాంత వాసుల ఉద్యోగ ఉపాధి అవకాశాల గణనీయంగా పెంచేందుకు దోహదం చేస్తుందని ఇటువంటిమంచి అవకాశాన్ని ఉత్తరాంధ్ర ప్రజలందరూ అందిపుచ్చుకోవాల్సిన ఆవాశ్యత ఉందన్నారు. ప్రతి నిత్యం ప్రజల మధ్యనే ఉంటు ఎవరు పిలిచినా పలికే కడుబండి శ్రీనివాసరావును అసెంబ్లీకి లోకసభకు తనను గెలిపించి పంపించాలని ఝాన్సీ కోరారు ఈకార్యక్రమంలో ఎస్ కోట పరిశీలకులు తైనా విజయ్‌కమార్ డీసీసీబీ చైర్మన్ వచలపుచిన రామునాయుడు వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, జడ్పీటీసీ చెక్కల శ్రీదేవిఎంపీపీ ఎన్ గోపెమ్మ ఎక్స్ ఎంపీపీ శివ సర్పంచ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో మేడే వేడుకల్లో పాల్గొన్న వంశీకృష్ణశ్రీనివాస్

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



మేడేను పురస్కరించుకుని బుధవారం దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ పల ప్రాంతాల్లో జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. దీనిలోభాగంగా 35వ వార్డులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎవిఎన్ కళాశాల వద్ద భవన నిర్మాణ కార్మికులతో మేడే వేడుకల్లో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన మజ్జిక పంపిణిని చేసారు. కార్మికుల శ్రమను గౌరవించి, వారి శ్రమను గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విచ్చేసిన కార్మిక సోదరులకు మేడు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎవిఎన్ కాలేజీ వద్ద కోరుకొండప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడు వేడుకలో పాల్గొని మజ్జిగ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఆరోగ్యంగా సంపదలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కార్మికులతోకలిసి ఫోటో తీసుకున్నారు. కార్మిక నాయకులు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.


Paper Publication (Substituted Service)
Form No. 14 [See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhaptnam-530020

DEMAND NOTICE
(Notice under sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)
R.P.No. 540 of 2023 in OA No. 868 of 2018
Union Bank of India (e-Andhra Bank), Main Branch, Vizianagaram
versus
M/s. Suptha Mahalakshmi Steels & Others

To
(CDR 1) M/s. Suptha Mahalakshmi Steels, represented by its Proprietor Shri P.K.N.Jagannadham, S/o. Sri Suryanarayana, D.No. 9-5-53/2/1, Opposite TSR Apartments, Shivajipalem, Visakhapatnam-530017, Andhra Pradesh
Also @ M/s. Suptha Mahalakshmi Steels, represented by its Proprietor Mr. P.K.N.Jagannadham, S/o. Sri Suryanarayana, S.No. 42/1P, Beside NH-5, Near Matrix Lab Junction, Gaitula Chowdavaram Village, Poosapatirega Mandal, Vizianagaram District.
Also @ M/s. Suptha Mahalakshmi Steels, represented by its Proprietor Mr. P.K.N.Jagannadham, S/o. Sri Suryanarayana, D.No. 4-4-11/A, 3rd Street, Kotha Agraharam, Vizianagaram City and District-535002.
(CDR 2) Mrs. Palukuri Kanyakumari, W/o. Mr.P.Suryanarayana, D.No. 4-4-11/A, 3rd Street, Kotha Agraharam, Vizianagaram District-535001.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM in OA/868/2018 an amount of Rs.9,02,70,447/- ps (Rupees Nine Crore Two Lakhs Seventy Thousand Four Hundred Forty Seven Only) comprising outstanding liabilities under account No. 060913100002634 of Rs. 5,67,37,384/- together with interest 12.10% p.a. and Account No. 060930100041378 of Rs. 3,35,33,063/- together with interest @ 13.55% p.a. with monthly rests w.e.f. 26-07-2018 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing
4. You are hereby ordered to appear before the undersinged on 07-05-2024 at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay :
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date 02-04-2024.
(B.N.S.V.S.K. BANGARRAJU)
RECOVERY OFFICER



Paper Publication (Substituted Service)

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhaptnam-530020

FORM-17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P.No. 374 of 2018 in OA No. 990 of 2016
Union Bank of India, SME Branch, Visakhapatnam
Versus
M/s. Karuna Lubricants & Others

To
(CD 1) M/s. Karuna Lubricants, rep. by its Partners Velaga Karunakara Reddy, Kodiparthi Nageswara Rao situated in plot No. 186, AIE, B.C.Road, Pedagantyada, Gajuwaka, Visakhapatnam-530044.
(CD 2) Mr. Velaga karunakara Reddy, S/o. Bhaskar Reddy, D.No. 24-06-4, besides Timpany School B Gate, VUDA Colony, Gajuwaka, Visakhapatnam.
(CD 3) Mr. Kodiparthi Nageswara Rao, S/o. Prakasa Rao, D.No. 3-94,Sundernagar, Dairy Farm, Visakhapatnam-530040.

Whereas in execution of Recovery Certificate dated 29-10-2018 in OA No. 990 of 2016 for Rs. 1,40,55,532/- with fututre interest @ 12.25% p.a. with monthly rests from 11-11-2016 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.
You, the certificate debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms therof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.
SPECIFICATION OF PROPERTY : SCHEDULE : (Property in the name of 3rd defendant Kodiparthi Nageswara Prasad vide Registered Sale Deed bearing Doc. No. 3059/2001 dated 10-08-2001) All that vacant sie measuring 300 square yards bearing Plot No. 31-A, situated in survey No. 7 Part of Resapuvanipalem Village, Visakhapatnam District within the limits of GVMC Visakhapatnam Bounded by : East : Vacant Land, South : 30 Feet Road, West : Plot No. 31, North : 30 Feet Road
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 26th March 2024)
(B.N.S.V.S.K. BANGARRAJU)
RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPTNAM



Paper Publication (Substituted Service)
Form No. 14 [See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhaptnam-530020

DEMAND NOTICE
(Notice under sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)
R.P.No. 290 of 2023 in OA No. 504 of 2020
Union Bank of India (e-Andhra Bank), AU Campus Branch, Visakhapatnam
versus
M/s. Orange Media & Others

To
(CDR 1) M/s. Orange Media, represented by its Managing Partner Sri PBVSC Srinivasa Raju, Flat No. 101, Sukshetra Beach Front, Opp. Senora Beach Resorts Gate, Yendada Village, Visakhapatnam-530045.
(CDR 2) Sri Pinnamaraju BVSC Srinivasa Raju, S/o. Suryanarayana Raju, Flat No. 311, 3rd Floor, Akshaya Pebbles Bay Apartments, China Waltair, Visakhapatnam-530045.
(CDR 3) Sri Uddandam Appa Rao, S/o. U.Kondayya, D.No. 1-13,Penugollu Village, S.Rayavaram Mandal, Visakhapatnam District-531055.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM in OA/504/2020 an amount of Rs.1,17,02,768.20/- ps (Rupees One Crore Seventeen Lakhs Two Thousand Seven Hundred Sixty Eight and Paise Twenty Only) i.e., an amount of Rs.1,00,40,146.20 ps with interest @ 12.15% p.a. & Rs. 16,62,622.00 ps. with interest @ 11.25% p.a. with compound quarterly rests w.e.f. 14-09-2020 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing
4. You are hereby ordered to appear before the undersinged on 30-04-2024 at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay :
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date 19-03-2024.
(B.N.S.V.S.K. BANGARRAJU)
RECOVERY OFFICER



DECLARATION ABOUT CRIMINAL CASES

Asper the Judgement in vide W.P.No. 536/2011 of Hon'ble Suoreme Court Dt. 25-09-2018 (Public Interest and others Vs. Union of India and another)

**Name and Address of the Candidate :**
**REGAM MATYA LINGAM**
S/o Late Bojanna, R/at# 5-21, Konthili (Vill & PO), Hukumpeta (Mandal), Alluri Sita Ramaraju Dist – 531077

**Name of the Political Party :**
Yuva Jana Sramika Rythu Congress Party.

**Name of the Election :**
General Election of Legislative Assembly of Andhra Pradesh – 2024

**Name of the Constituency :**
28, Aruku Valley Assembly.

I, Regam Matya Lingam, being the candidate for the above mentioned elections declare the following details about my criminal antecedents for the public information.

(A) Pending Criminal Cases

| SL. No | Name of the Court | Case No. & Details | Status of the Case | Section of law & brief description of the case |
|---|---|---|---|---|
| 1. | N.A | Cr. No. 6/2024 Dt. 10-01-24 | Under Investigation | 341,323,506,509 r/w 34 of IPC, alleged have been abused and beat the husband of the defacto complainant during YSR Congress rally on 09-01-2024. |

(B) Details about conviction criminal cases :

| SL. No. | Name of the Court and details of order | Description of the offences and punishment | Maximum Punishment inposed |
|---|---|---|---|
| 01 | NA | NA | NA |

In the case of election to council of states or election to legislative council by MLA's, mentioned the election concerned in place of name and constituency.

REGAM MATYA LINGAM

## జగన్ ప్రభుత్వంపై సంఘటిత... అసంఘిటిత కార్మికులు ఉక్కు పాదం మోపాలి

### ఉక్కు పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం -టిడిపి విశాఖ, గాజువాక అభ్యర్థులు శ్రీ భరత్, పల్లా

గాజువాక, మే 1,ప్రభాతవార్త

జగన్ ప్రభుత్వంపై సంఘటిత...అసంఘిటిత కార్మికులు ఉక్కు పాదం మోపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి పని చేస్తామని తెదేపా,జనసేన,బీజేపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. మే డే సందర్భంగా బుధవారం గాజువాక టిడిపి కార్యాలయంలో పతాక ఆవిష్కరణ చేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులు, కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. ముందుగా శ్రీభరత్ మాట్లాడుతూ ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ గంగవరం పోర్ట్ సంఘటిత అసంఘటిత కార్మికులు కనీస వేతనాల కోసం ఆందోళన బాట పట్టాల్సిన అగత్యం వచ్చిందన్నారు. కార్మికుల హక్కుల హరిస్తూ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పాలు చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించేందుకు తాము కృషి చేస్తామన్నారు. కార్మికపక్షపాతిగా ఉన్న తెలుగుదేశం కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాసితుల త్యాగాలను మరువలేమన్నారు. నిర్వాసితుల ఉపాధి కోసం తాము కట్టుబడి ఉంటామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ భవన కార్మికుల నుంచి ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులవరకు జగన్ ప్రభుత్వం దగా చేసిందని మండి పడ్డారు. పేదల, కార్మికుల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. పేదలను ఐదేళ్లగా ఆకలి మంటలకు గురిచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, కూటమిని అఖండ విజయంతో గెలిపించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి లీడర్ విల్లా రామ్మోహన్ కుమార్, నమ్మి సింహాద్రి, లెనిన్, కోన తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో హెూరా హెూరీ పోరు : ఉప ముఖ్యమంత్రి /సీఎం రమేష్

అనకాపల్లి, మే 1, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో ఆశక్తికరమైన పోరు జరుగుతోంది. కూటమి అభ్యర్థిగా రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మధ్య నువ్వా నేనా అన్న రీతిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇద్దరూ వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ సామాజిక వర్గం ఓట్లు ఎవరు కొల్లగొడతారనే చర్చ జరుగుతోంది. అలాగే స్థానికేతర అంశం కూడా తెరపైకి వచ్చింది. కడప నుంచి ఇక్కడికి వచ్చి బరిలోకి దిగిన సీఎం రమేష్‌కు ఓటు వేస్తే ఆయన ఎక్కడుంటారో తెలియదని, స్థానికులకు అవకాశం కల్పించాలని బూడి వర్గీయులు ప్రచారం చేస్తుండగా, ఉప ముఖ్యమంత్రి అయినా జిల్లా అభివృద్ధి చేయక, కేవలం తన నియోజకవర్గానికే పరిమితం అయిన బూడికి ఓటేస్తే ఉపయోగం లేదని సీఎం రమేష్ వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. ఇద్దరూ ఇరు పార్టీలలో కీలకమైన నాయకులు కావడంతో ఆయా పార్టీ శ్రేణులు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి బూడి కంటే సీఎం రమేష్ ఆర్థికంగా బలీయంగా ఉండడంతో పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ అభ్యర్థులలో ఫుల్ జోష్ కనిపించడమే కాదు వినూత్న రీతిలో ప్రచారంతో హెూరెత్తిస్తున్నారు. వాస్తవానికి అనకాపల్లి జిల్లాలో బిజెపి అంత బలీయంగా లేదు. కనీసం ఏ ఒక్క అసెంబ్లీ సీటు గెలుచుకున్న దాఖలాలు లేవు. కానీ హెూరాహెూరీ పోరుకు కూటమి పార్టీలు ఒక కారణం అయితే ఆయన ఆర్థిక స్థితి గతులు మరో కారణంగా చెప్పవచ్చు. ఇక వైసీపీ విషయానికి వస్తే బూడి ముత్యాల నాయుడు స్థానికుడు కావడం, వెలమ సామాజిక వర్గంతో మంచి సత్సంబంధాలు ఉండడం కలిసొచ్చే అంశాలుగా చెప్పవచ్చు. ఈ ఐదేళ్ళలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయనే ఆత్మ విశ్వాసంతో ఉన్నారు. ఇక అభ్యర్థులు ఇద్దరి బలహీనతలు పరిశీలిస్తే బూడి ముత్యాల నాయుడు కుమారుడు రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగడం మైనస్‌గా చెప్పవచ్చు. అలాగే సీఎం రమేష్ పై పలు ఆర్థిక పరమైన కేసులు నమోదు కావడం, వీటిని అధికార పార్టీ వైరల్‌గా ప్రచారం చేస్తుండడం బీజేపీకి మైనస్‌గా చెప్పవచ్చు. ఇద్దరి అభ్యర్థుల బలాలు, బలహీనతలు సమానంగా ఉన్న నేపథ్యంలో పోరు ఆశక్తికరంగా జరుగుతుంది.

## కార్మికులకు కొత్తపల్లి గీత మేడే శుభాకాంక్షలు

### అన్ని వర్గాల్నీ మోసం చేసిన వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి -అరకులో మీడియాతో అరకు ఎంపీ అభ్యర్థి

అరకులోయ, మే 1, ప్రభాతవార్త

కార్మికులకు అరకు ఎంపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత మే డే శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆమె అరకులో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యువజనులు, శ్రామికులు, రైతుల్ని అన్ని విధాలుగా మోసం చేసి, నిర్వీర్యం చేసిన పార్టీగా వైసీపీ నిలిచిపోతుందని ఆరోపించారు. రైతులకు కేటాయించాల్సిన నీటి కోసం కూడా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ నియోజకవర్గ పరిధిలోని 7 నియోజక వర్గాల్లో ఎన్నికల పర్యటన విజయవంతంగా జరుగుతోందని, ఎన్డీఏ కూటమి ఏర్పాటుతో ప్రజా వ్యతిరేక పాలన అంతానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని కొత్తపల్లి గీత తెలిపారు.

## కాపులకు పెద్దపీట వేసింది టిడిపి మాత్రమే

### ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి గంటా

నక్కపల్లి, మే 1, ప్రభాతవార్త

ఈ రాష్ట్రంలో కాపులకు కంటూ అధిక ప్రాధాన్యత గుర్తింపు వచ్చిందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే తప్ప ఏ ఒక్కరి వల్ల సాధ్యం కాలేదని ఇది అక్షర సత్యం అని రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం వంగలపూడి అనిత బిజెపి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ లకు మద్దతుగా అనిత ఇంటి వద్ద ఉన్న క్రిష్ లేఅవుట్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాపులను ఉద్దేశించి మాట్లాడారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కాపుల కోసం ఆనాటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏం మాట్లాడారో అది అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక ఉప ముఖ్యమంత్రి కాపు కార్పొరేషన్ ఏర్పాటు ఉపాధి అవకాశాల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి ఆయనని అటువంటిది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాపులను పూర్తిగా మరిచిపోయారని ఎక్కడ చూసిన ఏ పోట చూసిన ఏ రంగంలో చూసినా రెడ్డిలకే అధిక ప్రాధాన్యత తప్ప కాపులకు కంటూ ఒక ఉన్నతమైన స్థాయిలో ఉన్న పదవి గాని ఉద్యోగం గానీ లేదని దీన్నిబట్టి జగన్మోహన్ రెడ్డికి కాపుల పట్ల ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుందని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని అత్యధికంగా కాపులు ఉన్న పాయకరావుపేట నియోజకవర్గంలో గుమ్మ గుమ్మానికి చెప్పాలని గంట శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కూడా కాపులకు ఎమ్మెల్యే సీట్లు తక్కువ ఇచ్చారని అయినా కాపులకు అండగా ఉంటామని పాయకరావుపేట నియోజకవర్గం అంటే చాలా అభిమానం అని 25సం.గా ఆత్మీయులు ఎంతోమంది ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన ఈ నియోజకవర్గంలో ఉన్నారని వారిలో కాపు సామాజిక వర్గం చెందినవారు ఎప్పుడు సత్సంబంధాలు కొనసాగిస్తూనే ఉంటారని వారు చూపిస్తున్న ఆదరాభిమానాలకు ఎప్పటికీ మర్చిపోనని ఆయన అన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాబోతుందని వచ్చిన వెంటనే రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలో చేపట్టిన వెంటనే కాపులకు బీసీ రిజర్వేషన్ విషయంలో మాట్లాడి సాధించుకునేందుకు కృషి చేస్తామని అదే విధంగా సీఎం రమేష్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైతే ఈ విషయాన్ని మోడీ తో కూడా మాట్లాడి సాధించే విధంగా కృషి చేస్తారని గంట అన్నారు. అన్ని రంగాల్లో కాపులు రాణించే విధంగా కృషి చేస్తామని ప్రధానంగా కాపులకు మండపాల విషయంలో అధికారులకు వచ్చిన వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తప్పనిసరిగా అనిత చేసి తీరుతుందని ఆమె తరఫున హామీ ఇచ్చారు. వంగలపూడి అనితను సీఎం రమేష్ గెలిపించాలని ఆ మెజారిటీ పాయకరావుపేటలో చరిత్ర కావాలని గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిడిపి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ కళ్యాణ మండపాలు అనేది పెద్ద సమస్య కాదని ప్రధానంగా ఉపాధి అవకాశాలు ముఖ్యమని పరిశ్రమల అధికంగా తీసుకురావడం కృషి చేస్తానని ఇదే కాకుండా నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉంటానని అన్నారు అనకాపల్లి జిల్లాని దేశంలోనే మోడల్ జిల్లా తీర్చిదిద్దుతాను, అందుకు మోడీ సహకారం ఉంటుందని అన్నారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరికి అయోధ్య దర్శనాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉంటానని అది ఉచితంగా ఉంటుందని ప్రధాని మోడీ చెప్పారని రమేష్ ఈ సభలో మాట్లాడారు. టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ఉన్న అందరూ ప్రధానంగా కాపులు ఇంటి ఆడపడుచుగా చూసుకుంటున్నారని ఇది జన్మలో మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొప్పిశెట్టి వెంకటేష్ జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు గెడ్డం బుజ్జి, టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ఆది బాబు, కే.బాలాజీ, మాజీ జెడ్పీటీసీ కొప్పిశెట్టి కొండబాబు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, పెద్దిరెడ్డి చిట్టిబాబు, గొర్ల రాజబాబు, ముజ్జూరి నారాయణరావు, గడ్డం ప్రకాష్, చైతన్య, వరహాలు, అమల కంటి అబ్బాద్దం, కోసూరు శ్రీనివాసరావు, పోలిశెట్టి నానాజీ, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ, పద్దు, పెద్దిరెడ్డి శ్రీను, వెలగా శ్రీనివాసరావు, సుధాకర్ తోపాటు బీజేపీ, జనసేన, టిడిపి ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యతరగతి ప్రజల కోసం ప్రత్యేక హౌసింగ్ స్కీం తీసుకువస్తాం

### పారిశ్రామిక ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు ఫ్లైఓవర్లు, రహదారి విస్తరణ పనులు చేపడతాం -చంద్రబాబు కృషితోనే విశాఖలో ఫార్మారంగం అభివృద్ధి

### -ఫార్మాఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో శ్రీభరత్, పల్లా శ్రీనివాస్

గాజువాక, మే 1, ప్రభాతవార్త

మధ్య తరగతి ప్రజల స్వంతింటి కల సాకారం చేసేలా ప్రత్యేక హౌసింగ్ పాలసిని కూటమి ప్రభుత్వం తీసుకువస్తుందని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. గాజువాక గ్రీన్ సిటిలో కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాస్ తో కలిసి ఫార్మా మరియు అనుబంధరంగాలకు చెందిన ఉద్యోగుల ఆత్మీయసమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను కూటమి అభ్యర్థుల దృష్టికి తీసుకువచ్చారు. ఫార్మా కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు జీతాలు తక్కువగా ఉంటున్నాయని ఎక్కువ మధ్యతరగతి ప్రజలు ఫార్మారంగంలో పనిచేస్తున్నారని ఉద్యోగుల భద్రత కు వివరించారు. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక నుండి అంకెపాలెం వరకు ట్రాఫిక్ సమస్య వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాలని వస్తుందని వివరించారు. దీనిపై స్పందించిన భరత్ నిపుణుల కొరత ఫార్మారంగంలో ఇతర రంగాలతో పోలిస్తే తక్కువగా జీతాలు ఉన్నాయన్నారు. దీనిపై ఫార్మా యాజమాన్యాలు తో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దీనితో పాటు మధ్యతరగతి ప్రజలకోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక పాలసి తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక హౌసింగ్ పాలసిని రూపొందించనున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లైఓవర్ల నిర్మాణంతో పాటు విశాఖ ప్రధాన రహదారిని ఆనందపురం నుండి అనకాపల్లి వరకు విస్తరణ చేందుకు కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు దిగజారిపోయాయన్నారు. 2002వ సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం చొరవతో ఫార్మా రంగం విశాఖలో విస్తరించిందన్నారు. ఇప్పుడు వేల మంది ఉద్యోగులు ఫార్మారంగంలో పనిచేస్తున్నారన్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా ఫార్మా ఉద్యోగులు టీం వర్క్ గా వైసిపి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. జనసేనసేత కోన తాతారావు ఫార్మాకంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటే ఆయుధం.. ఓటే భవిష్యత్తు

### పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

బంగారు భవిష్యత్తు కోసం ఓటే ఆయుధమని భీమిలి నియోజకవర్గ వై సి పి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస్ అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలలో 'ఓట్ ఫర్ బెట్టర్ ఫ్యూచర్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రం బాగుపడాలంటే ఓటే ఆయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ జాతీయ సెక్రటరీ జనరల్ డా.పి.ఎల్.కె.మూర్తి, విశాఖపట్నం ఛాప్టర్ అధ్యకులు ఏంకెవిఎల్ నరసింహం, జాతీయ ఉపాధ్యక్షుడు(సౌత్) యు.ఎస్.శర్మ, విశాఖపట్నం చాప్టర్ సభ్యులు బి.విజయప్రసాద్, పిఆర్ మార్టిన్, మూడు జిల్లాల కోఆర్డినేటర్ నందా బాబు అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ ఎండి శ్రావణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, పెదబాబు, భీమిలి పట్నం వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, భీమిలి పార్టీ ప్రెసిడెంట్ గాడు శ్రీను, అక్రమాని రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోనికి భారీ చేరికలు

### వైసీపీని వీడి టీడీపీలోకి క్యూ కడుతున్న నేతలు -నర్సీపట్నంలో ఖాళీ అయిపోతున్న వైసీపీ పార్టీ

నర్సీపట్నం, మే1 ప్రభాతవార్త

నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చింతకాయల పద్మావతి సమక్షంలో నాతవరం మండలంలోని జిల్లేడుపూడి పంచాయతీకి చెందిన నాగిరెడ్డి వెంకటరమణ, లాలం రామకృష్ణ, కొరుప్రోలు గంగరాజు, దుండు అర్జున, కొరుప్రోలు అప్పలనాయుడు, పైలా స్వామినాయుడు, రెడ్డి కుమార్ స్వామి, కొత్తపట్నం శ్రీనుతో పాటుగా మరికొన్ని కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. యువత అంతా కష్టపడి పనిచేసే పార్టీ గెలుపునకు కృషి చేయాలని, ఈ నర్సీపట్నం ప్రజలకు ఎల్లవేళలా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. నర్సీపట్నం అభివృద్ధి కొరకు మన అయ్యన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ప్రతి వర్గానికి మేలు చేసేలా రూపొందించినదే ఉమ్మడి మేనిఫెస్టో

### నాతవరంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

నర్సీపట్నం, మే1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో నాతవరంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 27వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుస్తూ భవిష్యత్తుకు గ్యారెంటీ లోని పథకాల గురించి వివరించారు. బాబు అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఉమ్మడి మేనిఫెస్టోలో అన్ని వర్గాల వారి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. పించను మొత్తాన్ని నాలుగు వేల రూపాయలు చేసి ప్రతి నెల ఒకటో తేదీన ఇంటికి తీసుకువచ్చి ఇస్తామని చెప్పడంలోనే చంద్రబాబు నాయుడుకి ప్రజా సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. పింఛన్ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులను విస్మరించారని కానీ చంద్రబాబు వారి సంక్షేమాన్ని కూడా మర్చిపోకుండా నెలకు 6000 రూపాయలు ఇస్తామని ప్రకటించారన్నారు. అప్పులు చేసి సంక్షేమాలు ఇవ్వడం కాదని, సంపద సృష్టించే సంక్షేమ పథకాలు అందజేస్తామని చంద్రబాబునాయుడు స్పష్టంగా వివరించారన్నారు. దీనితో పాటుగా యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడం చేస్తారని తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం అని తెలిపారు. నర్సీపట్నంలో అభివృద్ధి కుంటూ పడిందని గత ఐదేళ్లుగా ప్రజలు ఎన్నో సమస్యలపై పోరాడుతున్నారని, అటువంటి సమస్యలను రూపుమాపి నర్సీపట్నంకు పునః వైభవం తీసుకురావాలి అంటే మన అయ్యన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంపై సంఘటిత...అసంఘిటిత కార్మికులు ఉక్కు పాదం మోపాలి

### ఉక్కు పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం -టిడిపి విశాఖ, గాజువాక అభ్యర్థులు శ్రీభరత్, పల్లా

గాజువాక,మే 1,ప్రభాతవార్త



జగన్ ప్రభుత్వంపై సంఘటిత... అసంఘిటిత కార్మికులు ఉక్కు పాదం మోపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి పని చేస్తామని తెదేపా, జనసేన, బీజేపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. మే డే సందర్భంగా బుధవారం గాజువాక టిడిపి కార్యాలయంలో పతాక ఆవిష్కరణ చేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులు, కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. ముందుగా శ్రీ భరత్ మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గంగవరం పోర్ట్ సంఘటిత అసంఘటిత కార్మికులు కనీస వేతనాల కోసం ఆందోళన బాట పట్టాల్సిన అగత్యం వచ్చిందన్నారు. కార్మికుల హక్కుల హరిస్తూ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పాలు చేసిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించేందుకు తాము కృషి చేస్తామన్నారు. కార్మికపక్ష పాతిగా ఉన్న తెలుగుదేశం కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాసితుల త్యాగాలను మరువలేమన్నారు. నిర్వాసితుల ఉపాధి కోసం తాము కట్టుబడి ఉంటామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ భవన కార్మికుల నుంచి ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులవరకు జగన్ ప్రభుత్వం దగా చేసిందని మండి పడ్డారు. పేదల, కార్మికుల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. పేదలను ఐదేళ్లగా ఆకలి మంటలకు గురిచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని,కూటమిని అఖండ విజయంతో గెలిపించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి లీడర్ విల్లా రామ్మోహన్ కుమార్, నమ్మి సింహాద్రి, లెనిన్, కోన తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో వైకాపా ప్రభుత్వం అక్రమాలకు అరాచకాలకు తెర లేపింది

### -కూటమి విశాఖ, గాజువాక అభ్యర్థులు శ్రీ భరత్, పల్లా



గాజువాక, మే 1,ప్రభాతవార్త

ఓటమి భయంతో వైకాపా ప్రభుత్వం అక్రమాలకు అరాచకాలకు తెర లేపింది అని కూటమి విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్, గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా అన్నారు. బుధవారం గాజువాక తెదేపా కార్యాలయంలో కేటాయించిన బ్యాలెట్ నమూనాను కూటమి పార్లమెంట్ పార్టీ అభ్యర్థి ఎంవి శ్రీభరత్ గాజువాక నియోజకవర్గం కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. భరత్ మాట్లాడుతూ విజ్ఞులైన విశాఖ ప్రజలు తగిన రీతిలో వైకాపాకు బుద్ధి చెప్తారని అన్నారు. గాజువాక నియోజవర్గ కుటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అవినీతి నోట్ల కట్టలతో గాజువాక ప్రజల ఓట్లు కొనాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది అని ప్రజాస్వామ్య వాదులు దానిని తిప్పి కొట్టాలని కోరారు. ఎన్ని కుయుక్తులు పన్నిన అంతిమ విజయం ఎన్డీఏ కూటమిదే అని అన్నారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, జనసేన గాజువాక ఇన్‌చార్జ్ కోన తాతారావు, బీసీ సెల్ అధ్యక్షులు తమిరీశివప్రసాద్,విల్లా రామ్మోహన్, కోగంటి లెనిన్ బాబు, నమ్మి సింహాద్రి పాల్గొన్నారు.

## అరకు నియోజక వర్గంలో ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

అరకులోయ, మే 1, ప్రభాతవార్త



అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జనరల్ పరిశీలకులు కె వివేకానందన్, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్దులు, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశాల మేరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈనెల 29న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో ఎన్నికల బరిలో 17 మంది అభ్యర్దులు నిలిచారు. అరకు నియోజకవర్గం పరిధిలోని 304 పోలింగ్ కేంద్రాలకు అసెంబ్లీ అభ్యర్థులకు ఒక బ్యాలెట్ యూనిట్, ఎంపి అభ్యర్థులకు ఒక బ్యాలెట్ యూనిట్ అవసరం ఉంటుందని భావించారు. కాని అనూహ్యంగా 17 నిలవడం వలన మరో బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు అవసరం ఉండటం వలన అదనంగా బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల అధికారులు సమకూర్చడం జరిగింది. ఎన్నికల పరిశీలకులు కె. వివేకానందన్ స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఈవిఎంల పంపిణీకి చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ తహశీల్దారులు సుధాకర్, సోమేశ్వరరావు, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు తహశీల్దారులు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్దులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో ఘనంగా కార్మిక దినోత్సవం

అడ్డతీగల, మే1, ప్రభాతవార్త



మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్డతీగల జిసిసి గోడౌన్ వద్ద హమాలీల మేస్త్రి ఎం. రాజబాబు ఆధ్వర్యంలో ఏఐటియుసి పతాకాన్ని హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మేస్త్రి రాజబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు పోరాటాల శరణ్యమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపుకునే పర్వదినం మేడే అని, 8 గంటల పని దినం కోసం పోరాటం నిర్వహించి అనేకమంది ప్రాణ త్యాగాలు చిహ్నంగా మేడేను ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అసలైన పండుగ అని తెలిపారు. జిసిసి హమాలీలకు పనిలో ప్రమాదాలు జరిగిన వైద్యం లభించడం లేదని అందుకు వెంటనే ఈఎస్ఐ సౌకర్యాన్ని అమలకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. హమాలీలకు గ్రాడ్యుటీ సౌకర్యం అమలు చేయాలని, దసరాకి ఇచ్చే బోనస్‌ను పెంచాలని, ఎగుమతి దిగుమతి, బియ్యం బస్తాలు రేట్లు హమాలీలకు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. సిహెచ్ రాజు, ఎల్.శివ, గంగరాజు, నరేష్, ఇంద్ర, పాల్గొన్నారు.

### కార్మికులు కర్షకులు సొమ్మును దోచుకున్న

## ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలి!!

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

గొలుగొండ, మే 1, ప్రభాతవార్త

గొలుగొండ మండలం చోద్యం మెయిన్ రోడ్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ 1890, మే 1న బ్రిటన్‌లోని హైడ్ పార్క్‌లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు సమీకరణతో రోజుకి కేవలం 8గం.లు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్‌గా నిర్ణయించుకోవడం జరిగింది. యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం చేసుకున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనలో రోజువారి కష్టపడిన కష్టజీవులు కార్మికులు అనేకమైన లేబర్ కోడ్ చట్టాలు పెట్టి తీవ్ర నష్టాన్ని కలిగించే దిశగా పరిపాలన సాగిస్తున్నారు ఇటు రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ బోర్డు ద్వారా దొంగిలించిన ప్రభుత్వం ఉందంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలుసుకోవాలి. ఈ ఐదు సంవత్సరాలు పాలనలో ఏ ఒక్క కార్మికులకు వాళ్లకు రావలసిన రాయితీలు గాని ఇన్సూరెన్స్ గాని ఇచ్చిన పాపాన లేదు కార్మికులు, కర్షకులు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మేకా భాస్కరరావు,జి. రాధాకృష్ణ, సిపిఐ నాయకులు, కార్మికులు లగుడుబాబులు, మాకిరెడ్డి సత్యనారాయణ, కె.రాంబాబు, పి.సత్యనారాయణ, వై.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జోగుంపేట.. ఏఎల్ పురంలో ఘనంగా మేడే

గొలుగొండ, మే 1, ప్రభాతవార్త



కార్మికుల ఐక్యతను చాటుతూ మేడేని భవన నిర్మాణ కార్మికుల సంఘం జోగుంపేట, ఏఎల్ పురం జిసిసి కళాశు ఆధ్వర్యంలో ఘనంగా మేడే నిర్వహించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులంతా ఐక్యతగా ఉండాలని సంఘటితంగా పోరాడాలని అధ్యక్షుడు బుంగా రామకృష్ణ, జిసిసి కళాశు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లగుడు సీతయ్య నాయుడు అన్నారు. జోగంపేట కూడలిలో ఏఎల్ పురం ఎదుట మేడే సందర్భంగా జెండాను ఎగరవేసి ఐక్యతను చాటారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి శాశ్వత ఉపాధి అవకాశాలను కార్మికులకు అందకుండా చేస్తున్నాయన్నారు. కార్మికుల ఐక్యత హక్కులకు పరిరక్షణగా నిలవాలన్నారు. ఈ ఐక్యతతోనే రానున్న రోజుల్లో మరింత సమర్థవంతంగా ముందుకి సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గుమ్మడి గంగాధర, బట్టా గంగాధర, శెట్టి నాగు, సబ్బవరపు ప్రసాద్, బుంగా గంగరాజు తోపాటు భవన నిర్మాణ కార్మికులు, జిసిసి కళాశిలు హాజరయ్యారు.

## వైసీపీలోకి ముప్పై కుటుంబాలు చేరిక...

ఎటపాక, మే 1, ప్రభాతవార్త



మండల పరిధిలోని గౌరీ దేవి పేట గ్రామం నుంచి ముప్పై కుటుంబాలు వారు ఎమ్మెల్సీ అనంత బాబు సమక్షంలో బుదవారం కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులు అయి తమ పార్టీలో చేరారు అని అన్నారు. కార్యకర్తలు నాయకులు అందరు సమన్వయంతో కలిసి ఎంఎల్ఏ నాగుల పల్లి ధనలక్ష్మిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాసు జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, ఆకుల వెంకట రమణ, దామెర్ల రేవతి, కృష్ణ బాబు, కురినల బుజ్జి, శివ, నాగయ్య, దార రావి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి కోసం నర్సీపట్నంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ

నర్సీపట్నం, మే1, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రగతిసిరి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం నందు పది మండలాల స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిజగా ఆర్క్ సంస్థ డైరెక్టర్ డిఎస్.ప్రసాద్. చైనత్య స్రవంతి డైరెక్టర్ ఎం మాలిని హాజరు కాగా నర్సీపట్నం కేంద్రంగా 10 మండలాల నర్సీపట్నం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించుకోవడం జరిగింది. ముఖ్యఅతిది మాట్లాడుతూ. రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఇంతవరకు ఒక్కొక్క సంస్థ ఒక కంపెనీని ఏర్పాటు చేయుటకు జరుగుతుందన్నారు. అలా కాకుండా పది మండలాల నుండి మోడల్ ఈ కంపెనీని ఏర్పాటు చేసి రైతులందరినీ ఒకే వేదికపై తీసుకొని రావడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కంపెనీ పంచశీల సూత్రాలతో పనిచేయడం జరుగుతుందని అవి క్రమం తప్పని సమావేశాలు స్వచ్ఛంద పొదుపు పుస్తక నిర్వహణ సంఘం పేరున బ్యాంకు ఖాతా సభ్యులందరూ కలిసి తయారు చేసిన సూక్ష్మ ప్రణాళికతో నడపడం జరుగుతుందని తెలిపారు. చైతన్య స్రవంతి మాలిని మాట్లాడుతూ. రైతుకి సంతోషకరమైన విషయాలు ఇందులో చాలా ఉంటావని సకాలంలో నాణ్యమైన ఎరువులు, మందులు తక్కువ ధరకే తమకు అతి సమీపంలో పొందడం సకాలంలో అవసరమైన సాంకేతిక సలహాలు రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర పంటలకు అనువైన విలువ జోడింపు సేంద్రీయ పద్ధతులకు మళ్లింపు పంట నిల్వలకు గోదాముల సౌకర్యం ప్రభుత్వ పథకాలు అందుబాటు సరళమైన రుణ సదుపాయం ఎకరాపై అధిక ఆదాయం యంత్రాలు, పనిముట్ల ద్వారా సులువైన వ్యవసాయం పద్ధతిలో రైతులకు అందుబాటులో ఉండి పనిచేయడం జరుగుతుందని తెలిపారు. బోర్డు మెంబర్లుగా విజయలక్ష్మి గెద్దం (నర్సీపట్నం) రెళ్ళు జగ్గారావు (నాతవరం), మోపాడు రమణ (రోలుగుంట), ఆడారి సూరిబాబు (మాకవరపాలెం), జిఎస్ఆర్ఎ.సత్యనారాయణ(గొలుగొండ), పసుపుల ఆనందరావు (పెదబయలు), కె.రాజకుమార్ (పాడేరు) వీరుని బోర్డు డైరెక్టర్లుగా ఎన్నుకొనడం జరిగింది. వీరిలో చైర్మన్ ఆడారి సూరిబాబును ఎన్నుకోనగా షేర్లు ఫండింగ్ సేవింగ్స్ అకౌంట్ ఓపెనింగ్ గూర్చి చర్చించారు.

## నర్సీపట్నంలో ప్రపంచ కార్మిక దినోత్సవం

నర్సీపట్నం, మే 1, ప్రభాతవార్త



నర్సీపట్నంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడ వాడల ఘనంగా నిర్వహించారు. ముందుగా కృష్ణా బజార్ సెంటర్లో ముఠా కార్మిక సంఘం అద్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు జెండా ఆవిష్కరించారు. కాంగో దప్పులతో మేడే వర్దిల్లాలి, సిఐటియు జిందాబాద్.. కార్మికల ఐక్యత వర్ధిల్లాలి.. కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలి.. కార్మిక వ్యతి రేక చట్టాలను రద్దు చేయులని నినాదలతో జిసిసి ఆటో స్టాండ్, ఇందిరా మార్కెట్ ముఠా, కాఫీ క్యూరింగ్ సెంటర్, శివ పురంలో శ్రీసిద్ధి వినాయక మార్బల్స్, టైల్స్, శ్రీఅభయాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం, పీవారిపాలెం, బలిఘట్టం. రామారావుపేట సిఐటియు కార్యాలయంతో పాటు చెట్టుపల్లి, వేములపూడి, ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయాలంలో జెండా ఆవిష్కరణలు జరిగింది. వంద లాది కార్మికలు ర్యాలీలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ 1886 ఎనిమిది గంటల పని దినాలను కొరకు, సంఘం పెట్టుకొనే హక్కు కొరకు, ఓటు హక్కు కొరకు పోరాడారన్నారు. ఈ పోరాటంలో ఎర్ర జెండా పుట్టిందని చెప్పారను. అప్పటి నుండి కార్మికల హక్కులు కొరకు పోరాడుతున్నారి చెప్పారు. మేడే స్ఫూర్తితో కార్మికల సమస్యల పరిష్కారం కొరకు, హక్కుల కోసం కార్మికలందరూ ఐక్యంగా పోరాడాలి విజ్ఞప్తి చేశారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, టి.ఈశ్వర రావు, కె.ప్రసన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.రామకృష్ణ, ఎస్.సత్తిబాబు, కె.శ్రీనివాస రావు, రమణ, సత్తిబాబు, ముఠా కార్మిక సంఘం రుత్తల గోవింద్, కె. నానాజీ, ఎం. రమణ, అప్పారావు, అంగనాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వి.సామ్రజ్యం, రమణమ్మ, నాగరమణి, శ్రీ సూకాంబిక ఆటో యునియన్ నాయుకులు ప్రెసిడెంట్, కోసాదికారి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సాధికార సమితి ఆత్మీయ సమావేశం

నర్సీపట్నం, మే 1, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి అనకాపల్లి జిల్లా ఆత్మీయ సమావేశం బుధవారం పెదబొడ్డేపల్లి కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంకు తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు పుల్లేటికుర్తి రమేష్ హాజరై మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం మా సంఘాలకు ఇచ్చిన హామీలు వైరవేర్చలేదనిన్నారు. ఐదు సంవత్సరాలు కాలం పాటు ఎదురు చూసినా నాయి బ్రాహ్మణులను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడైనా మేనిఫెస్టోలో సరైన హామీ ఇవ్వలేకపోయిందని, తెలుగుదేశం పార్టీ సూపర్ సెక్స్ పథకాలు మాకు నచ్చి ప్రభుత్వం వస్తే హామీలను నెరవేర్చుతామని పార్టీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు హామీ ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు వైద్యం శాంతారామ్ మాట్లాడుతూ 50 ఏళ్లకే పెన్షన్ బిసి కార్పొరేషన్ల ద్వారా లోన్లు ఇచ్చే ప్రభుత్వాన్ని మానుకొని వేరే ఎవరికీ ఎందుకు ఓటు వేయాలని అందుకే నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకే నియోజకవర్గ పరిధిలో సైకిల్ గుర్తు అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపి అభ్యర్థి సీఎం రమేష్‌కి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, పాయకరావుపేట నియోజకవర్గ నాయీ బ్రహ్మణులు పాల్గొన్నారు.

# Format C-1

## Declaration about the criminal cases

(For candidate to publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018 of the Honorable Supreme Court WP (Civil) No. 536 of 2011

(Public Interest Foundation & Others Vs Union of India & Another)

Name and Address of the Candidate : **CHINTAKAYALA AYYANNAPATRUDU, S/O VARAHALUDORA (LATE), 14-394, VELAMA VEEDHI, NARSIPATNAM, NARSIPATNAM MUNICIPALITY, ANAKAPALLI DISTRICT – 531116.**

Name of the Political Party : **Telugu Desam Party**

Name of the Election : **General Assembly Election**

Name of the Constituency : **Narsipatnam Constituency**

I, **CHINTAKAYALA AYYANNAPATRDU**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal and antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No | Name of the Court | Case No & Date | Status of the case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | | **FIR No. 212/2023 Dated:23.08.2023 Atkur PS, Hanuman Junction, Krishna Dt.** | Under Investigation | **Under section 153A, 354A (i) (iv), 504, 505(2), 509 IPC** Alleged that the accused made comments against Smt. Roja, minister with abusive words intentionally insulted the modesty of women and also made personal accusations against Hon'ble chief minister by calling "psycho nakoduku, ardhikaugravaadhi, dhanapisaachi" etc with an intension to promote feelings of the enmity hateredness between two parties |
| 2 | Hon'ble Chief Metropolitan Magistrate Court, Visakhapatnam | **FIR No.64/2022 Dated: 02.11.2022, CID PS, Mangalagiri, Amaravathi, AP** | Under Investigation | **Under section 464, 467, 471, 474 r/w 120-B and 34 IPC** A compound wall covering the joint house belongs to two sons of the accused was demolished alleging that 0.02 cents of government land was encroached and NOC is fabricated, forged and attested the NOC have to sign by virtue of force used by the accused. |
| 3 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No. 317/2022 Dated. 22.06.2022, III Town PS, Visakhapatnam** | 1) The Hon'ble high court in CP no 4732 of 2022, Dt.13-10-2022 & Dt.26-12-2022 issued orders granting interim stay of further proceedings including arrest of the individual. | **Under section 153, 153-a, 504, 505, 500 IPC and Section 67 ITA act 2000-2008** Alleged that the accused posted a message in his social media account by making offensive comments "Amma A2 ne cunning plan ki vidhyarthulani balichesthaava? Quid procokiladilu, AU lo condom reddykabja" etc and promoting enmity between different groups and maligned the reputation of AU. |
| 4 | | **FIR No. 80/2022, Dt: 16.04.2022, Narsipatnam Town PS** | 1) The Hon'ble high court in CRP no. 2834 of 2022 Dt: 20.04.2022 issued stay orders for further proceedings in Crime No: 80 of 2022 2) Under Investigation | **Under section 353, 294-A, 294-B, 504, 505(1)B, 505(2), 506 r/w 34 IPC** Alleged on the occasion of Temple festival bandhobusth the accused obstructed the duties of police and gave speech, intentionally insulted the police, provoked the public peace, fear or alarm to the public and induce to commit offence against public tranquility at the time of religious worship. |
| 5 | | **FIR No. 105/2022 Dated: 20.02.2022, Nallajerla PS, West Godavari Dt.** | The Hon'ble high court in CRP num 1257 of 2022 Dt: 24.02.2022 issued stay orders of all further proceedings in FIR including arrest. | **Under section 153a, 505(2), 506 IPC** While inaugurating NTR staute at Nallajerla village and mandal the accused commented against shri Jagan Mohan Reddy, CM with filthy language and created dispute between the different political parties with criminal intimidation. |
| 6 | | **FIR No.293/2021 Dt: 24.11.2021, Narsipatnam Town PS** | 1) The High court issued orders in CRP No. 6857 of 2021, directing the investigation officer to follow the processor under section 41 A CRPC 2) Under Investigation | **Under section 188, 353, 153(a), 505, 504, 269, 270 r/w 34 IPC, 3 PA-1922, 3 EDA 1897, 51(b) DMA – 2025, 30 PA – 1861** The accused and 16 others obstructed the police while discharging their duties and insulted police department and create fear, alarm to the public without following precautions and disobey the order promulgated by the police. |
| 7 | | **FIR No. 621/2021 Dated: 24.09.2021, Arundalpet PS, Guntur Urban** | 1) The Hon'ble high court in CP No.2276 of 2020, Dt.22-06-2020 passed interim orders by staying arrest. 2) Under Investigation | **Under section 294, 504, 509 IPC, 3(1)(r), 3 (2) (va) SC ST POA act** Alleged that on the occasion of inauguration of statue of Ex speaker shri Kodela Shiva Prasad, the accused used to immoral, vulgar and rude comments against shri Jagan Mohan Reddy, Chief Minister and Suchitra, Hon'ble Home Minister to create false impression in the minds of the people. |
| 8 | | **FIR No. 217/2021 Dated: 18.09.2021, Nakarekal PS, Guntur** | The Hon'ble high court in IA num 2 of 2021 in CRLP No 5476 of 2021 Dt: 01.10.2021 issued stay order of further proceedings including taking coercive steps like arrest etc | **Under section 188, 270, 504, 505(2), 509 IPC, 51(b) DM act - 2005 section 3(1) ( r ) SC ST POA act** Alleged that while inaugurating Kodela Shiva Prasad statue the accused abused shri Jagan Mohanreddy, CM as well as insulted the modesty of Hon'ble Home minister who is a woman and belongs to SC community in filthy language, thereby promoting enmity between different groups on the ground of religious and parties which are prejudicial to maintain harmony in the village |
| 9 | | **FIR No. 216/2021 Dated: 17.09.2021, Nakarekal PS, Guntur District** | Under Investigation | **Under section 153(A), 505, 504, 501 IPC** Alleged that while inaugurating Kodela Shiva Prasad statue the accused abused shri Jagan Mohanreddy, CM in filthy language, thereby promoting enmity between different groups on the ground of religious and parties which are prejudicial to maintain harmony in the village |
| 10 | JFCM cum PJCJ Court Tuni | **FIR No. 104/2021 Dated: 09.07.2021, Kotananduru PS, Kakinada District C.C.No.04/2023, Dt:27.01.2023** | Charge sheet filed. Await summons of accused | **Under section 188, 269, 270 IPC** Alleged that the accused and others violated the orders promulgated by the government with regards to COVID and negligently by doing act known to be likely to spread infections of any disease dangerous to life. |
| 11 | | **FIR No. 777/2020, Dt: 16.06.2020, Narsipatnam Town PS** | 1) The Hon'ble high court in CP No.2276 of 2020, Dt.22-06-2020 passed interim orders by staying arrest. 2) Under Investigation | **Under Section 354 A1 (iv), 500, 504, 505 (1)(b), 505(2), 506 and 509 IPC** Alleged that the accused speaks that the municipal commissioner failed to arrange the photo frame of Latchapatrudu in the office of the municipal commissioner. The accused may be disordered her clothes and intentionally insulted her and defamed in the public. |
| 12 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No.774/2020 Dt: 15.06.2020, Narsipatnam Town PS C.C 1217/2021 Dt: 11.09.2021** | Await summons of accused | **Under Section 188, 269,270 r/w 34 IPC, 30 PA – 1861, 51(b) DMA – 2005, 3 EDA 1897** Accused and other TDP leaders gathered in front of the municipal office narsipatnam and violated the rules and conditions of COVID and orders promulgated by the government for control of COVID 19 |
| 13 | Principal District and Sessions Judge court for SC ST Court cum XI ADJ Court at Visakhapatnam | **FIR No. 690/2020 Dt:28.05.2020 Narsipatnam Town PS S.C.No. (special) 114/2021 Dt: 06.09.2021** | Examination U/s 239 CRPC | **Under section 3(1)(r), 3(1)(u), SC ST POA** Alleged that abused and insulted SC people in the general public on the pretext of earlier the SC caste people stayed at outskirts of the village and now how they are residing in the middle of the village along with other caste people |
| 14 | | **FIR No. 221/2020 Dated. 16.05.2020, Korukonda PS, Rajahmundry District** | Under Investigation | **U/s 143, 188, 269, 270 r/w 34 IPC 2,3,4 EDA Act** Alleged that complainant and police officials of Korukonda, while performing duties the accused and 16 others violated COVID rules, not maintaining social distance and visited government distribution of lands at Burugupudi Village |
| 15 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No.10/2020 Dt: 06.01.2020 Narsipatnam Town PS C.C 1693/2022 Dt:21.6.2022** | Await summons of accused | **U/s 341, 188, 189, 504, 505(1) (B) r/w 117 IPC, 9-II APGA** Alleged that the accused conducted rally and meeting at Ambedkar statue without prior permission and gave speeches by threatening public servant and create fear or alarm against the public tranquility |
| 16 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No: 542/2019, Dt:20.12.2019 Narsipatnam Town PS C.C 1694/2022, Dt: 21.6.2022** | Await summons of accused | **U/s 179, 186, 189, 353,500 and 504 IPC.** Alleged that the disputes arosed between the family member's police rushed and accused refused to answer the public servant and obstructed his duties, threatened and insulted the complainants. |
| 17 | In the Hon'ble IV ACMM Court, Visakhapatnam | **FIR No. 361/2019 Dated. 25.09.2019, III Town PS, Visakhapatnam** | Charge sheet filed. Await summons to accused | **U/s 153(a), 500, 506 IPC** Alleged that the accused conducted the press meet at TDP office, visakhapatnam, made comments against shri Jagan Mohan Reddy chief minister by touching his caste also reddy's are ruling the state with a view to aimed at disrupting public peace. |

**(B) Details about the cases of Conviction criminal offences**

| SI. No | Name of the court & date(s) of order(s) | Description of the offence(s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| **1** | **NIL** | **NIL** | **NIL** |

# ఉపాధ్యాయులను కూడా అవమానించిన వైసీపీ ప్రభుత్వం

## విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

రేపటి పౌరులకు దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులే అని విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. ప్రైవేటు స్కూల్స్ యాజ మాన్యాలు ఉపాధ్యాయులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కూటమి గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను కూడా అవమానించిందని భరత్ మద్యం షాపుల వద్ద పనికి పెట్టడం పట్ల విచారం వ్యక్తం చేశారు. అవాస్తవాల ప్రచారం తో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజల జీవన మరింత చితికిపోయేలా చేసిందని విమర్శించారు. ప్రతి పక్షాలు ప్రజలు సమాజికమాధ్యమాలు తప్పుడు ప్రచారం చేస్తూ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఉపాధ్యాయులు రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను వరిమందికి వివరించాలని కృషి చేయాలని కోరారు. కూటి ప్రభుత్వ అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణ తిరిగి నెలకొంటుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరాచకానికి దూరం..అదే అభివృద్ధికి మార్గం..!

## సన్మార్గంలో నడవండి-గిరిజనయువతకు చింతపల్లిఎఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ హితబోధ

కొయ్యూరు, మే1, ప్రభాతవార్త



గిరిజనులు అరాచకానికి దూరమై, అభివృద్ధివైపు అడుగులువేయాలని, సన్మార్గంలో నడవడం అలవ రుచుకొని, జీవితంలో ఉన్నతశిఖరాలవైపు అడుగులువేయాలని చింతపల్లిఎఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ హిత బోధచేసారు. బుధవారం మండలంలోని అతిమారుమూల బూదరాళ్లపంచాయితీ, కన్నవరంలో పోలీసు శాఖ అధ్వర్యంలో మెగామెడికల్‌క్యాంపు, వాలీబాల్‌టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన గిరిజనులతో మాట్లాడుతూ-మారుమూల గ్రామాలు అభివృద్ధిబాట పట్టా లంటే గిరిజనులు అరాచకబాటను వీడాలన్నారు. సంఘవిద్రోహశక్తులను దరిచేరనీయకూడదన్నారు. గిరి జనయువత మావోయిస్టులకు ఆకర్షితులు కారాదన్నారు. మావోయిస్టులుగాను, సానుభూతి పరులు గాను మారి జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని హితవుపలికారు. కేవలం ఉనికికోసం అరాచకం సృష్టిస్తు న్న మావోయిస్టులుకావాలో, అభివృద్ధిని కోరుకుంటున్న పోలీసులు కావాలో? గిరిజనులు ఆలోచన చేయాలన్నారు. గత10ఏళ్లలో 38మంది గిరిజనులను మావోయిస్టులు పొట్టనపెట్టుకున్నారన్నారు. గిరిజనమహిళలు కూడా తమ మగవారు సన్మార్గంలో నడిచేలా ఒత్తిడితీసుకురావాలని ఆయన సూచించారు.

### లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం :

లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందన్నారు. ఇప్పటికే జలందర్ తదితర అనేకమంది మావోయిస్టులు లొంగిపోయి జనజీవనస్రవంతిలో కలిసారన్నారు. ఐంకా రమేష్, దంబు సాయికుమార్, కిరణ్ తదితరులు మావోయిస్టుబాట వీడి జనజీవనస్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరమణ, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ తదితరులతోపాటు, మహిళాపోలీసులు పాల్గొన్నారు.

# వడ్డిస్తూ..యోగక్షేమాలు వాకబుచేస్తూ..!

## గిరిజనులకు స్వయంగా భోజనంవడ్డించిన చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్‌శివకిశోర్



కొయ్యూరు, మే1, ప్రభాతవార్త

పోలీసులు నిర్వహించిన మెడికల్‌క్యాంపు, వాలీబాల్ టోర్నమెంటులకు పెద్ద ఎత్తున హాజరైన గిరిజనులకు చింతపల్లి ఎఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ స్వయంగా భోజనాలు వడ్డించడ మేకా కుండా పని లోపనిగా వారియోగ క్షేమాలు వాకబు చేయడం చూపరులను ఆకట్టు కుంది. బుధవారం మండలంలోని అతి మారు మూల బూదరాళ్లపంచాయితీ, కన్నవరంలో పోలీసుశాఖ అధ్వర్యంలో మెగామెడికల్‌క్యాంపు, వాలీబాల్ టోర్నమెంటు కార్యక్రమాలు నిర్వహించారు. దీనికి చుట్టుపక్కల గ్రామాల నుండి హాజరైన వంద లసంఖ్యలోని గిరిజనులకు చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ స్వయంగా భోజనాలు వడ్డించారు. ఇలా వడ్డిస్తూనే గిరిజనులయొక్క యోగక్షేమాలు వాకబుచేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. అంతేగాక గిరిజన లతో మమేకమై, వారితోకలిసి భోజనంచేసి పలువురిమన్ననలు పొందారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలను స్వయంగా స్పందించి, రోడ్డునిర్మాణానికి అవసరమైన చర్యలుచేపట్టడంతోపాటు, నూతి నిర్మాణానికి అవసరమైన సిమెంటు అందిస్తామని ఆయన హామీఇచ్చారు. సిఐ వెంకటరమణ, కొయ్యూరుఎస్ఐ రామకృష్ణ, మంపఎస్ఐ లోకేష్‌కుమార్, తదితర సిబ్బంది, మహిళాపోలీసులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదబాధితులకు నిత్యావసరసరుకులు

కొయ్యూరు, మే1, ప్రభాతవార్త



రోడ్డుప్రమాదానికిగురై తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాధితుల కుటుంబాలకు బుధవారం స్థానికవైసిపినేతలు నిత్యావసరసరుకులు అందజేసారు. మండలంలోని శింగవరం దరిలో ఈనెల25 రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో సోలాబుగ్రామానికి చెందిన జరుదుసు సోమరాజు, ఆకులపాడు గ్రామనికిచెందిన మర్రమురళి తీవ్రంగా గాయపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. దీనితో వీరికుటుంబాలు దయనీయస్థితిలో ఉన్నాయి. దీనిని గుర్తించిన పిఎసిఎస్‌చైర్మన్ సమర్లసూరిబాబు, వైసిపినేతలు నర్సిరెడ్డి, కాకరబాలరాజు తదితరులు బాధితులకు ఐబాలకు నిత్యావసరసరుకులను అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

# వైసీపీతోనే కశింకోట అభివృద్ధి

## వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి..మళ్ల బుల్లిబాబు



కశింకోట, మే 1 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం వస్తేనే కశింకోట అభివృద్ధి అని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కనకమహాలక్ష్మి కోవెల సమీపంలో బుల్లి బాబు అధ్వర్యం లో జరిగిన బూత్ కమిటీల,గ్రామస్తుల సమక్షంలో జరిగిన సమావేశానికి మాజీ ఆర్ఈసీఎస్ చైర్మన్,వైసీపీ నాయకులు మలసాల రమణారావు విచ్చేశారు. ఈ సందర్భంగా బుల్లి బాబు మాట్లాడుతూ అభివృద్ధి చేయడమే ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పని అని బూటకపు మాటలు చెప్పడమే బాబు విధి అన్నారు. చేసిన అభివృద్ధి నాకు గుర్తు పుందని చేయబోయే అభివృద్ధి పైనే నా దృష్టి అన్నారు. కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మనం చేయించుకున్నామని మరల మన ప్రభుత్వం వస్తే అంతకు మించిన అభివృద్ధి కశింకోటలో చూస్తామన్నారు. యువకుడు విద్యావంతుడు మలసాల భరత్ కుమార్ గెలుపు కశింకోట అభివృద్ధికి మలుపు అన్నారు. భరత్ గెలిస్తే మనకు కావలసిన పనులు చేయించే బాధ్యత నాది అన్నారు. రమణారావు మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని అధినేత మన ముఖ్యమంత్రి అని ఆయన పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని తిరిగి వైసీపీ ప్రభుత్వం వచ్చి భరత్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కశింకోట అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. బాబు మాటలు ఏవి నిజం కావని అది మనందరికీ తెలిసిన సత్యం అని తెలిపారు. అందరు గ్యాను గుర్తుపై ఓటేసి భరత్ ను ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు ను గెలిపించాలని కోరారు. సమావేశ అనంతరం 40 మంది యువకులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమావేశంలో తగరంపూడి సూరకత్నం, కలగ చిన్న అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెయ్యి కోట్లతో కోరమండల్ ఫాస్ఫరిక్ యాసిడ్ సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్

విశాఖసిటీ, మే 1, ప్రభాతవార్త

భారతదేశంలోని ను ప్రసిద్ధ వ్యవసాయ పరిష్కారాలు ప్రధాత అయిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఏపీలోని కాకినాడలో ఫాస్ఫరిక్ యాసిడ్ సల్ఫ్యూరిక్ యాసిడ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రాజెక్ట్ కార్యారంభం ప్రారంభించింది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అరుణ్ అలగప్పన్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. న్యూట్రియెంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ శంకర సుబ్రమణియన్ గ్లోబల్ టెక్నాలజీ భాగస్వాములతో కలిసి కీలక ఒప్పందాలపై సంతకం చేశారు. వేయి కోట్లుఅంచనా వ్యయంతో నిర్మిత మయ్యే ఈప్రాజెక్ట్ రెండేళ్లలో ప్రారంభించబడుతుందని అంచనా వేస్తున్నారు. ఐడికంపెనీ బ్యాక్ వార్డు ఇంటి గ్రేషన్ సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది కాకినాడ ప్లాంట్ దిగుమతి చేసుకున్న యాసిడ్ అవసరాలలో 50శాతం కంటే ఎక్కువ భర్తీ చేయడం ద్వారా దాని ఎరువుల తయారీకి ఫాస్ఫరిక్ ఆమ్లం స్థిరమైన సరఫరాలను అందిస్తుంది వర్ధ ఉష్ణ ఉత్పత్తి నుంచి క్లీన్ పెంపొందించడంతో పాటు ఫాస్ఫరిక్ యాసిడ్ తయారీలో క్యాప్టివ్ అవసరాలను తీర్చడానికి 1800 టీపీడీ సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్‌ను సైతం ఏర్పాటు కంపెనీ యోచి స్తోంది.

# విశాఖలో రాజధాని తోనే ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధి

## వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



విశాఖపట్నం,మే 1, ప్రభాతవార్త

విశాఖలో పరిపాలన రాజధాని వస్తున్నందున ఉత్తరాంధ్ర సర్వతోముఖా భివృద్ధి సాధిస్తుంది. అని వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పేర్కొన్నారు. నగ రంలోని సుబ్బలక్ష్మీ నగర్‌లోని గల సుబ్బ లక్ష్మి కళ్యాణ మండపంలో బుధవారం జీవీఎంసీ వర్కర్స్ లేబర్ యూనియన్ గౌవాధ్యక్షుడు ఎం ఆనందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 135ఏళ్ల క్రితం 8గంటలకు పని దినం కోసం పోరా టం చేశారు అని గుర్తు చేశారు. గత టీడీపీ హాయాంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుకు 25వేలు ఇస్తారు. అని తెలిపారు. కార్మికుల పిల్లలకు కూడా నవరత్నాలు ఆరోగ్యశ్రీ, వర్తింపు వైసీపీ మేనిఫెస్టోలో పొందుపర్చారు అని తెలిపారు. విద్యార్థులకు విద్య, వసతి దీవెన ద్వారా ఉన్నత విద్య అందుతోంది ఉత్తరాంధ్ర వెనుకబాటు నుంచి అధిగమించి అభి వృద్ధి కోసం వైసీపీని మళ్ళీ గెలిపించాలని కోరారు. పార్లమెంట్‌లో ఉత్తరాంధ్ర సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశాను అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగం విశేష అభివృద్ధి చెందింది విశాఖలో మెట్రో రైలుప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కానుంది. 200కోట్లతో కైటీ టవర్స్ నిర్మాణం, 17మెడి కల్ కళాశాలలు, ఫిషింగ్ హార్బ ర్‌లు, ఇనార్బిట్ మాల్ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. విశాఖ పోర్టు దేశంలోనే రెండో స్దానంలో ఉంద



న్నారు. ప్రతిపక్షాలు వాలంటీర్లు ద్వారా ఫించన్లు ఇవ్వకుండా అడ్డుకున్నాయి వచ్చే ఎన్నికల్లో కూటమి పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. ఏడు నియోజకవర్గంలోఏ వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించు కోవాలసిన అవసరం వుందన్నారు. విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు మాట్లాడు తూ వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సినీ అఖండ విజయాన్ని అందించి తద్వారా రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోసుకోవాలని పిలుపు నిచ్చారు అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో వైసీపీ గెలిపించాలని అభ్యర్ధించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, సోమేష్, శ్రీనివాస్, లక్ష్మణ నాలుగువేల మంది జీవీఎంసీ వర్కర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

## అబీద్‌నగర్ పార్కును సందర్శించిన కెకెరాజు

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 44వ వార్డు అబీద్‌నగర్‌లో గల పార్కును విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకెరాజు బుధవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన ఒడ్డి సహకారంతో విశాఖనియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా 20సంవత్సరాల క్రితం నుండి కూడా జరగని అనేక సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందని 2004 మాస్టర్‌ప్లాన్ ప్రకారం పలు రోడ్లు ఇతర అభివృదిధ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గంలో 17 వార్డులు ఉంటే 13 వార్డుల్లో ఇప్పటికే రోజంతా మంచినీటి సరఫరా అయ్యేలా దాదాపు పూర్తిచేయడం జరిగిం దని, అలాగే పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందనానరు. ఇప్పుడున్న సబ్‌స్టేషన్ లను అప్డేట్ చేయడమేకాకుండా పోర్ట్ స్టేడియం ఎదురుగా సుమారు తొమ్మిదికోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో కంటైనర్ సబ్‌స్టేషన్ కూడా ఏర్పాటు చేసామన్నారు. త్వరలో ప్రారంభానికి ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. జివిఎంసి ఫ్లోర్ లీడర్ ,నియోజకవర్గ పరిశీలకులు బాణా లశ్రీనివాసరావు, రవీంద్రనాథ్‌టాగూర్, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి వైసిపిలో చేరికలు

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో53వ వారులో బిజెపికి చెందిన 53వ వార్డు బిజెపి మాజీ ప్రెసిడెంట్ కె.భారతి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, మహిళలు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకెరాజు కండువా వేసి పార్టీలోకి అహ్వానించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి ఫ్యాను గుర్తుపై ఓటు వేసేవిధంగా అందరికి తలియచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కె.భారతితోఆటు గిరిజారాణి, బృంద, కరుణ, వినయ్, గోవిందరాజు, ప్రవీణ్, జగదీష్, యశ్వంత్, శ్రీనివాస్, ప్రసాద్,దిలీప్, కుమార్,రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జివిరవిరాజు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారంలో సమర్థుడు పల్లా

## గెలుపుకు కొండయ్యవలస ప్రజలు



అగనంపూడి, మే 1, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు కొండయ్యపలస గ్రామం చిన్న ఆంజేయస్వామి గుడి వెనుక ఉన్న గ్రౌండ్లో టిడిపి బిజెపీ జనసేన పార్టీల సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో గాజువాక నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్ధి పల్లా శ్రీనివాసరావుకి కొండయ్యవలస గ్రామ ప్రజలు అఖండ స్వాగతం పలికి స్దానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్దానిక మహిళలు తిలకం దిద్ది ఆర్తి ఇచ్చి గ్రౌండ్లో జరిగిన సమావేశంలో మేళతాళాలతో సభ వేదికను తీసుకొని వెళ్లి అచ్చట పల్లా శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించారు. సంక్షేమ గురించి స్టీల్ ప్లాంట్ నిర్వాసిత ప్రాంతాలు ఎక్కువ ఉన్నాయని వారి సంక్షేమం గురించి స్టీల్ ప్లాంట్ ప్రభుత్వపరంగా నడపడానికి నిర్వాసిత కాలనీ అభివృద్ధి చేయడానికి ఉక్కు నిర్వాసితులు ఉపాధికి ఇప్పటివరకు ఎంత కృషి చేయడం జరిగిందని గెలిచిన అనంతరం మరింత బాధ్యతగా కృషిచేయడం జరుగుతుందన్నారు. నేను గెలిచిన వెంటనే టోల్గేట్ తొలగిస్తానని అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన పనులు తప్ప వైసీపీ పాలనలో అగనంపూడి అభివృద్ధికి చేసిన పనులు శూన్యమని అన్నారు. ఎర్రదెబ్బల వద్ద ఉన్న ఎస్సీ బీసీలకు స్థలం కేటాయిస్తే వారికి సరైన న్యాయం చేయకుండా ప్రవేటు వ్యక్తులక ఇఆ భూమిని వైసీపీ ని నాయకులు, ధారా దత్తం చేసారు. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్య పరిష్కరిస్తానని అన్నారు. ఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ వైసీపీ ప్రభుత్వం కార్మిక రంగానికి గుర్తింపు లేదని భవన కార్మికుల సంక్షేమం గురించి వసూలు చేసిన కోట్లాది రూపాయల సెస్ సోము ్మను దారి మళ్లించారని ఎన్డీఏ ప్రభుత్వాని అదికారంలోకి తీసుకు వచ్చాదు. కొండయ్య వలస తెలుగుదేశం పార్టీ నాయకులు బలిరెడ్డి సూర్యప్రకాష్, మాట్లాడుతూ గ్రామంలో ఉన్న కళ్యాణ మండపంఆర్ నెంబర్ సమస్యలు ఉక్కు నిర్వాసితులకు ఉపాధి విషయములో తమరు కృషి చేయాలని కోరారు. జీవీఎంసీ 85వవార్డు తెలుగు యువత అధ్యక్షుడు బండారు చందురమేష్ సభ అధ్యక్షత న జరిగిన సమావేశంలో టిడిపి నాయకులు క్రరిదశాంధ్ర గంతోరు అప్పారావు జనసేన పార్టీ నాయకులు గవర సోమశేఖర్ బిజెపి నాయులు కోసూరి తాతారావు జనసేన వీర మహిళలు పట్టా పైడి రత్నం కర్రీ అప్పారావు, బిజెపీ నాయకులు బుదిరెడ్డి అప్పారావు దొక్కార మేష్, పామల వసంతరావు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భవననిర్మాణ కార్మిక నాయకులు సాయిన అప్పారావు పొట్లూరి సత్తిబాబు టిడిపిలో మరి కొంతమంది జనసేన పార్టీలో కలవడం జరిగింది.

# సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి

జగదాంబ, మే 1, ప్రభాతవార్త

మంచికి పట్టం కట్టండి-సమస్యల నుండి దూరం కండని పెందుర్తి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. విశాఖ నగరాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపించడంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 95వ వార్డు పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్ ప్రాంగణంలో నిర్వహించిన నిర్వాసితుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా సంపదను సృషించకుండా, రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం అధోగతిపాలు చేసిందన్నారు. అమరావతిలో 33వేల ఎకరాలు సేకరించినా రాజధాని భవితమ్యం అగమ్యగోచరం అయ్యిందన్నారు. విశాఖ రైల్వేజోన్‌కోసం 50 ఎకరాలుప్రభుత్వం సమకూర్చలేకపోవడం విచారకరమన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై స్పష్టత కరువైందన్నారు. తాను ఎమ్మెల్యేగా రెండుసార్లు నిజాయితీతో పనిచేసానని, ప్రస్తుతం జనసేన అభ్యర్థిగా గాజుగ్లాసు గుర్తుపై పోటీచేస్తున్నానన్నారు. ముందుగా కంఫర్ట్ హోమ్స్ ఫ్లాట్ ఓనర్స్ అధ్యక్షులు వివిరమణమూర్తినివాసితులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పంచకర్లకు వివరించడంతో సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషిచేస్తానన్నారు.

# పలు ప్రాంతాల్లో మేడే వేడుకల్లో పాల్గొన్న వంశీకృష్ణ శ్రీనివాస్

## 35వ వార్డులో మేడే సందర్భంగా అల్లూరి సీతారామరాజుకు పూలమాలలు - మజ్జిక పంపిణీ చేసిన వంశీ కృష్ణ - మేడే శుభాకాంక్షలు తెలియజేసిన వంశీకృష్ణ

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస మేడే సందర్భంగా పలు ప్రాంతాల్లో జరిగిన మేడే వేడుకలు పాల్గొన్నారు. 35వ వార్డు పూర్ణామార్కెట్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కార్మిక సోదరులతో కలిసి మేడే వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఏవిఎన్ కాలేజీ వద్ద కోరుకొండ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొని భవనకార్మికకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికులంతా ఆరోగ్యంగా ఒక సంపదలతో బాగుండాలని అకాంక్షించారు. అనంతరం కార్మికులుతో కలిసి ఫోటో దిగారు కార్మికనాయకులు టిడిపీ బీజేపీ జనసేన నాయకలు పాల్గొన్నారు.



# వైసీపీలో చేరిన బర్మాక్యాంపు అయ్యప్ప నివాసుల సంక్షేమ సేవా సంఘం నాయకులు

## కె కె రాజు సమక్షంలో వైసీపీ తీర్థం

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు బర్మాక్యాంపు అయ్యప్ప నివాసుల సంక్షేమ సేవా సంఘం సభ్యులు, నాయకులు వైసీపీ పార్టీలో చేరారు. వీరికి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుంచి కూడా ఉన్న అనేక సమస్యలను ఈ ప్రభుత్వంలో పరిష్కరించడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గెలిపించే విధంగా ప్రజలకు వివరించారని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, పార్టీ నాయకులు జి వి రమిరాజు బొగ్గు శ్రీను, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత బొడ్డేటి అనురాధ బర్మాక్యాంపు అయ్యప్ప నివాసుల సంక్షేమ సేవా సంఘం ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు, సెక్రటరీ ఆర్ సతీష్, జనరల్ సెక్రటరీ కె గోవిందరాజులు, క్యాషియర్ డి మోహన్‌కుమార్, అడ్వవైజర్ సిహెచ్ విశ్వనందన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దనరాజు నూకరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆడారికి ప్రజల్లో ఆదరణ పెరిగింది

## ఆడారి సతీమణి ఆడారి మాలతి


విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త



పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కి ప్రజల్లో ఆదరణ పెరిగిందని ఆనంద్ సతీమణి ఆడారి మాలతి అన్నారు. ఎక్కడికి వెళ్ళినా, జనం బ్రహ్మరథంపడుతున్నారని పేర్కొన్నారు. 92వ వార్డు కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, వార్డు అద్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను ప్రజలకు అందింన ఆమె ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తిచేసారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. గత రెండున్నరేళ్ళుగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూడాలని తెలిపారు. ఆయా వార్డుల్లో పేద్ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఆడారిని ఎమ్మెల్యేగా గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి మాజీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ఆడారి ఆనంద్‌కుమార్ మంచితనమే పశ్చిమలో విజయాన్నిస్తుందన్నారు. నియోజకవర్గం ఇన్‌చార్జిగా వచ్చిన నాటి నుంచి విస్తృతంగా పర్యటించి, ప్రజల సమస్యలు తెల్సుకుని ప్రజా మన్ననలు పొందారని, ఆయన చేస్తున్న సేవలు ఎమ్మెల్యేని చేస్తున్నాయని తెలిపారు. ఈ ప్రచార కార్యక్ర మంలో పలువురునేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనింటి ఆడపడుచు బొత్స ఝాన్సీ గెలిపిద్దాం..!

## వైసీపీ సీనియర్ నేత పోతు సత్యనారాయణ



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ స్దానికత్వం పైనా ఆమె చరిత్రపైనా వస్తున్న కామెంట్ల పై వైసీపీ నేత పోతు సత్యనారాయణ ఓ ప్రకట నలో ఖండిచారు వస్తావనికి బొత్స సత్యనారాయణ ను మించి ఆమె ప్రజలకు సేవచేస్తారని స్పష్టం చేశారు. ఇంటికి వచ్చిన వారిని అప్యాయంగా పలకరించడం బాదితులు చెప్పే సమస్యల్ని సావధానంగా వినడం ఆమెకు నిత్యకృత్య మన్నారు. ఈపరిష్కారం అన్నది తన వల్ల కాకపోతే వెంటనే సత్తిబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం ఆమె తన భ్యాదతగా భావిస్తా రన్నారుఅలాగే కుంటు ంబ పెద్దగా అందర్నీ ఒకే తాటిపై నడిపిస్తుంటారని కొనియాడారు. హైకోర్టులో న్యాయవాదిగా రిజిస్టరయ్యారని ఆంద్రా యూనివర్సీటీలో పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ పొందారని గుర్తు చేశారు. పార్లమెంట్ సభ్యురాలిగా రెండుమార్లు ఆమె గెలిచి అనేక సమస్యలపై పరిష్కరించగలిగరన్నారు.

### కేంద్రమంత్రి అయ్యేవారు:

వాస్తవానికి ఆమె కేంద్రమంత్రి అయ్యేవారిని అయితే అప్పటికే ఏపీలో బొత్స సత్యనారాయణ మంత్రిగా ఉండడంతో ఆ పదవి తృటిలో తప్పిపోయినదని పోతు సత్యనారాయణ గుర్తు చేశారు. ఇక ఆమె స్దానికతపై కొంతమంది ప్రశ్నిస్తున్నారని ఆమె విశాఖ నగరంలో రాంనగర్‌లో జన్మించారని ఇక్కడే చదువుకునాన రన్నారు. ఆమె ఇక్కడ ఎంపీకి పోటీ చేసేందుకు ఇంకేం అర్హతలు కావాలని ప్రశ్నించారు. గతంలో విశాఖలో పోటీ చేసిన పురందేశ్వరి నేదురు మల్లి జనార్ధనరెడ్డి కంభం పాటి హరిబాబు ఎంవీవీఎన్ మూర్తి సుబ్బారామిరెడ్డి తదితరులది విశాఖా అని ప్రశ్నించారు కనీసం ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారు కూడా కాదని స్పష్టం చేశారు. అయితే వారందరిలో టీఎస్సార్ తీరే వేరని ఆయన విశాఖకు చేసిన మేలును ఎవరూ మర్చిపోలేరని ఆయన అందరివాడంటూ కొనియాడారు. విశాఖ వాసులంతా విజ్ఞతతో ఆలోచించి ఝాన్సీ లాంటి విద్యావేత్తను ఎంపీగా గెలిపించి విశాఖ అభివృద్ధిని కోరుకుందామని పోతు సత్యనారాయణ కోరారు.

# డా.బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ ఆవార్డు అందుకున్న దల్లి కామేశ్వరరావు



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

విశాఖకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ప్రజాస్వామ్యవాది దల్లి కామేశ్వరరావు ప్రతిష్టాత్మక డాక్టర బి ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. మదర్స్ ఫౌండేషన్, మెగా సిటీ నవకళ వేదిక, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన జస్టిస్ శ్యాంప్రసాద్ రిటైర్డ్ తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళా భరణం కృష్ణమోహన్ ప్రొఫెసర్ డికె రెడ్డి, ప్రముఖ న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ చేతుల మీదుగా దల్లి కామేశ్వరరావు అవార్డు అందుకున్నారు. ప్రముఖ సమాజసేవకుడిగా పేరొంది ఉత్తరాంధ్ర జిల్లాల్లో అనేకమంది పేద యువతకు విద్య ఉద్యోగాలు విషయంలో ఆర్ధికంగా చేయుట అందిస్తున్నప కారణంగా ఆయనను అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అతిధులు ఆయనను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం జ్ఞాపికలు బహుకరించి అభినందనలు తెలిపారు.

## నా పేరు బొత్స ఝాన్సీ...మీ ఆడపడుచును ఆశీర్వదించండి

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

నా పేరు బొత్స ఝాన్సీ నేను మీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అంటూ తనను పరిచయం చేసుకుంటూ వినూత్న శైలిలో ప్రచారం నిర్వహించారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ విశాఖ దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తో కలిసి 29వ వార్డు ప్రకాష్‌రావుపేట లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న వివరాలను మహిళల నుంచి అడిగి తెలుసుకుంటూ మీకుటుంబానికి మేలు జరిగిందనుకుంటే .జగనన్న కు అండగా నిలబడి ఎన్నికల్లో ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న బట్టల దుకాణం కళ్లజోళ్ల షాపు ఇళ్ళు ఇలా ప్రతి చోట మహిళలు తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మోహంలో చిరునవ్వుతో సమాధానమిస్తూ జగన్నకు తమ మద్దతు ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. ఈప్రాంతంలో ని అన్ని వీధిల్లోనూ సుమారు గంటన్నపాటు పాదయాత్ర ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా కరపత్రాలు ఇస్తూ విశాక అడపడుచుగా తనకు స్థానికంగా అందరికీ అందుబాటులో ఉంటే వాసుపల్లి గణేష్‌కుమార్ లకు ఎని్నకల్లో ఓటేసి గెలిపించాలని బొత్స ఝాన్సీ కోరారు. బొత్స ఝాన్సీ పాదయాత్రగా తమ ఇంటి ముందుకు వచ్చిన సందర్భంగా స్థానికులు మహిళలు కొంత మంది హారతులివ్వగా కొంతమంది కొబ్బరి నీళ్లచ్చి సాదరంగా తమ అబిమానాన్ని వ్యక్తం చేశారు. ఈప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్ధి వాసుపల్లి గణేష్‌కుమార్, ప్రతి ఇంటి వద్ద ఆగి అందరితో మాట్లాడుతూ తనకు బొత్స ఝాన్సీ కి మద్దతు పలికి ఎన్నికల్లో గెలిపించాలంటూ అభ్యర్ధించారు. విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు రెల్లి కార్పొరేషన్ ఛైర్మన్ తదితరలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దినప్పుడే పారిశ్రామిక ప్రగతి

7వ పేజీ తరువాయి..



ఆయన పాల్గొని ప్రసంగించారు దాదాపు 13లోల కోట్ల కు ఫైగా రేణ సమీకరణ్ర చేసిన ఆం ధ్రప్రదేశ్ పరిస్థితి ప్రస్తుతం వెంటిలేషన్ పై ఉన్నట్లుగా ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ప్రకటించిన రాయితీలను సహితం ఏటా చెల్లించకపోడంతో స్టార్టప్ కంపెనీలు విశాఖ నుంచి హైదరాబాద్ కు తరలివెళ్లిపోయిని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో దావోస్ వెళ్ళి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్శించే ప్రయత్నం జరిగిందనితర్వాత వచ్చిన ప్రభుత్వం దీనిపై దృష్టి సారించకపోడంతో పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చాయన్నారు. స్థానిక పరిశ్రమలను ప్రోత్సహిస్తూ నిర్వహణ వ్యయం తగ్గేలా ప్రభుత్వం సహకరించగలిగితే కొంతవరకూ మేలు జరిగగిట్లేన్నారు. విశాఖ లో పారిశ్రామికి మౌలిక సదుపాయాల వృద్ధి పై ప్రణాళిక రూపొందించుకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని లేదంటే బెంగళూరు హైదరాబాద్ తరహా సమస్యలు ఎదురవుతాయనానరు పారిశ్రామిక వేత్తలతో తరచు సామావేశమై వారి సూచనలు పాటించడం ద్వారా విశాఖ అభివృద్ధి లో వారిని భాగస్వాము ్యలను చేయాలనేది తమ లక్ష్యం అని శ్రీభరత్ పేర్కొన్నారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండిబాబ్జి మాట్లాడుతూ విశాఖలో ఫార్మాసిటీ హెల్త్ సిటీ, మెడ్ టెక్ జోన్ క్రియా పరిశ్రమ వంటివి చంద్రబాబు నాయుడు చొరవ తోనే సాధ్యపడ్డాయన్నారు. ఫిన్‌టెక్ వేలీ మూసివేత మెట్రో ప్రాజెక్ట్ వంటివి మూడు నెలల కిందట డిపిఆర్ తయారు చేసి పంపడం ప్రభుత్వం వైఫల్యం అన్నారు. అపార అవకాశాలున్నా పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. దేశంలో అగ్రేణి నగరంగా అబివృద్ధి చెందడానికి పారిశ్రామికంగా ప్రగతి సాధించడానికి అవకాశాలున్నప్పటికి నిదుల కొరత వల్ల ప్రాజెక్టులు పరిశ్రమలు చేజారిపోతున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామిక వేత్తల ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు చేతల మీదుగా ప్రారంభం అయిన ఆదానీ డేటా సెంటర్ కు భోగాపురం ఎయిర్ పోర్టుకు తిరిగి శంఖు స్థాపనలు చేయడం మినహా విశాఖ ప్రగతికి చర్యలు లేవన్నారు. ప్రధాన మంత్రి గతి శక్తి కార్యక్రమాన్నిప సద్వినియోగం చేసుకోవాలని విశాఖలో షీలా నగర్ నుంచి అగనమ్‌పూడి వరకు ఆనందపురం వరకు రహదారుల విస్తరణ చేపట్టాలని నిపుణులు సూచన చేశారు. విశాఖలో ఇండస్ట్రీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలన్నా సూచనలు చేశారు. విశాఖలో ఇండస్ట్రీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలన్న సూచనలను చేశారు. ఏ విధమైన వివక్షతలు లేకుండా పారిశ్రామిక వేత్తల తమ అభిప్రాయాలను వెల్లడించే వాతావరణం ఉండాలన్నారు. పరిశ్రమలలో చేరే యువతకు నైపుణ్య భరించాలని సూచనలు చేశారు. పారిశ్రామిక నిపుణులు ఫైడా కృష్ణప్రసాద్ ఓ నరేష్‌కుమార్ శ్రావణ్ షిప్పింగ్ అధినేత డా.సాంబశివరావు ఐటి రంగ ప్రతినిధులు సుబ్బారావు శివకుమార్ సుధీర్ డాక్టర్ రాధాకృష్ణ లతో పాటు ఫార్మా వైద్యం షిప్పింగ్ చిన్న పరిశ్రమల రంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## పవన్ బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు భారీగా తరలి రండని దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం శివాజీ పాలెం లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం సాయంత్రం పూర్ణ మార్కెట్ జంక్షన్ లోని దుర్గాలమ్మ గుడి వద్ద పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఆరు గంటలకుమొదలయ్యే ఈసభకు ప్రజలు జనసైనికులు , వీర మహిళలు బిజెపీ టీడీపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఉమ్మడి మేనిఫోస్టో అందరి ఆదరణ పొందుతుంది అన్నారు. అద్భుతమైన ఈ మేనిఫెస్టో చూసి జగన్ దిమ్మతిరిగే మతి చెడి అసాధ్యమైన హామీలు ఇస్తూ ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. మేధావులు కూడా హర్షం వ్యక్తం చేస్తూనా ్నరన్నారు రాష్ట్ర భవిష్యత్తు మార్చే మేఙఫెస్టోను ప్రజలంతా చదవాలన్నారు. జగన్ పోలవరం పూర్తి చేస్తాను ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ నిదులు ఇస్తామని అసెంబ్లీలో అబద్దాలు ఆడుతూ తొడ కొట్టడం ప్రజలంతా గమనించారని ఆందరికి జగన్ సంగతి అర్ధమైంది అన్నారు. అప్పులు ఊడి లో రాష్ట్రాన్ని ముంచేయడం తప్ప జగన్ చేసింది ఏమీ లేదన్నారు. నియోజకవర్గంలో అడుగడుగునా జనసేనకు అపూర్వ ఆదరణ లభిస్తోంది అన్నారు. కుట్రలు చేసి కామన్ సింబల్ చేసేందకు జరిగిన ప్రయత్నాన్ని అడ్డుకున్నామని జనసేన పార్టీకి మాత్రమే గ్లాసు గుర్తు కేటాయించడం హర్షినీయమన్నారు. దక్షిణ మత్స్యకార నాయకులు చీకటి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చంద్రబాబు ప్రతి వర్గాన్ని ఆకట్టుకునే విధంగా మేనిఫెస్టో రూపొందించారు. అన్నారు. ఐదుఏళ్ళలో మంచి పరిపాలన అందించేందుకు దోహద పడుతుంది అన్నారు. మత్స్యకార నాయకుడు చీకటి రమేష్ మాట్లాడుతూ పవన్ కళా ్యణ్ బహిరంగ సభకు అందరూ హాజరయ్యి ఆయన ప్రసంగానిన వినాలని కోరుకుంటున్నానన్నారు.

## జగనన్నను మళ్లీ సీఎం చేయడమే మన లక్ష్యం

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

వైఎసాఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు జీవీఎంసీ 48వ వార్డులో ఇంచార్జి నీలిరవి ఆద్వర ్యంలో బాపూజీనగర్, రామకృష్ణ నగర్ కాలనీ శ్రీనివాస నగర్ జైభరత్ నగర్ ఇందిరానగర్ -5 వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా హారతులు ఇచ్చి స్వాగతించారు. ఈసందర్భంగా గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అబివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిసహకారంతో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా ఈ ప్రాంతంలో దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న అనేక పనులను పూర్తి చేయడం జరిగిందని ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లను నాణ్యమైన విద్యుత్తు 24/7వాటర్ సప్లైతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరిగిందన్నారు కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిమరోసారి ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, 49వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, పార్టీ నాయకులు జివిరవిరాజు, బొగ్గు శ్రీను , పలు కార్పొరేషన్ ఛైర్మన్ డైరెక్టర్లు పార్టీ శ్రేణులు 48వ వార్డు సీనియర్ నాయకులు మహిళలు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్నది టిడిపి ప్రభుత్వమే

7వ పేజీ తరువాయి..

రావాలి, పథకాలు అందుబాటులోకి వచ్చి సుభిక్ష పాలన రావాలంటే ఎంపి, ఎమ్మెల్యే ఇద్దరు టిడిపి అబ్యర్థులే గెలిచేలా ఓట్లు వేయాలన్నారు. వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ప్రజల కష్టాలు, నష్టాలు పట్టని వైసిపి దోపిడీ దారుడు ఆ పార్ట తరుపున ఎమ్మెల్యే అయిపోయి తూర్పులోని ప్రజల ఆస్తుల్ని పూర్తిగా దోచేసి ప్రధాళికతో సిద్ధం అయిపోయారన్నారు. ఇక్కడి ప్రజలు తెలివైన వారని, వైసిపి నాయకుల మాటలకు మోసపోకూడదని డిసైడ్ అయిపోయారన్నారు. మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, 11వ వార్డు అధ్యక్షుడు ఒమ్మి సన్యాసినాయుడు, 12వ వార్డు రాజారావు, సుమారు 300 మంది అభిమానులు ప్రచారంలో నినాదాలతో హోరెత్తించారు.

## టికెఎం రుమియన్ ఇసిఎన్‌జి బుకింగ్‌లు 5 నుంచి ప్రారంభం

జగదాంబ, మే 1, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) సోమవారం అధికారికంగా టొయోటా రుమియన్ యొక్క కొత్తగ్రేడ్ జీఎటి ధరతోపాటు ఈసిఎన్‌జి బుకింగ్‌లను తిరిగి తెరిచినట్టు అధికారికంగా ప్రకటించింది. టికేయం యొక్క తాజా ఆఫరింగ్‌ను అత్యంత ఆకర్షనీయమైన ఎక్స్‌షోరూం వద్ద పదమూడు లక్షల డెలివరీలు ఈనెల 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ,11 వేలురూపాయలు బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్‌చేసుకోవచ్చునని టికెయం వైస్‌ప్రెసిడెంట్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, శబరిమనోహర్ తెలిపారు.టోయోటా రూమియన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. జిఎటి వేరియంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవడ్డాయన్నారు. ఆగస్టు 23లో విడుదల చేసినప్పటి నుండి టయోటా రూమియన్ కస్టమర్‌లలో ఉత్సాహాన్ని సృష్టించిందన్నారు.

## టీడీపీ ఎలక్షన్ కో ఆర్డినేటర్లుగా నియామకం

విశాఖపట్నం,మే1 ప్రభాతవార్త:

టీడీపీ ఎలక్షన్ కో ఆర్డినేటర్లుగా నియమిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అదేశాల మేరకు గాజువాక కు చెందిన టి.హర్షవర్ధన ప్రసాద్‌ను అరుకు పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్తగా , భీమిలి నియోజవర్గంకు చెందిన కోరాడ రాజబాబును పాతపట్నం నియోజవర్గం ఎన్నికల సమన్వయకర్తగా నియమిస్తున్నట్లు తెలిపారు.

## నేడు 31 మండలాల్లో తీవ్ర వడగాల్పులు

విశాఖపట్నం,మే1 ,ప్రభాతవార్త:

నేడు 31 మండలాల్లో తీవ్రవడగాల్పులు ,234 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ,శుక్రవారం 30 మండలాల్లో తీవ్రవడగాల్పులు తోపాటు 121 మండలాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

**నేడు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు 31**

శ్రీకాకుళం 5, విజయనగరం -15, పార్వతీపురంమన్యం 8, ప్రకాశం-2, అల్లూరి సీతారామరాజు ఒక మండలంలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. నేడు వడగాల్పులు 234 మండలాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. శ్రీకాకుళం -15, విజయనగరం -10, పార్వతీపురం మన్యం7, అల్లూరిసీతారామరాజు 9, విశాఖపట్నం 1, అనకాపల్లి 15 మండలాలలో వీచే అవకాశం ఉంది. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లోనే ఉండాలని ఎండదెబ్బ తగలకుండా టోపి,గొడుగు,టవల్,కాటన్ దుస్తులు ఉపయోగించాలని తెలిపారు. వృద్దులు, గర్భిణీలు,బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని గుండెజబ్బులు ,షుగర్,బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని విపత్తుల సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు.

## ప్రతిభావంతులైన ఎన్‌సీసీ క్యాడెట్లకు సత్కారం

విశాఖపట్నం,మే1 ప్రభాతవార్త :



తెలుగురాష్ట్రాలలో గల ఎన్‌సీసీ క్యాడెట్లు ,సిబ్బందికి డీజీ ఎన్‌సీసీ సత్కరించారు. లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్‌పాల్ సింగ్ ,డైరెక్టర్ జనరల్ డైరెక్టరేట్ ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ లలోగల సిబ్బందికి డిప్యూటి జనరల్ ఎయిర్ కమోడోర్ వివిఎమ్ రెడ్డి ద్వారా సమాచారం అందించారు. ఎన్‌సీసీ డైరెక్టరేట్ సికింద్రాబాద్‌లోని క్యాడెట్‌లు డీజీ కి గార్డ్ ఆఫ్ ఆనర్ అందించారు. డైరెక్టరేట్ యొక్క పరిపాలనా శిక్షణా కార్యకలాపాలను సమీక్షించారు. మంచి సమరిటన్‌లుగా మారాలని దేశ ప్రగతికి పాటుపడాలనే సందేశాన్ని పౌరులకు తెలియజేయడంలో క్యాడెట్‌లు చేపడుతున్న సామాజిక సేవ దేశ నిర్మాణ కార్యక్రమాలను డీజీ ప్రశంసించారు. నషాముఖి అభియాన్ వంటి సామాజిక కారణాల కోసం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో క్యాడెట్‌లు చురుకుగా పాల్గోనడం డ్రగ్స్ ఆల్కహాల్‌కు వ్యతిరేకంగా డ్రైవ్ , అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం, స్వచ్ఛ భారత్ అభియాన్, వునీత్ సాగర్ అభియాన్ రక్తదాన శిబిరాలు కూడా డీజీ ప్రశంసించారు. రక్షణ మంత్రిత్వశాఖ మంజురు చేసిన 24,640 ఖాళీల పెంపుదలతోపాటు ంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల్లో ఎన్‌సిసి విస్తరణ ప్రణాళికపై డిజీకి వివరించారు. డీజీఎన్‌సీసీ ప్రతిభావంతులైన క్యాడెట్‌లతో సంభాషించారు. వివిధ శిక్షణా కార్యకలాపాలు విజయాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు డైరెక్టరేట్‌ను ప్రశంసించారు. డీజీ వైరస్ మైక్రోలైట్ సిమ్యులేటర్ ,ఏరోమోడలింగ్ సిమ్యులేటర్‌లను సందర్శించారు.

## డివిజన్ 1లో ముగిసిన కబడ్డీ పోటీలు

విశాఖపట్నం,మే1 ప్రభాతవార్త:



ఈస్ట్‌కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి డివిజనల్ స్పోర్ట్స్ ఫెస్టివల్ జోరుగా సాగుగింది. స్పోర్ట్స్ గత నెల 5 నుండి ఈ నెల 9 వరకు పురుషుల రైల్వే ఉద్యోగుల కోసం 13 ఈవెం ట్‌లలో నిర్వహించబడుతుంది. మహిళా రైల్వే ఉద్యోగులకు ఎనిమిది ఈవెంట్‌లు ఉన్నాయి. మెడికల్ డిపార్టుమెంట్ ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్ ,ఇంజినీరింగ్ డిపార్టుమెంట్ ,కమర్షియల్ డిపార్టుమెంట్ ,ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ ,మెకానికల్ డిపార్టుమెంట్ ,పర్సనల్ డిపార్టుమెంట్, కన్స్ట్రక్షన్ డిపార్టుమెంట్ ,టెలికాం డిపార్టుమెంట్ ,మెకానికల్ (డిఎల్‌ఎస్) డిపార్టుమెంట్ వంటి వాల్తేరు విభాగంలో పాల్గొనే వివిధ విభాగాలు, ఎలక్ట్రికల్ (ఓపి) విభాగం, (టీఆర్ఎస్) విభాగం, ఎలక్ట్రికల్ (టీఆర్‌డి) విభాగం, ఆర్‌పి ఎఫ్, సేఫ్టీ డిపార్టుమెంట్ , స్టోర్స్ డిపార్ట్‌మెంట్ క్రీడోత్సవంలో పాల్గొంటాయి. కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో పురుషుల విభాగంలో 10 విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 14 జట్టు , మహిళల విభాగం లో 8 విభాగాల నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. బుధవారం వాల్తేరు రైల్వే స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లలో పురుషుల ఛాంపియన్‌షిప్ ఎలక్ట్రికల్ (ఆపరేషన్స్) 36-28 పాయింట్ల తేడాతో మెకానికల్ (క్యారేజ్ అండ్ వ్యాగన్) 38-34 పాయింట్లతేడాతో సివిల్ ఇంజనీరింగ్ జట్టుపై టైటిల్‌ను గెలుచుకుంది.

## విజయనగరం స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం

విశాఖపట్నం,మే1 ప్రభాతవార్త:



వాల్తేరు డివిజన్‌లోని డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ బుధవారం విజయనగరం స్టేషన్‌ను తనిఖీచేశారు. విజయనగరం - విశాఖపట్నం సెక్షన్‌లో ప్రయాణీకుల సౌకర్యాలు, నిర్వహణ పనులు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించారు. ఏడీఆర్ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్‌కుమార్‌గుప్తా ,భద్రత సిగ్నల్ అండ్ టెలికాం ,కమర్షియల్ సివిల్ ఇంజినీరింగ్‌తో సహా వివిధ శాఖలకు చెందిన సీనియర్ అధికారులతో పాటు డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు వ్యూహాత్మక ప్రణాళిక కార్యక్రమాలను నిశితంగా సమీక్షించారు. డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సిబ్బంది లాబీ స్టేషన్ భవనసౌకర్యాల మెరుగుదల వంటి వివిధ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఈ మెరుగుదలలు ప్రయాణీకుల ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి. దూసి - పొందూరు మధ్య త్రూ ఫార్మేషన్ ట్రీట్‌మెంట్ పనులను కూడా ఆయన పరిశీలించారు. ఆయన పర్యటనలో డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ చేసే ప్రశంసనీయమైన చొరవల నిమగ్నమైన వాలంటీర్లు ,రైల్వే సిబ్బంది కృషిని అభినందించారు. ఆయన తనిఖీలో భాగంగా డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ,విజయ నగరం-విశాఖపట్నం సెక్షన్‌లో ప్రయాణీకుల సౌకర్యాలు మౌలిక సదుపాయాల అభివృద్ధిని పెంపొం దించే లక్ష్యంతో కూడిన విండో ట్రైలింగ్ తనిఖీ , భద్రతా తనిఖీలు సమగ్ర సమీక్షను నిర్వహించారు.

## టీడీపీ మేనిఫెస్టో ప్రజలను మోసం చేసేందుకే



ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాఖపట్నం,మే1 ప్రభాతవార్త:

టీడీపీ,జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను విదుల చేశారని అది ప్రజాగళం కదాని ప్రజలను మోసం చేసేవిధంగా ఉన్నాయని రాష్ట్ర ప్రజలు నవ్వు కుంటున్నారని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ కా ్యంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను మళ్ళీమోసం చేస్తారా అని గతంలో సుమారు 6వందల హామీలు ఇచ్చారని అందులో ఏమి ఏమీ నెరవేర్చాలేదని ఆమె దుయ్యబట్టారు. చంద్రబాబు అంటేనే అపద్దం అని ఆయన ఎప్పుడూ నిజం చెప్పాడని ఆమె ఎద్దేవాచేశారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో లో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చారని చంద్రబాబు గ్రాఫిక్స్ లో చూపిస్తే జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణాభివృద్ధి చూపిస్తూందని తెలిపారు. 2014లో రైతు రుణమాఫి చేస్తామని చెప్పి చేశారా అని ప్రశ్నించారు. అప ్పుడు రైతులకు మోసంచేసిన చంద్రబాబు ఇప్పుడు డ్వాక్రా మహిళలకు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. చంద్రబాబు పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పుడు తిరిగి ఉద్యోగాలు ఇస్తామని చెప్పుకుంటూ తిరుగుతున్నారని అసలు ప్రకటించిన మేనిఫెస్టోని వెబ్‌సైట్‌లో ఉంచుతారా అని ప్రశ్నించారు. గతంలో మేనిఫెస్టోని వెబ్‌సైట్‌లో నుంచి తీసేశారని ఆమె గుర్తుచేశారు. మీరు ఇచ్చిన గ్యారెంటీలకు మోడీ ష్యూరిటీ లేదని చెప్పగనే చెప్పుతున్నారని అందుకే మేనిఫెస్టోలో మోడీ ఫోటో కూడా వేయవద్దని చెప్పారని ఆమె ఆరోపించారు. ఈ కూటమికి ఓటు వేస్తే ప్రజల భవిష్యత్తు నాశిన మైపోయినట్లే నని ఆమె ఓటర్లకు సూచించారు. మీ ఇంటో ్ల మంచి జరిగితేనే ఓట్లు వేయ్యండి అనే దమ్మున్న వ్యక్తి రాష్ట్ర సీఎం అని అటువంటి ధైర్యమున్న వ్యక్తులు రాష్ట్రానికి కావాలని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ కంటి ఆసుపత్రికి పరికరాల అందజేత

విశాఖపట్నం,మే1, ప్రభాతవార్త:

ఆంధ్రవైద్యకళాశాల 1951వ సంత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని డా.మద్దిమిశెట్టి అమృతవల్లి తాయారమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమార్తె రెడ్నం చంద్రకళారావు, అల్లుడు డా.రెడ్నం వెంకట కృష్ణారావులు రూ41 లక్షల విలువ కలిగిన ఆధునిక పరికరాలను విశాఖ ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రికి సమకూర్చారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందించే నిమిత్తం ,పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు శస్త్ర చికిత్స నైపుణ్యాలను బోధించేందుకు గాను బెంగుళూరులోని మెడిటెక్ సూచనల మేరకు డా.ఆర్ఎస్‌పిఆర్ ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రికి పరికరాలు కొనుగోలు చేసి అందజేశారు. ఈమేరకు చంద్రకళారావు భర్త డా.రెడ్నం వెంకట కృష్ణారావు బుధవారం జిల్లా కలెక్టరేట్ లో డా.ఎ.మల్లికార్జునను కలిసి రూ.41 లక్షలతో సమకూర్చిన పరికరాల జాబితాతోపాటు ఇతర వివరాలతో కూడిన నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దాతలను అభినందించి ధన్యావాదములు తెలియజేశారు.

## వలసలతో నిండుతున్న టిడిపి

నక్కపల్లి/ పాయకరావుపేట మే1, ప్రభాతవార్త

టిడిపి పట్ల పెద్ద ఎత్తున ఆకర్షితులై రోజురోజుకీ చేరే వారితో పాయకరావుపేట నియోజకవర్గంలో చర్చనీయం అవుతుంది. క్రిష్ లేఔట్ వద్ద ఉన్న పార్టీ కార్యాలయానికి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి టిడిపిలో చేరేందుకు పెద్ద ఎత్తున వస్తున్న వివిధ పార్టీల వలసవాదుల నుంచి అభ్యర్థి అనిత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి పాయకరావుపేట నియోజకవర్గం లోని గోపాలపట్నం నక్కపల్లి, ఎస్.రాయవరం మండలంలోని పెట్టి గొల్లపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికి నువ్వు మా ఆడపడుచులు నిన్ను ఆదరించే బాధ్యత మాకు ఉందంటూ ఎదురుపడి పోలవరం కురిపిస్తూ స్వాగతం పలికి వారి గుమ్మాల్లోకి ఆహ్వానించారు. ఇది ఒక భాగం అయితే గోపాలపట్నం తో పాటు పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున పార్టీలో ఆకర్షితులై రావడంతో వారి కండువా లేసి ఆహ్వానించారు.

## గంటా శ్రీనివాసరావు, సీఎం రమేష్, అనితలను సత్కరించిన కాపు నాయకులు





నక్కపల్లి, మే1 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి కేంద్రంగా క్రిష్ లేఔట్ వద్ద బుధవారం నిర్వహించిన కాపు సామాజిక వర్గాల టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో నియోజక వర్గానికి చెందిన కాపు నాయకులు సమావేశం హాజరైన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, బిజెపి అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్, ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వంగలపూడి అనితులను ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో తోట నగేష్, గెడ్డం బుజ్జి, కొప్పిశెట్టి, వెంకటేష్ కొప్పిశెట్టి బుజ్జి, కొప్పి శెట్టి కొండబాబు, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ, తోలేటి శీను ఉన్నారు.

## గంటాను సత్కరించిన వంగలపూడి అనిత..

నక్కపల్లి, మే1 ప్రభాతవార్త



నక్కపల్లిలో ఎన్నికల ప్రచార నేపథ్యంలో బుధవారం కాపు సామాజిక వర్గాల ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

## ఘనంగా మే డే



నక్కపల్లి, మే1 ప్రభాతవార్త

కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మేడే కార్యక్రమాన్ని కార్మికులు ఘనంగా నిర్వహించారు. కార్మిక జెండాను సిపిఐ నాయకులు పిట్ల పోతురాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటి యుసి రాష్ట్ర కమిటీ సభ్యులు గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధన కోసం పోరాడిన కార్మిక లోకం 138 సంవత్సరాలు సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షా కార్మిక సంఘం అధ్యక్షులు మోసా బుచ్చయ్య, కార్యదర్శి బంగారు రాంబాబు, ముఠా కార్మిక సంఘం నాయకులు కొలనాటి తాతబాబు, పెనుపోతుల నూకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావును కలిసిన గుటూరు శ్రీనివాసరావు..

నక్కపల్లి, మే1 ప్రభాతవార్త



ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరిన పాయకరావుపేట మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు గుటూరు శ్రీనివాసరావు బుధవారం నక్కపల్లి కాపు సమావేశానికి వచ్చిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును మర్యాదపూర్వ కలిశారు ఈ సందర్భంగా శ్రీనును ఆయన అభినందించారు. కష్టపడి పార్టీ విజయానికి పనిచేయాలని పార్టీలో మంచి గుర్తింపు వస్తుందని గంటా శ్రీనివాసరావు అన్నారు.

## వంగవీటి మోహనరంగాకు ఘన నివాళులు..



నక్కపల్లి, మే1 ప్రభాతవార్త

బుధవారం నక్కపల్లి వద్ద జరిగిన టిడిపి కాపుల ఆత్మీయ సమావేశంలో ముందుగా కాపు ఉద్యమ నేత స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, బిజెపి అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్, పాయకరావుపేట టిడిపి అభ్యర్థి వంగలపూడి అనితలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జరిగిన ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావులను సత్కరించిన పేట నాయకులు

నక్కపల్లి, మే1 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా నక్కపల్లి లిక్రిష్ టౌన్షిప్ యందు అనితమ్మ స్వగృహంలో జరిగిన కాపులు సమావేశంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుని, ఎన్డీఏ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌లను, పోలీస్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో జిల్లా తెదేపా మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ తెదేపా నాయకులు గొర్రెల రాజబాబు, మాజీ పట్టణ అధ్యక్షులు మజూరి నారాయణరావు, తెదేపా యువ నాయకులు గొల్లపల్లి నాగు, మంగవరం మాజీ సర్పంచ్ దేవవరపు ఆనంద్, పెద్దరంభద్రపురం మాజీ సర్పంచ్ కలిగేట్ల శ్రీను, తలారి రాజా, సకిలేటి నాగేశ్వరరావు, సుంకర సూరిబాబు, పడాల కోటి, నారపరెడ్డి నానాజీ, దాసరి రాజేష్, గంటా థామస్, విశ్వనాధుని బాబ్జి తదితరులు ఉన్నారు.

## పేట సమస్యలపై ఉసేత్తని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

నక్కపల్లి/పాయకరావుపేట, మే1 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాయకరావు పేటకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ప్రసంగంలో ఎక్కడ కూడా పాయకరావుపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గాని ప్రస్తుతం ఉన్న సమస్యలు గానీ ప్రస్తావనకు లేకుండా సిద్ధం సభను ముగించారు. పాయకరావుపేట నియోజకవర్గం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నా రని తెలియడంతో ప్రధానమైన సమస్యలు, సెంట్రల్ లైటింగ్, తాండవ షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల, ఉద్యోగులు సమస్యలు పలు రహదారులు, తమలపాకులు రైతులు సమస్యలు ఇలా అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఏ ఒక్క సమస్యను కూడా ప్రస్తావించలేదు. చేసిన అభివృద్ధిని కూడా మాట్లాడలేదు. అనేది పెద్ద ఎత్తున చర్చించడం అయింది. ప్రధానంగా సభకు ఎండ అధికంగా ఉండడంతో వచ్చిన కార్యకర్తలు ప్రజలు ఎక్కడ నీడ దొరికితే అక్కడ చేరిపోయారు. ఒంటి గంటకి సభ ప్రారంభోతనికొనేసరికి గంట 20నిమిషాలు ఆలస్యంగా రావడం భగభగ మండుతున్న ఎండలో ఒక్కసారిగా జగన్మోహన్ రెడ్డి వచ్చాడని తెలియడంతో వేదిక వద్దకు ప్రజలు చేరుకున్నారు. ఆ మండుటెండలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ చక్కని చెరగని చిరునవ్వుతో మీరందరూ ఉన్నందుకు ధన్యవాదాలు అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సభ వద్ద వచ్చే ప్రజల కోసం భద్రత కారణాలు ఇచ్చే మెటల్ డిటెక్టివ్ ఏర్పాటు చేశారు. సభకు నియోజవర్గ నలుమూలల నుంచి ఆటోలు ఇతర వాహనాల్లో పెద్ద ఎత్తున ప్రజలను కార్యకర్తలను తరలించారు. పేటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 40నిమిషాల పాటు ఆయన ప్రసంగాన్ని కొనసాగించారు. అంతకుముందు ముఖ్య నేతలందరూ పలు విషయాలు మాట్లాడారు. సభా వేదిక వద్ద పెద్ద ఎత్తున కార్యకర్తలు జండాలు పట్టుకొని డాన్సులు చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## మెరక గ్రామాలలో అనితకు బ్రహ్మరథం -విస్తృతంగా ఎన్నికల ప్రచారం

నక్కపల్లి, మే1 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మెరక, పల్లపు ప్రాంతాలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పెద్ద ఎత్తున ప్రచార నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని చీడిక, చీడిక, కొత్తూరు, జి. జగన్నాధపురం, చిన్నదొడ్డిగల్లు, ఉద్దండ పురం, నెల్లిపూడి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాగలం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అనితకు ఎదుర్పడిన మహిళలు ఆడపిల్ల పడుతూ ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. ఈ మేరకు అనితమ్మ ఇంటింటికి వెళ్లి బాబు షిరిడి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని వారికి వివరిస్తూ ఉమ్మడి మేనిఫెస్టోను వారికి తెలియజేస్తున్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి వివరిస్తూ తను శాసనసభకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి పంపాలని, అనకాపల్లి పార్లమెంటు సభ్యులుగా బిజెపి బలపరిచిన అభ్యర్థి సీఎం రమేష్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని ఆ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు తెలిపారు. గతంలో ఆమె చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ భవిష్యత్తులో తన ఎమ్మెల్యేగా గెలిస్తే పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెబుతూ ప్రచారం నిర్వహించారు. బిజెపి, జనసేన, టిడిపి నాయకులు మండల టిడిపి అధ్యక్షులు కొప్పు శెట్టి వెంకటేష్ ఉన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త

రేవిడి రౌతులపాలెం యువత డొక్కా సీతమ్మ సేవాదల్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు వేసవికాలం సందర్భంగా మజ్జిగ చలివేంద్రం తగరపువలస వాస్తవ్యులు నిత్య సేవకులు డా.వెంపాడ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వెంపాడ మాట్లాడుతూ ప్రతీ ఏరియాలో యువత సేవలు ప్రారంభిస్తే పేదవారికి కష్టంలో ఉన్న వారికి ఒక భరోసా అవుతారు. తన జీవితం సేవలకు అంకితం మీరు కూడా ఎంతో మందికి స్ఫూర్తి అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ కుటుంబ సభ్యులు జి.శ్రీను ఎం.రమేష్, టి.రాంబాబు, ఆర్.అప్పలరాజు, ఎస్.సత్యనారాయణ, ఆర్.రవి, పి.నాయుడు, రౌతలపాలెం యువకులు పాల్గొన్నారు.

## సరాయిలో తాగునీటికి ఇబ్బందులు



డుంబ్రిగూడ, మే1, ప్రభాతవార్త

మండలంలోని కంద్రం పంచాయతీ సరాయి గ్రామంలో తాగు నీటి ఇబ్బందులతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. కులాయి మరమ్మతులకు గురైన మందిత అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ గ్రామ గిరిజనలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ గిరిజనులు కోరుతున్నారు.

## అడపవలసలో మల్లమ్మ తల్లి గృహ మహోత్సవం జాతర



డుంబ్రిగూడ రూరల్, మే 1, ప్రభాతవార్త

మండలంలోని సాగర పంచాయితీ అడపవలస గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లమ్మ తల్లి గృహ మహోత్సవం జాతర వేడుకలను బుధవారం కమిటీ సభ్యుడు బురిడీ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5గం.ల నుంచి ఆంధ్ర -ఒడిశా సరిహద్దు ప్రాంతాల భక్తులందరూ పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ సుధీర ప్రాంతం నుంచి వచ్చిన గిరిజన సంప్రదాయం ప్రకారం థింసాను త్యాలను వేశారు. రాత్రి ఒడిశా ప్రాంతానికి చెందిన ఒడియా నాటికలను ప్రదర్శించారు. ఎంతో వంగరంగ వైభవంగా మళ్లీయ అసలు గృహ జాతరలో విద్యుత్ కాంతులతో వంగరంగ వైభవంగా జాతరను ఘనంగా నిర్వహించారు. ఎటువంటి ఆవశన్య సంఘటనలు జరగకుండా గ్రామ కమిటీ సభ్యులు పగడ్బందీగా నిర్వహించారు.

## సీతం కళాశాలలో జాబ్ మేళా



మాధవధార, మే1 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఇందులో హక్ సెన్స్ సెక్యూరిటీస్, ఎమ్ సిస్ ఇంక్, బిజ్ ట్రాన్ సాఫ్టటెక్ సొల్యూషన్స్, ఆదిత్య సక్సెస్ ఇన్ఫో కంపెనీస్ పాల్గొన్నాయి. అన్ని కంపెనీలు ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో 70 మంది షార్టలిస్ట్ చేసి తదుపరి రౌండ్స్ నిర్వహిస్తామన్నారు. ఇందులో ఎంసిస్ ఇంక్ వారు సిఎస్‌సి ఇద్దరు విద్యార్థినిలకు ఆఫర్ లెటర్స్ అందజేశారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ జాబ్ మేళాకి విచ్చేసిన అన్ని కంపెనీ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా అయన మరిన్ని కంపెనీస్ సీతంకి విచ్చేస్తాయని అయన తెలిపారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు బాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడానికి తయారుగా ఉండాలని అయన కోరేరు. ఈ కార్యక్రమాన్ని ప్లేసెమెంట్ ఆఫీసర్స్ అండ్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి వైదొలగించి రామ రాజ్య స్థాపనకు కృషి చేయాలి

### రాష్ట్ర రాజకీయల నుంచి వైసీపీని పారద్రోలాలి



మాధవధార, మే1, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి వైదొలగించి రామ రాజ్య స్థాపనకు కృషి చేయాలి విశాఖపట్నం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ముత్తుకుమిల్లి భరత్ సోదరుడు ముత్తుకుమిల్లి వెంకటరాయుడు అన్నారు. 50వ వార్డులో గల మురళీనగర్, మాధవధార, వంశీ నగర్, తేన్నేటి నగర్, మాన్యం, నరసింహనగర్ ప్రాంతంలో కూటమి అభ్యర్థులకు మద్దత్తుగా సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి, బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణు కుమార్ రాజుకు, ఎంపి అభ్యర్థి శ్రీ భరత్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికీ వెళ్లి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ అంశాలను ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈరోజు మ్యానిఫెస్టోతో జగన్ రాజకీయ అస్త్రసన్యాసం చేశాడు. మా సూపర్ హిట్ సూపర్ సిక్స్ ముందు జగన్ రెడ్డి మ్యానిఫెస్టో వెలవెలబోయింది. హామీలను అమలు చేయడం తన వల్లకాదని జగన్ చేతులెత్తేశారని సనపల వరప్రసాద్ అన్నారు. జగన్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైంది. వచ్చేనెల 13న సైకో జగన్ ఇంటికి పోవడం ఖాయం. దోచుకోవాల్సిందంతా దోచుకుని, దాచుకున్నాక జగన్ చేతులెత్తేశారు. కురుక్షేత్ర యుద్ధం మే13న జరగబోయే కురుక్షేత్ర యుద్ధం. ఈ యుద్ధంలో కౌరవ వధ జరుగుతుంది. ఎన్నికల్లో విజయదుందుభి మోగించి కౌరవసభను గౌరవసభగా మారుస్తాం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కూన వెంకటేష్, జనసేన పార్టీ ఆధ్వర్యంలో సనపల శివ సాగర్, బీజేపీ నాయకులు సనపల రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు పైడి పుష్పవతి, సనపల రామచంద్ర రావు, అరుణ్, నంబాళ్ల సత్యనారాయణ, నంబాళ్ల నాగరాజు, చౌదరి నరసింహం, చౌదరి రమణ, చుక్క, పైలా గౌరీ, నాగన్న, చక్రి, ఆర్ ఈశ్వర్ రావ్, శేఖర్, కనకమ్మ, పెంటకోట శ్రీనివాస్, చంద్ర శేఖర్ రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాకేతపురం తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, మే1, ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్-2 వివిధ పవర్ షట్ డౌన్ అయిన 2వ. 11కెవి ఫీడర్ ఎల్ఎన్ఎల్ సెక్షన్ నిర్వహణ పనుల కోసం తేది.3న శుక్రవారం ఎల్ఎన్ఎల్ విభాగంలో 33/11కెవి ఎన్ఏడి నుండి వెలువడే 2వ. 11కెవి ఫీడర్లలో ఉదయం 8గం.ల నుండి 12 గంటల వరకు 11కెవి కాకాని నగర్ ఫీడర్, 11కెవి ఎన్ఏడి ఫీడర్ సాకేతపురం, రెల్లి వీధి, వినోద్ నగర్, విమాన్ నగర్, కాకాని నగర్, ఎన్పీవి ఏరియా, హెచ్పీ ఏవియేషన్, ఐఎన్ఎస్ డేగా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## ఎర్రవరం సమీపంలో అగ్నిప్రమాదం



యలమంచిలి, మే 1, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పాత జాతీయ రహదారి ఎర్రవరం సమీపంలో గల పేపర్ ప్లేట్లు తయారు చేసే పరిశ్రమలో బుధవారం ఉదయం అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 6లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేయడం జరిగిందని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని భావిస్తున్నారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేయడంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం



పీఎం పాలెం, మే 1, ప్రభాతవార్త

మధురవాడ జంక్షన్ వద్ద మేడే సందర్భంగా కామ్రేడ్ క్రీస్తు శేషులు నాగోతి సింగన్న జ్ఞాపకార్థం ప్రతి ఏటా మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పౌర సంక్షేమ సంఘం మధురవాడ వారు, సివిల, సిపిఎం, భవన కార్మికులు అలాగే వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 60వ వార్డ్ వైసీపీ కార్పొరేటర్‌పై కేసు నమోదు

గాజువాక, మే 1, ప్రభాతవార్త

జీవీఎంసీ 60వ వార్డ్ వైసీపీ కార్పొరేటర్ పీవీ సురేష్‌పై మల్కాపురం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఓ మహిళా కార్య కర్తను అసభ్యకరమైన పదజాలంతో వేధింపులకు గురి చేస్తున్నట్లు కార్పొరేటర్ పై బాధితురాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మల్కాపురం పోలీస్‌స్టేషన్ ఇన్ ఛార్జ్ సీఐ దాశరథి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా గతంలో వార్డులోని గుల్లల పాలెం క్రీడా మైదానం సమీపంలోని చింత చెట్టు వద్ద నున్న బ్యాగులు కుట్టే దుకాణం పై కులదూషణ, దుకాణం తొలగించాలని ప్రధానపాత్ర ఉండటం బాధితుడు మల్కాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా మల్కాపురంలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక యువకుడుపై రౌడీ షీట్ తెరిపించడంలో కీలక పాత్ర పోషించాడని ఆరోపణ ఉంది. అలాగే హనుమాన్ సంజీవ్ కాలనీ సమీపంలోని అమ్మవారి గుడి విషయంలో కూడా స్థానికులు దురుసుగా ప్రవర్తించినట్టు వార్తలు లేకపోలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే వార్డ్‌లో చాలా మంది ఆయన బాధితులున్నట్టు తెలిసింది.

## మాతృ మరణాలపై సమీక్ష



పీఎం పాలెం, మే1, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమావేశ మందిరం నందు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన మాతృ మరణాల మీద సమీక్ష జరిగింది. మూడు నెలలకు గాను 2 మాతృ మరణాలు సంభవించాయి. నరవ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1, పెందుర్తి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1 మాతృ మరణాలు సంభవించాయి. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు మాట్లాడుతూ మొత్తం 2 మాతృ మరణాలపై సమీక్ష చేసి సంబందిత వైద్యాధికారులను, హెచ్‌వి, ఎఎన్ఎంను సమీక్షించి మాతృ మరణాలు సంబవించడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఇకముందు మాతృ మరణాలు జరగడానికి వీలు లేదని హెవి, ఎఎన్ఎంఎస్ నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎవరైనా గర్భిణీలు అస్వస్తతకు గురైనప్పుడు సంబంధిత వైద్య ఆరోగ్య కార్యకర్తలు ఆ గర్భిణీ స్త్రీని వెంటనే డాక్టర్ గారి దగ్గరకు తీసుకుని వెళ్లి తగిన వైద్యం చేయించాలి. ఇకముందు మాతృ మరణాలు జరగకూడదని ఆదేశించారు. డా.హెచ్ఆర్‌కె దొర, డా.ఎస్.జీవన రాణి, జయదేవి, డా.ఎస్.షర్మిలా కుమారి, గైనకాలజిస్ట్, డా.శ్రీదేవి, గైనకాలజిస్ట్, డా.జి.వి.గణేష్, ప్రొఫెసర్, ఏనాస్తీషియా, డా.ఆర్.జగన్నాధం, జనరల్ మెడిసిన్, డా.ఎస్‌సిబి నాయుడు, మెడికల్ ఆఫీసర్, బ్లడ్ బ్యాంకు, డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ అధికారి, డా.ఎ.కవిత, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐ.మనోరమ, వి.త్రినాధ రావు, జిల్లా మేనేజర్, 108, వైద్యాధికారులు, ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగోతి శివాజీ ఆధ్వర్యంలో చంద్రబాబుకి పాలాభిషేకం



పీఎం పాలెం, మే1 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం, మధురవాడ, 7వ వార్డు కళానగర్‌లో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, కోటేశ్వరరావు, మురళి, వరలక్ష్మి, ఏన్.లక్ష్మి, హసీనా, లీలా, ఈశ్వరరావు, నాగోతి రమణ, కుమారి, సంతోషి, గోపి, సీతారాం, రాణి, భారతి, మహాలక్ష్మి, నాగోతి రామారావు, వై.రాము, పాల్గొన్నారు.

## రాంగ్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



పీఎం పాలెం, మే 1, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ విశాఖపట్నం పట్టణ, గ్రామీణ ప్రాంతముల నందు నడుపబడుచున్న ఆసుపత్రులు, క్లినిక్లు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ కేంద్రాలకు కొందరు వ్యక్తులు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్ అయిందా లేదా అని అడిగి అన్ని విషయాలు కనుక్కుని ఏదో ఒక ఫోన్ నెంబర్ ఇచ్చి సదరు ఫోన్‌కు అమౌంట్ ఫోన్ పే, గూగుల్ పే చెయ్యమని అడుగు చున్నట్లుగా మా దృష్టికి వచ్చింది. ఇది పూర్తిగా అవాస్తవం. అటువంటి కాల్స్‌ను ఎవరూ నమ్మవద్దు. ఎవరైనా మీకు ఫోన్ చేసి అమౌంట్ అడిగినట్లయితే మా కార్యాలయంనకు తెలియచేయవలసిందిగా కోరుచున్నాము.

## ఓట్లు అడిగే నైతిక హక్కు జగన్‌కు లేదు

### ప్రజా సమస్యలు పట్టనివాడు నాయకుడే కాదు -భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని సాలిగ్రామపురం సత్యసాయినగర్ వద్ద బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారం సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలులో పేచీలు, మెలికలు పెట్టి పేదల ఉసురుపోసుకున్న జగన్‌కు ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు. ఇంట్లో పిల్లలందరికీ అమ్మ ఒడి పథకం వస్తుందని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇంటికి ఒక్కరికి మాత్రమే ఇస్తానని మాట తప్పారని, అలాగే 2 వేల పెన్షన్ 3 వేలు చేస్తానని చెప్పి, ఏడాదికి 250 వంతున పెంచి అయిదేళ్లలో అవ్వా తాతలకు 27,500 నష్టాన్ని కలిగించారని విమర్శించారు. ఇలా అన్ని పథకాల్లోనూ ఏదో ఒక మెలిక పెట్టి ప్రజలను వంచించారన్నారు. చంద్రబాబు హయాంలో పెద్దఎత్తున పరిశ్రమలు తరలి రాగా, జగన్ పాలనలో ఉన్న పరిశ్రమలు రాష్ట్రం వదిలి పోతున్నాయని ఆరోపించారు. మద్య నిషేధం చేయకపోతే ఎన్నికల్లో ఓటు అడగబోనని ప్రగల్భాలు పలికిన జగన్ ఆ హామీని అమలు చేయకుండా మరోసారి ప్రజలను మోసం చేయడానికి జనం మధ్యలోకి వచ్చాడని పేర్కొన్నారు. అయిదేళ్ల పరిపాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా చేపట్టకుండా రాష్ట్రాన్ని అగ్రస్థానం నుంచి అధమ స్థాయికి దిగజార్చారని తెలిపారు. ప్రజా సమస్యలు పట్టని వ్యక్తికి నాయకుడిగా ఉండే అర్హత లేదని అన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని చంద్రబాబు సమర్థంగా అమలు చేయగలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 3 వేల పెన్షన్ 4 వేలుకు పెంచుతామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు దాటిన మహిళలకి 1500 భృతి, 3000 నిరుద్యోగ భృతి తదితర అనేక పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని వివరించారు. 2014- 19 మధ్యలో భీమిలి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.3,800 కోట్లతో అభివృద్ధి పనులతో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా చేశామన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టిస్తాం

### విశాఖలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం -నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం -దొండపర్తి రచ్చబండ కార్యక్రమంలో శ్రీభరత్, వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, మే1, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టించి ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖ పార్లమెంట్ కూటమి అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి ఆయన దొండపర్తి రామాలయం సెంటర్, దేవాంగుల వీధులో స్థానికులతో కలసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వార్డులో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న అభ్యర్థులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మౌళిక సదుపాయాల సమస్యలను తీర్చుతామని హామి ఇచ్చారు. ఈసందర్భంగా స్థానికులు నిత్యావసర వస్తువుల ధరలతో పాటు. డ్రెయినేజి, తాగునీటి సమస్యలు టిడ్కో ఇళ్ల పరిస్థితులపై సమస్యలను అభ్యర్థులకు వివరించారు. సమస్యలపై స్పందించిన భరత్ తెలుగుదేశం ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లను సైతం అర్హులకు అందించలేదన్నారు. అసంపూర్తిగా నిర్మాణం చేసుకున్న ఇళ్లకు మాత్రం రంగులు వేసుకుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం గతంలో 12 లక్షల ఇళ్లు రాష్ట్రానికి మంజురు చేస్తే టిడిపి ప్రభుత్వం 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిందని మిగిలినవి నిర్మాణదశలో ఉండగా ప్రభుత్వం నుండి దిగిపోవల్సి వచ్చిందన్నారు. వాటిని వైసిపి ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో పేదవాళ్ల ఇళ్లకల సాకారం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికి ఇళ్లు కట్టిస్తాం అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడానికి వైసిపి ప్రభుత్వం వైఖరి కారణమన్నారు. చెత్త పన్నుతో పాటు అనేక రకాల పన్నులను ప్రజలపై వేసి భారం మోపిందన్నారు. తాగు నీటి సమస్యల పరిష్కారానికి డ్రెయినేజి నీరు కలవకుండా ప్రత్యేకంగా కొత్త పైపు లైన్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్‌తో పాటు తెలుగుదేశం జనసేన నేతలు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామాల్లో వైకాపా అభ్యర్థి కంబాలకు అపూర్వ ఆదరణ...

### అడుగడుగున స్వాగతం.. పువ్వుల వర్షం కురిపిస్తున్న వైకాపా శ్రేణులు... విజయం మనదే అంటూ ప్రచారం... సంబరాలు



నక్కపల్లి, మే1 ప్రభాతవార్త

వైకాపా పాయకరావుపేట అభ్యర్థి ప్రస్తుత రాజం శాసనసభ్యులు కంబాల జోగులకు పాయకరావుపేట మండలంలోని మత్స్యకార గ్రామాల్లో అపూర్వ ఆదరణ లభిస్తుంది. అడుగడుగున పోలవర్షంతో కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున వందలాదిగా తరలివచ్చి స్వాగతం పలుకుతున్నారు. విజయం మనదే అంటూ ప్రతి ఇంటికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలను చెప్పింది చేసే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంటూ కంబాల జోగులను పరిచయం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. మంగళవారం జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు నాయకత్వంలో జడ్పిటిసి లంకా సూరిబాబు, ఎంపీపీ ఈసరపు పార్వతి, తాతారావు, పార్టీ నాయకులు పన్నీర్ బాబ్జి, వంగలపూడి రాము, మేడిశెట్టి శ్రీను, గడ్డమూరి శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు రాజా కన్నా, సోషల్ మీడియా కన్వీనర్ కంకిపాటి రామకృష్ణ, ఎంపీటీసీ దివాణం తదితరులు ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం వెంకట్ నగరం, రాజానగరం, గోపాలపట్నం, పెద్దిపాలెం, మాసాబుపేట తదితర గ్రామాల్లో ఈ ప్రచారాన్ని కంబాల జోగులు కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంపించిన తనను అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కు ఇరువురు కు కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ కంబాల జోగులు విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీపై ఆకర్షితులై మత్స్యకారు గ్రామాల్లోని పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మంచి భవిష్యత్తు ఉంటాదని జోగులు వారికి భరోసా కల్పిస్తున్నారు .ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కలబులు కబుర్లు చెప్పే మనిషి కాదని, ఆ కల్లబొళ్ళు కబుర్లు చెప్పే ఉమ్మడి భాగస్వామి పక్షాలు ఎన్డీఏ వర్గాలను తరిమికొట్టాలని పేద, బడుగు ,బలహీన వర్గాల కోసం ఆలోచించే జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని ,మరోసారి ముఖ్యమంత్రిగా తనను చూడాలని మూడుసార్లు ఎమ్మెల్యేగా అనుభవం ఉందని, ఆ అనుభవం పేటకు ఉపయోగిస్తానని, మరో అవకాశం కల్పించాలని కంబాల జోకులు ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. రాజ్యసభ సభ్యులు వల్ల బాబురావు ,జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, జోగులు కుమారుడు సందీపులతోపాటు కంబాల జోగులు విజయాన్ని కాంక్షిస్తూ పలుచోట్ల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## స్వర్గీయ యల్లపు వెంకట సూర్యనారాయణ సేవలు మరువలేనివి



మునగపాక, మే 1, ప్రభాతవార్త

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ స్వర్గీయ యల్లపు వెంకట సూర్యనారాయణ సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. ఈ మేరకు మండలంలో నాగులాపల్లి గ్రామంలో సూర్యనారాయణ 22వ వర్థంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పాల కేంద్రంవద్ద గల సూర్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పీఏసీఎస్ చైర్మన్‌గా, డీసీఎంఎస్ చైర్మన్‌గా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, పాల సంఘం అధ్యక్షునిగా ఇలా పలు పదవులు చేపట్టిన సూర్యనారాయణ ప్రజలకు ఎన్నో సేవలను అందించారని కొనియాడారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే పాల కేంద్రంవద్ద సూర్యనారాయణ పేరుపై మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. నాగులాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైరన్ మళ్ల ఉమామహేశ్వరరావు, ఉప సర్పంచ్ గోసాల గోవింద, భీశెట్టి వెంకట సత్యనారాయణ, దొడ్డి శివ, పొలమరశెట్టి నాగు, మొల్లేటి ఆదినారాయణ, బీసెట్టి రామకృష్ణ, పొలమరశెట్టి నూకాలయ్య, పెతకంశెట్టి రాజునాయుడు, కాంద్రేగుల చందు, మళ్ల శివ బాబునాయుడు, భీమరశెట్టి భాస్కర్, బీసెట్టి కోటేశ్వరరావు, శరగడం సత్యనారాయణ, మళ్ల సుధాకర్ నాయుడు, శరగడం వెంకటేష్, పొలమరశెట్టి నూకరమణ, చదరం శివాజీ, మళ్ల రమాప్రభు, మళ్ల ధన, తేజ, దొడ్డి శివ, కర్రి వాసు, మళ్ల అప్పలనాయుడు, పాము శ్రీను, శివాజీ, బొడ్డేడ శ్రీను, మురళి, వరుణ్, రాము, దేవుడు, యల్లపు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్య రాస విశ్వేశ్వరరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



పాడేరు, మే1, ప్రభాతవార్త

పాడేరు అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్య రాస విశ్వేశ్వరరాజు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పాడేరు మండలం వైసిపి అధ్యక్షులు సీదరీ రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోరుతూ పాడేరు మండలం బడిమెలా పంచాయతీ బడిమెల గ్రామం, బడిమెల కాలనీ, తీగలమెట్ట, కొలోంబ, శాకిపుట్టు, గొండెలి పంచాయతీ పరిధిలో లింగాపుట్టు, కించూరు పంచాయతీ తోటలగొంది, ఇరాడపల్లిపంచాయతీ రాయిగెడ్డ సంతగండు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, నూతనంగా విడుదల చేసిన వైసిపి మేనిఫెస్టో ఉప యోగాలను వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను మండల కమిటీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

### మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి గెలిస్తేనే...

## కొనసాగ నున్న సంక్షేమ పథకాలు

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు/అరకులోయ మే1, ప్రభాతవార్త

జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిస్తేనే ఇప్పుడు అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగింపుతో పాటు అదనంగా మరికొన్ని చేర్చడం జరుగుతుందని పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. అరకు వేలి నియోజకవర్గం పెదబయలు మండలంలో అరకు అసెంబ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేగం మత్సలింగంతో కలిసి ఈకుర్బా, వనబంగి, అరడకోట, గడ్డివలస, ఎగువ పేడపల్లి, గలగండా, సీకరి, చేరు వీధి, సిరసపల్లి, ఈదులపుట్టు, మంగ బంధ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా రేగం మత్సలింగంని, ఎంపీనీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఇప్పుడున్న పథకాలను కొనసాగించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న అమ్మ ఒడిని రూ.17 వేలకు పెంచుతారని రైతు భరోసా రూ.16,000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కూడా బొంజు బాబు, ఎంపీపీ వరహాలమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నేత జర్సింగి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరరావు, హుకుంపేట సర్పంచ్ వెంకట పూర్ణిమ, వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు, సర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరస్తుడను అదుపులోనికి తీసుకునే క్రమంలో దాడికి గురైన కానిస్టేబుల్స్

### -చికిత్స పొందుతున్న కానిస్టేబుళ్ళను పరామర్శించిన పోలీస్ కమిషనర్ రవి శంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఓ నేరస్తుడను అదుపులోనికి తీసుకునే క్రమంలో దాడికి గురై తీవ్ర గాయాలపాలై, చికిత్స పొందుతున్న ఇద్దరు కానిస్టేబుళ్ళను ఆసుపత్రికి వెళ్లి పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ పరామర్శించారు. రెండు రోజుల క్రితం సీసీఎస్ కు చెందిన కానిస్టేబుల్స్ డి.విజయ్ సతీష్ కుమార్, జి.సత్య నారాయణ ఒక నేరస్తుడను అదుపులోనికి తీసుకునే క్రమంలో నేరస్తుడు, అతనికి సంబంధించిన వ్యక్తులు కొందరు కానిస్టేబుళ్ళపై దాడి చేశారు. దీంతో గాయపడిన కానిస్టేబుళ్ళను చికిత్స నిమిత్తం నగరంలోని ప్రముఖ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ రవి శంకర్, స్వయంగా ఆసుపత్రికి వెళ్ళి గాయపడిన ఇద్దరు కానిస్టేబుళ్ళనూ పరామర్శించి, వారి గాయాలు తగిలిన తీరు, వాటి నుండి పూర్తిగా కోలుకునేందుకు పట్టే సమయం తెలుసుకున్నారు. మెడికల్ రిపోర్టులు పరిశీలించారు. కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారు పూర్తిగా కోలుకునేంత వరకూ పోలీసుశాఖ తమకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 14 ఫిర్యాదులు

### గత నెలలో 37 ఫిర్యాదు రాగా 29 ఫిర్యాదులు పరిష్కారం -వృద్ధుల ఫిర్యాదుల కోసం అదనంగా 30నిముషాలు కేటాయించిన సీపీ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవిశంకర్ శుక్రవారం డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రతి నెల 1, 15వ తేదీల్లో ఉదయం 11గం.ల నుండి 12గం.ల వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా బుధవారం జరిగిన కార్యక్ర మంలో నగర పోలీస్ కమిషనర్ 0891-2523408 నంబరులో అందుబాటులో ఉండి 14 మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసు కొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలకు చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు.

### వృద్ధుల నుండి వెల్లువెత్తిన ఫిర్యాదులు...

డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యాలక్రమంలో వృద్ధుల ఫిర్యాదుల కోసం సీపీ అదనంగా 30 నిముషాలు కేటాయించారు. దీంతో పలువురు వృద్ధులు తమ సమస్యలను సీపీకి వెల్లడించుకొన్నారు. భీమిలికి చెందిన 64 ఏళ్ళ వృద్ధుడు తన స్థలాన్ని ఆక్రమించారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. గాజువాకకి చెందిన 60 ఏళ్ళ వృద్ధురాలు తన తన అల్లుడు తన ఆస్తిమీద దౌర్జన్యం చేస్తున్నారని, పలు విధాలుగా అడ్డుపడి ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. ఆరిలోవకి చెందిన 65 ఏళ్ళ వృద్ధురాలు పక్కింటి అడ్డుగోడ నిమిత్తం ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ అన్ని కాల్స్‌నూ పూర్తిగా పరిశీలించి వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించే దిశగా తగు ఆదేశాలను జారీ చేశారు.

### గత నెలలో 37 ఫిర్యాదు రాగా 29 ఫిర్యాదులు పరిష్కారం...

గడిచిన ఏప్రిల్ 15వ తేదీన జరిగిన డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు రాగా, వాటిలో ట్రాఫిక్ సమస్యలకు సంబంధించి రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో వస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగిస్తున్నారని ఫుట్ పాత్‌లు ఆక్రమించి దుకాణాలు నడుపుతున్నారని వచ్చిన ఫిర్యాదులకు ఏ.సి.పి స్థాయి అధికారితో దర్యాప్తు చేయించి, ఆయా ప్రాంతాలను ప్రత్యేకముగా సందర్శించి, ప్రత్యామ్నాయ మార్గాలపై పలు ఆదేశాలు జారీ చేసి ఫిర్యాధులను పరిష్కరించారు, గత డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి వచ్చిన 37 ఫిర్యాదులలో 29 ఫిర్యాదులు పరిష్కారం కాగా, 8 ఫిర్యాదుదారుల ఫిర్యాదులు సివిల్ పరిధిలో ఉన్నకారణముగా కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి ఈ 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా మీ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ ఐ.పీ.ఎస్.,కి తెలియజేయవచ్చు. అదేవిధంగా సిపికి వాట్సాప్ ద్వారా ఫోటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చు, అలాగే ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వవచ్చు అని తెలిపారు.

## వైకాపాలో చేరిన మోసా అప్పలరాజు!!!!



నక్కపల్లి, మే1, ప్రభాతవార్త

బిజేపీ మత్స్యకార ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు మోసా అప్పలరాజు బీజేపీ పార్టీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మంగళవారం వైకాపా పాయకరావుపేట నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కంబాల జోగులు పేట మండలం వెంకటనగరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కంబాల జోగులు ఆధ్వర్యంలో మోసా వైకాపాలో చేరారు. మోసా అప్పలరాజుకు కంబాల జోగులు పార్టీ చిహ్నాం గల కండువా వేసి పార్టీ లోనికి సాధరంగా స్వాగతించారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలు

## పాఠశాల హెచ్.ఎం సూర్యనారాయణ వెల్లడి

నెల్లిమర్ల, మే 1 ప్రభాతవార్త :

నెల్లిమర్లలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి.ఇబిసి, ఓలకు పరిమిత సీట్లు భర్తీకోసం ప్రవేశాలు చేస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్రి సూర్యనారాయణ చెప్పారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రవేశం కోరే విదార్థులు తన ఫోన్ నంబరు 7989168622 కు సంప్రదించాలని ఆయన సూచించారు. తమ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు ఉచితంగా పుస్తకాలను అందజేయనున్నట్లు చెప్పారు. హాస్టల్ వసతి ఉంటుందని తెలిపారు. అమ్మఒడి పథకం, జెవికె కిట్లు పంపిణీ చేస్తామని అన్నారు. ఐఎఫ్‌పి , డిసిఆర్‌ల ద్వారా విద్యా బోధన ఉంటుందని తెలిపారు. నిరంతర విదా ్య ప్రణాళిక, సమగ్ర మూల్యాంకనం,అత్యుత్తమ క్రమశిక్షణతో పాటు విలువలతోకూడిన విద్యా బోధన ఉంటుందని తెలిపారు.స్కిల్ డెవెలప్‌మెంటు, కంప్యూటర్ విద్య,సువిశాలమైన తరగతి గదులు కలిగి ఉన్నామని, విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేస్తామని సూర్యనారాయణ వెల్లడించారు.

# ఓటు హక్కును శతశాతం వినియోగించుకోవాలి

## డిప్యూటీ తహసీల్దార్ సూర్యకాంతం

నెల్లిమర్ల, మే 1 ప్రభాతవార్త



ఈ నెల 13వ తేదీన జరుగునున ్న సాధారణ ఎన్నికలు 2024 లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డెంకాడ మండల హెచ్‌డిటి కె.సూర్యకాంతం సూచించారు. స్వీప్ కార్యక్రమం ప్రచార కార్యక్రమాన్ని ఆమె స్థానిక రామతీర్థం జంక్షన్‌లో బుధవారం ఉదయం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీధినాటిక, బుర్రకథల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ సూర్యకాంతం మాట్లాడుతూ ఓటు హక్కును మన రాజ్యాంగం మనకు కల్పించిందని అన్నారు.ఈ హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, ధైర్యంగా ఓటు వేయాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు

# సెంచూరియన్ క్రీడాకారులకు ఘన సత్కారం

నెల్లిమర్ల, మే 1 ప్రభాతవార్త



గత నాలుగేళ్లుగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సెంచూరియన్ విశ్వవిద్యాలయం చివరి సంవత్సరం విద్యార్థులకు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి ఘనంగా సత్కరించారు. బుధవారం చివరి సంవత్సరం విద్యారు ్ధలకు నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల వత్తిడికి గురి కాకుండా ఉంటారని అన్నారు. క్రీడాకారులు పట్టుదలతో ముందుకు సాగినపుడే పతకాలు స్వంతం చేసుకోగలుగుతారని అన్నారు. క్రీడల్లో పాల్గొనేలా స్నేహితులను కూడా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ క్రీడాకారులు సానుకూల దృక్పథం కలిగి ఉంటారని వివరించారు. అలాగే ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. క్రీడల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ ,స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు విశ్వవిద్యాలయంలో ఉన్నాయని అన్నారు. స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ గత నాలుగేళ్లలో వివిధ క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నిడియోల్, విద్యార్థులు పాల్గొన్నారు

# అధికారం కోసమే బాబు అబద్దపు మ్యానిపెస్టో

## ఎంఎల్ఏ బొత్సఅప్పలనర్సయ్య విమర్శ

గజపతినగరం, మే 1 ప్రభాతవార్త



అధికారం కోసమే చంద్రబాబునాయుడు ఆచరణ సాధ్యం కాని అబద్దపు హామీలతో కూడిన మ్యానిఫెస్టోను విడుదల చేశారని వైసిపి ఎంఎల్ఏ అబ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఏ బొత్స అప్పలనర్స య్య విమర్శించారు. స్థానిక పార్టీకార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ సారి ఎలాగైనా అధికారంలోనికి రావాలనే ఎజెండాతో ప్రజలను మోసం చేసే దిశగా చంద్రబబునాయుడు హామీలు గుప్పిసు ్తన్నారని విమర్శించారు.చంద్రబాబునాయుడు మాటలకు ప్రజలకుమోసపోవద్దని అన్నారు. అధికారం కోసం ఇగజారుడు రాజకీయాల8ఉ చేయడంలో చంద్రబాబు దిట్టని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విజ్ఞతతో ఆలోచనచేయాలని అన్నారు. 2014 ఎన్నికల్లో అధికారంలోనికి వచ్చిన వెంటనే ఏ ఒక్క హామీని చంద్రబాబు అమలు చేయలేదని విమరి ్శంచాఉ. విశ్వసనీయతలేని నాయకుడు చంద్రబాబు అని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టమని ఆ మేరకే రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయని అన్నారు. కటమిలో భాగస్వామ్యమైన బిజెపి కేంద్ర పెద్దలకు చెప్పి ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా చంద్రబాబు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పింఛన్లు పంపిణీ ఆలస ్యం కావడానికి చంద్రబాబు కారణమని అన్నారు. చం ద్రబాబు ఎలక్షన్ కమీషన్ కు ఫిర్యాదుచేయడం వల్ల పింఛన్లు పంపిణీల లబ్ ్ధదారుల ఇక్కట్లుకు గురవుతున్నారని అన్నారు. ఈ అపవాదును తమపై నెట్టే ప్రయత్నం చంద్రబాబు చేయడం సిగ్గు చేటని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు,మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు,వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు,కె.పైడిపునాయుడు, మండల లక్ష్మనాయుడు,ఇజ్జురోతు పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఎఎంసి మాజీ వైస్ చైర్‌పర్సన్ సావిత్రి మృతి

శృంగవరపుకోట, మే 1 ప్రభాతవార్త



కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్‌పర్సన్,ఎస్.కోట టిడిపి నాయకురాలు ఇందుకూరి సావిత్రి బుధవారం ఉదయం మృతి చెందారు. గత పది రోజులు క్రితం ఆమె అనారోగ్యానికి గురై విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. సావిత్రి స్వగ్రామమైన మండలంలోని బొడ్డవర గ్రామంలో ఆమెకు అంత్య క్రియలు నిర్వహించారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, మాజీ ఎంఎల్ఏ కోళ్ల లలిత కుమారి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రామ్‌ప్రసాద్, మాజీ ఎంఎల్ఏ శోభ హైమావతి, జిసిసి చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి,మండల టిడిపి అధ్యక్షుడు జిఎస్‌నాయుడు, ఎంపీపీ సోమేశ్వరరావు,వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న పలువురు టిడిపి సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు

# ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న వైసిపి నేత సలాది

పాచిపెంట, మే 1 ప్రభాతవార్త



ఈ నెల 13న జరుగునున్న ఎంఎల్ఏ, ఎంపీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాలూరు నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థి అయిన పీడిక రాజన్నదొరకు, అరుకు ఎంపీ అభ్యర్థి అయిన తనూజారాణికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాచిపెంట మాజీ జెడ్‌పిటిసి ప్రతినిధి సలాది అప్పలనాయుడు కోరారు. ఆయన బుధవారం ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా మండలంలోని కొటికిపెంట పంచాయితీ కొత్తవలస, కొత్తపేట గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. గత నాలుగు రోజులుగా ప్రతి ఊరు వెళ్లి నిజమైన ,నిస్వార్ధపరులైన రాజన్నదొరను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన కు ఓటు వేస్తే సిఎం జగన్‌కు ఓటు వేసినట్లేనని ఆయన ప్రజలకు వివరించారు. నియోజక వర్గంలో ఎవరూ చేయని విధంగా రెండు దశాబ్దాలుగాఅభివృద్ధి చేసిన విషయం ప్రతి ఒక్కరు మరిచిపోకూడదని అభివృద్ధి చేసిన వ్యక్తికి తమ ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు వైసిపికి మంచి ఆదరణ చూపిస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను పేరు పెట్టి పిలిచిన ఏకైక ఎంఎల్ఏ రాజన్నదొర అని అన్నారు. వైఎస్ఆర్ పార్టీ జెండా మళ్లీ ఎగురుతుందని మళ్లీ రాజన్న రాజ్యం వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఆటో కార్మికుని కుటుంబానికి వితరణ

ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త



స్థానిక లాలాపేటకి చెందిన తుంగాన మహేష్ అనే ఆటో కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందారు. భగవతి శ్రీస్వేచ్ఛావతి ఆటో ఓనర్ మరియు డ్రైవర్స్ యూనియన్ సంఘం తరపున 50వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. సంఘం పెద్దలు మరియు సీనియర్ నేతలు అందజేశారు. ప్రెసిడెంట్ ఉలాసి ఎర్రయ్యరెడ్డి, తులసీరావు, మరియు కెసిఆర్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి

కంచిలి, మే 1 ప్రభాతవార్త



మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి అన్నారు. కంచిలి మండల కేంద్రంలో మేడే జెండాను గస్య దీనబందు జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కంచిలి మండల కేంద్రంలో పలు వీధుల్లో ఆటో ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నారాయణ స్వామి మాట్లాడుతూ కార్మికవర్గానికి మతపరంగా విభజించే బిజెపి ప్రభుత్వ విద్వేష విధానాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్మికుల పోరాటాల ఫలితంగానే అమెరికాలో చికాగో కేంద్రంగా 8 గంటల పని దినాన్ని సాధించుకున్నామని అన్నారు. నరేంద్రమోడీ బిజెపి పాలనలో ప్రపంచంలో వేలాది కంపెనీలు కార్మికులు హక్కుల నుంచి తొలగించబడ్డారని, మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ సంఘటిత సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అలాగే సిపిఐ నాయకులు ఐనింటి లోకనాధం, జన్ని సోమేష్, యర్ర దుర్గో, య ర్ర మాధవరావు, చెలియా త్రినాధ్, దొండపాటి అమ్ములు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనున్న నెస్లే డాక్టర్ రెడ్డీస్

అరసవిల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

వినియోగదారులకు వినూత్న న్యూట్రాస్యూటికల్ బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నెస్లే ఇండియా లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచర్ను ఏర్పాటు చేయడానికి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించాయని మీడియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండింటి సంయుక్త భాగస్వామ్యాన్ని జేవీ పార్ట్నర్స్ పిలుస్తారని ఈ భాగస్వామ్యం భారత్‌లో డాక్టర్ రెడ్డీస్ బలమైన, స్థిరపడిన వాణిజ్య బలాలతో నెస్లే హెల్త్ సైన్స్ విటమిన్, మినరల్స్, హెర్బల్స్, సప్లిమెంటో పాటు ప్రపంచ ప్రసిద్ధ శ్రేణి పోషకాహార ఆరోగ్య పరిష్కారాలను తీసుకు వస్తుందన్నారు. డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ సీఈఓ ఎం.వి.రమణ మాట్లాడుతూ ఈ జాయింట్ వెంచర్ మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశం కలిగి ఉన్న రెండు కంపెనీల వినూత్న విధానమని నెస్లే హెల్త్ సైన్స్ గ్లోబల్ పోర్ట్ఫోలియో నుంచి ఆవిష్కరణలను భారత్తోని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు రావడానికి నెస్లే ఇండియాతో భాగస్వామ్యం కావడానికి సంతోషిస్తున్నామని రెండు మాతృ సంస్థల పరస్పర బలాన్ని పెంచే ఈ వినూత్న విధానం వినియోగదారులకు సరసమైన ధరల్లో ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తుందన్నారు.

# నూతన గ్రేడ్ టొయోటా రూమియన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

బలగ, మే 1 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జీ – ఏ టీ ధరతో పాటు ఈసీఎన్‌జీ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారికంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జీఏటీ వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన మరియు ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. టీకేఎం యొక్క తాజా ఆఫరింగ్‌ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్‌షోరూం ధర రూ.13,00,000 డెలవరీలు మే 5 నుంచి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ.11,000ల బుకింగ్ రుసుంతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు. టీకేయం వైస్ ప్రెసిడెంట్–సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, శబరి మనోహర్ మాట్లాడుతూ టొయోటా రూమియన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. జీఏటి వేరియంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయన్నారు. ఆగస్టు 23లో విడుదల చేసినప్పటి నుంచి టయోటా రూమియన్ కస్టమర్‌లలో ఉత్సహాన్ని సృష్టించిందన్నారు. ఆరోగ్యవంతమైన బుకింగ్‌కు దారి తీసిందని అన్నారు.

# టెక్కలిలో సీఐటీయు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

టెక్కలి, మే 1 ప్రభాతవార్త



టెక్కలి సీఐటీయు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. మొదటగా టెక్కలి బార్ అసోసియేషన్ న్యాయవాదులు, మెజిస్ట్రేట్, లేబర్ అధికారిణి, ఎస్సైలు కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు. భవన నిర్మాణ కార్మికులు, వాటర్ సప్లయ్, గ్రానైట్, ఎలక్ట్రికల్ కార్మికులు పాల్గొన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సు అనంతరం కళాకారులు ఆట, పాటలు అనంతరం మేడే ఉపన్యాసాలు, జెండా ఆవిష్కరణ, నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నంబూరు షణ్ముఖరావు, కొల్లి యల్లయ్య, జనవిజ్ఞాన వేదిక కుప్పిలి కామేశ్వరరావు, స్టాలిన్, బగాది వాసు, సత్యమూర్తిలు, పెద్దమేస్త్రీలు బమ్మిడి అప్పన్న, తిర్లంగి అప్పన్న, ఉత్తర, ధర్మరాజు, దవళ లక్ష్మీనారాయణ, చిట్టి ప్రబాడు, ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరరావు, సీపీడబ్ల్యుయు సురేష్, రైతు, కార్మిక నాయకులు వి.ధనుంజయరావు, కొల్లి రామారావు, నారాయణరావు, మోహన్, మహిళలు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## -టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్ల

టెక్కలి, మే 1 ప్రభాతవార్త



కార్మికులు వారి కోసం రూపొందించబడిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సివిల్ జడ్జి ఎస్‌హెచ్ఆర్ తేజ చక్రవర్తి మల్ల తెలిపారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని టెక్కలి పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులు ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు కూడా వారి యొక్కచట్టాల గురించి తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరు ఇ–శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకుని ఇ–శ్రమ్ కార్డు కలిగి ఉండాలని, అలాగే ప్రతి కార్మికుడు కూడా ఇన్సురెన్స్ కలిగి ఉండాలని ఆయన సూచించారు. కార్మికులకు సంబంధించిన వివిధ చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డి.వి.వివేకానంద, టెక్కలి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆర్.రాధాకుమారి, న్యాయవాది పి.సాయిరాజు, టెక్కలి టౌన్ ఎస్సై లక్ష్మీ, టెక్కలి సిఐటియు అధ్యక్షులు ఎన్.షణ్ముఖరావు, ఇతర సీఐటియు నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణ కోసం భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధమవుదాం

కొత్తూరు, మే 1 ప్రభాతవార్త



మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల రక్షణ కోసం భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తూరు మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటియు జెండాను కార్మిక సంఘం నాయకులు ఎస్.ధనలక్ష్మీ ఎగురవేస్తూ ఘనంగా చేపట్టారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ మేడే నేపథ్యాన్ని మరియు ప్రాధాన్యతలను కార్మికులకు వివరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎస్.గౌరమ్మ కె.జ్యోత్స్న, జలజాక్షి, ఉత్తర, శ్రీలత, నిర్మల, రమేష్, రాము, రామకృష్ణ, వెంకటమ్మ, భవానీ, ప్రమీల, గిరిజననేత నిమ్మక అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

### ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో

# టెక్కలి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం



టెక్కలి, మే1, ప్రభాతవార్త



టెక్కలిలోని ఆదిత్య కళ్యాణమండపం ఆవరణంలో ఎమ్మెల్సీ టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి 2024 ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్‌సిపి 2024 ఎం అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు కాయల వెంకటరెడ్డి,



శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి, టెక్కలి నియోజకవర్గంలోని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, జేసీయస్ కన్వీనర్లు, ప్యాక్స్ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో అరటి పంట దగ్ధం

రాజాం, మే 1 ప్రభాతవార్త



రాజాం మండలం సోపేరు గ్రామంలో కోటగిరి మురళీమోహనరావు, అశోక్‌కుమార్ కు చెందిన అరటి పంట విద్యుదాఘాతంతో పూర్తిగా ఆహుతి అయ్యింది. పంట నష్టం సుమారు 50వేల రూపాయలు ఉంటుందని అగ్నిమాపక అధికారి జనార్ధన్ తెలిపారు.

# జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపండి : కూన రవికుమార్

ఆముదాలవలస, మే 1 ప్రభాతవార్త



జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆముదాలవలస టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. బుధవారం పొందూరు మండలంలో తుంగపేట, గోరింట, గోకర్ణపల్లి, బెలమాము, లొద్దలపేట, కింతలి, కనిమెట్ట, మొదలవలస, సింగూరు తదితర గ్రామాల్లో ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో వైసీపీకి రాష్ట్రంలో అధికారాన్ని కట్టబెడితే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 10లక్షల కోట్లు అప్పులు చేసినప్పటికీ ప్రజలకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక ్క ఛాన్స్ అంటూ జగన్ నియోజకవర్గంలో చివరి ఛాన్స్ అని తమ్మినేని ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు నిలువునా ముంచేసిన జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో యువత తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత టీడీపీ హయాంలో నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధితో పాటు రహదారులు, సాగునీరు, త్రాగునీరు ప్రతి గ్రామానికి కల్పించిన ఘనత టీడీపీదేనని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు నిరంతరం ప్రజల కోసం పరితపించిన పార్టీ తెలుగుదేశమేనని ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనను ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే హయాంలో దాచుకోవడం, దోచుకోవడం తప్ప నియోజకవర్గానికి చేసిందేమీ లేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సూపర్‌సిక్స్ పథకాలతో పాటు మేనిఫెస్టో ఉన్న పథకాలన్నీ వర్తింపజేస్తామని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో కరెంటు చార్జీలు, పెట్రోల్, డీజిల్, ఇంటి పన్ను, చెత్తపన్ను, ఆర్టీసీ చార్జీలు పెంచారని వివరించారు. వీటితో పాటు నిత్యవసర ధరలు ఆకాశనంటుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల పార్టీ అధ్యక్షుడు చిగురుపల్లి రామ్మోహన్‌రావుతో పాటు టీడీపీ నాయకులు, సర్పంచ్‌లు, తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలకు తూట్లు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం

కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త



దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు వేస్తుందని సీఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. బుధవారం 138 మేడే సందర్భంగా పెద్ద చెరువు ఆవరణలో సీఐటియు జెండాని మండల కార్యదర్శి గొండు నీలన్న ఆవిష్కరించి ఎగురవేశారు. ఈ సభలో సీఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల ప్రాణత్యాగ ఫలమే ఈ మేడే అన్నారు. దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఈ రోజు కార్మిక చట్టాలను లేబర్ కోర్టుగా మార్చి కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ విధానాన్ని కార్మికవర్గం వ్యతిరేకిస్తున్నా మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న పార్టీలను చరమగీతం పాడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీఐటీయు నాయకులు గుండ వీరన్న, బోర శ్రీను, సనపల ఆనందం, సిహెచ్.వెంకటరావు, గురువులు పాల్గొన్నారు.

# కురుడు పంచాయతీ నుంచి టీడీపీలో చేరిన వైకాపా నేతలు

కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త



మండలం కురుడు పంచాయతీ నుంచి వైకాపా నాయకులు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నా యుడు ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు గంగు సుదర్శన్ అధ్యక్షతన 20 కుటుంబాలు స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో బుధవారం పార్టీలో చేరారు. వీరికి అచ్చెన్నాయుడు పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రామయ్యపేట గ్రామం నుంచి రొక్కం అప్పన్న, రొక్కం సింహాచలం, రొక్కం అప్పలస్వామి, రొక్కం మాధవరావు, రొక్కం రమణయ్య, పోతల యరుకువాడులతో పాటు 20 కుటుంబాలు వైకాపాను వీడి తేదేపాలో చేరారు.

2-4pg10.qxd:2-4pg10.qxd 1/1/02 6:00 AM Page 1





## డేంజర్ జోన్‌లోకి కెప్టెన్ హార్దిక్ పాండ్యా

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజనులో హార్దిక్ పాండ్యాకు కష్టాలు వెంటాడుతున్నాయి. ముంబై ఇండియన్‌నజట్టు కెప్టెన్ హార్ధిక్ డేంజర్ జోన్‌లోకి వెళ్లాడు. లక్నో సూపర్ కింగ్స్‌తో తాజాగాజరిగిన మ్యాచ్‌లో ముంబాయి ఇండియన్స్ ఓటమిపాలైంది.దీంతో ముంబయి ఇండియన్స్‌కు ప్లే ఆఫ్ అవకాశాలు దూరమయ్యాయి. ఈవిధంగా ఓటమితో పాటు, మరోవైపు ప్లే ఆఫ్ ఆశలు గల్లంతు అయిన బాధలో ఉన్న హార్ధిక్ పాండ్యాకు ఇప్పుడు మరో కష్టం వచ్చి పడింది. మార్గదర్శకలను ఉల్లంఘించినందుకు గాను పాండ్యాకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు భారీ జరిమానా విధించారు. ఈ మెగా ఐపీఎల్ లోర్నీలో రెండోసారి స్లో ఓవర్ రేట్ వేసినందుకు గాను 24 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేవలం కెప్టెన్ హార్ధిక్ పాండ్యాకు మాత్రమే కాకుండా, ముంబై జట్టులోని ఇతర ప్లేయర్లకు కూడా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు జరిమానా విధించారు. జట్టులోని ప్లేయింగ్ 11లో ఉన్న వారందరికీ 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25% జరిమానావిధించారు.ఈరెంటింటిలో ఏది తక్కువగా ఉంటే దానికి ఆటగాళ్లు ఎదుర్కొవాల్సి ఉంటుంది. కాగా హార్ధిక్ పాండ్యా మరోసారి స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైతే మరింత భారీ జరిమానా విధిస్తారు. ఈ లెక్కన దాదాపు 30 లక్షల రూపాయల జరిమానాతో పాటు, ఒక మ్యాచ్ నిషేధం కూడా పడుతుంది.

# టి 20లో బెర్త్ దక్కని కీలక ప్లేయర్స్




## అన్ లక్కీగా మిగిలిన యంగ్‌స్టార్స్

### విధ్వంసకర ఆటగాళ్లకూ సెలక్షన్ కమిటీ షాక్

**ఢిల్లీ:** ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ప్రతిభ చూపిన కీలక ప్లేయర్లకు వరల్డ్ కప్ టీ 20లో చోటు దక్క లేదు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు (బీసీసీఐ) చెందిన సెలక్షన్ కమిటీ ఎంపికలో మెరికల్లాంటి వారిని, విధ్వంసకర ఆటగాళ్లను సైతం పక్కన పెట్టారనే విమర్శలు ఉన్నాయి. బీసీసీఐ ప్రకటించిన ప్లేయర్లలో రోహిత్ శర్మ, ఆర్థిక పాండ్యాడ, విరాట్ కోహ్లీల స్థానం పదిలంగా ఉండగా, మరికొంత మంది ప్లేయర్లు అలవోకగా చోటు దక్కించుకున్నారు. మరి టాలెంట్ ఉన్నా టీమిండియా జట్టులోకి తీసుకోకుండా పక్కన పెట్టడంతో కొందరు అన్ లక్కీ ప్లేయర్లుగా మిగిలిపోవడం చర్చనీయాంశమైంది. అటువంటి వారిలో శుభ్‌మన్ గిల్ ఒకడు. టీ 20లో బెర్త్ దొరుకుతుందని చివరి వరకూ ఎంతో నమ్మకంతో ఎదురు చూసిన టీమిండయా స్టార్, యంగ్ ఓపెనర్ శుభమన్ గిల్‌కు తీవ్ర నిరాశే ఎదురైంది. ప్రపంచ కప్ టోర్నీలో భారత్ తరపున ఆడే ప్రధాన జట్టులో చోటు దక్కలేదు. కేవలం అతిధి రోల్‌కే ( రిజర్వ్ ప్లేయర్ల లిస్ట్) ఆతడే పరిమితం కావాల్సి వచ్చింది. ఎవరైనా ఆటగాడు గాయపడితేనే తప్ప శుభమన్ గిల్‌కు టీ 20లో టీమిండియా తరపున ఆడే ఛాన్స్ దొరకని పరిస్థితిలో ఉన్నాడు. ఇక శుభమన్ భారత్ తరపున 14 టీ 20ల్లో 147 స్ట్రైక్ రేట్‌తో 335 పరుగులు చేశారు. అలాగే 100 ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల్లో 3094 పరుగులు కొట్టాడు. అతడు ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నప్పటికీ పక్కన పెట్టారు. ఇక రుతురాజ్ గైక్వాడ్ విషయానికి వస్తే చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా నాయకత్వ బాధ్యతల్లో ఉన్నాడు. ఈ ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభమైనప్పటి నుండి బ్యాటింగ్‌లో చక్కటి ప్రదర్శన కనబరిచాడు. సెంచరీలతో జట్టుకు బలాన్నిచ్చేలా స్కోరును బలపరుస్తున్న గైక్వాడ్ టీ 20 ప్రపంచ కప్ కోసం పోటీ పడే టీమిండియా జట్టులో స్థానం దక్కక పోవడం షాకింగ్ కలిగించేదిగా తయారైంది. ఈ ఐపీఎల్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగాను రుతురాజ్ కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శన చేసి 447 పరుగులు చేసినా వరల్డ్ కప్ జట్టులో మాత్రం చోటివ్వ లేదు. అలాగే లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ క్రికెట్ అభిమానులను అలరిస్తున్న కేఎల్ రాహుల్‌కు టీ 20లో చోటు ఇవ్వకుండా పక్కన పెట్టారు. ఈ సీజనులో అద్భుతంగా రాణిస్తున్నా సెలక్షన్ కమిటీ గుర్తించక పోవడం విమర్శల పాలవుతోంది. అయితే అతడికి పోటీగా ఉన్న సంజు శాంసన్‌కు మాత్రం స్థానం కల్పించడం విశేషం. కాగా చాలా కాలంగా ఇండియన్ జట్టులో కొనసాగుతున్న రవి బిష్ణోయ్‌ను టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా జట్టు తరపున తీసుకుంటారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. కుల్దీప్ యాదవ్‌తో కలిసి రవి బిష్ణోయ్ జోడీ కడతాడని ఊహించిన వాళ్లందరినీ సెలక్టర్లు నిరాశపరిచారు. అదేవిధంగా ముఖేశ్ కుమార్ జనవరిలో జరిగిన టీ 20 సిరీస్‌లో ఈ పేసర్ మంచి ప్రదర్శనే కనపరిచాడు. కానీ పేస్ బౌలింగ్ విభాగంలో కొన్నేళ్లుగా కొనసాగుతున్న వారికే సెలక్షన్ కమిటీ మొగ్గు చూపుతూ ముఖేశ్ కుమార్‌ను పక్కన పెట్టడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మార్గదర్శకాల మేరకు జట్లన్నీ ఈ నెల 25 లోపు తమ జట్లలో మార్పులు చేసుకునే వెసులు బాటు ఉంది. ఆతర్వాత జట్టులో ఏదైనా మార్పులు చేయాలని భావిస్తే క్రికెట్ కౌన్సిల్ ఈవెంట్ టెక్నికల్ కమిటీ నుండి అప్రూవల్ తీసుకోవాల్సి ఉంటుంది.



## ఉబర్ కప్‌లో భారత్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఉబర్ కప్ గ్రూప్ దశలో కెనడా, సింగపూర్‌ను మట్టి కరిపించ కార్వర్టర్స్‌లో బెర్త్ ఖాయం చేసుకున్న భారత యువ షట్లర్లు చైనాతో జరిగిన పోరులో మాత్రం ఓటమి పాలయ్యారు. చెంగ్డూలో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత్ 0-5 తేడాతో చైనా చేతిలో ఓటమిని మూటగట్టుకుంది. ఇది వరకే క్వార్టర్స్‌లో బెర్త్ ఖాయమైన ఈ టోర్నీలో భాగంగా చైనాతో పోరులో అష్మిత దాలిహా బరిలోకి దిగ లేదు. సింగిల్స్‌లో ఇషాణి బరువా 12-21, 10-21 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్ చెన్ యు ఫీ చేతిలో చిత్తయింది. అన్మో 9-21 ఒక సెట్ ముగియగానే కాలి గాయంతో వెనుదిరిగింది. తన్వీ శర్మను 7-21, 16-21 తేడాతో వాంగ్ జియు ఓడించింది. ఇక డబుల్స్‌లో ప్రియ-శృతి ద్వయాన్ని 13-21, 12-21 తేడాతో వరల్డ్ చాంపియన్స్ చెన్ కింగ్-జియా ఇ ఫాన్ జంట ఓడించింది.




## టి 20 వరల్డ్ కప్ ఆసిస్ కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

**హైదరాబాద్:** టీ 20 వరల్డ్ కప్-2024కు ఆస్ట్రేలియా తమ టీమ్‌ను ప్రకటించింది. క్రికెట్ ఆస్ట్రేలియా మొత్తం 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. కెప్టెన్‌గా మిచెల్ మార్ష్, అష్టన్‌అగర్, పాట్‌కమ్మిన్స్, టీమ్ డేవిడ్, నాథన్‌ఎల్లిష్, కామెరాన్‌గ్రీన్, జోష్‌హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్‌ఎల్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిష్,మాథ్యూ వేడ్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపా ఉన్నారు. కాగా కొందరు సీనియర్లకు ఈ జట్టులో చోటు దక్కలేదు. ముఖ్యంగా స్వీవన్ స్మిత్‌ను పక్కన పెట్టడంతో పాటు, మ్యాట్ షార్ట్, జేసన్ బెహ్రెన్‌డార్ఫ్, అరోన్ హార్డి, స్పెన్సర్ జాన్సన్, జేవియర్ బార్ట్‌లెట్‌నూ తప్పించారు. ప్రస్తుత ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున మ ఎరుపులు మెరిపిస్తున్న జెక్ ఫ్రేజర్ మైక్‌పైనా అంచనాలు తప్పాయి. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ పాట్ కమ్మిన్స్ చేతికి పగ్గాలు ఇవ్వ లేదు. భారత్‌లో జరిగిన ఐసీసీ వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను ఛాంపియన్‌గా నిలిపిన పాట్ కమ్మిన్స్‌ను తప్పించి, క్రికెట్ ఆస్ట్రేలియా కెప్టెన్ డాషింగ్ మిచెల్ మార్ష్‌ను నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మహిళల టి 20లో భారత్ రెండో గెలుపు



**ఢిల్లీ:** బంగ్లాదేశ్ పర్యటనలో భారత మహిళల క్రికెట్ జట్టుకు రెండో విజయం లభించింది. బంగ్లాదేశ్‌తో రెండో టీ 20లో భారత మహిళల జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 19 పరుగులతో విజయం సాధించింది. బంగ్లాదేశ్‌లోని సిల్హెట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో హ్మాన్ ప్రత్ కౌర్ సేన 19 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బంగ్లా 20 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌట్ అయింది. రాధా యాదవ్‌కు మూడు, దీప్తి, శ్రుయాంకలకు రెండేసి వికెట్లు దక్కాయి. ముర్షిదా ఖాన్ 46 పరుగలతో టాప్ స్కోరర్ కాగా, భారత్ స్పిన్నర్లు రాధా యాదవ్ 3/19, శ్రీయాంక 2/24తో ప్రత్యర్థిని కట్టడి చేశారు. అనంతరం స్వల్ప ఛేదనలో భారత్ వర్షం వల్ల మ్యాచ్ ఆగిపోయే సమయానికి 5.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 47 పరుగులు చేసింది. అప్పటికీ ఇంకా భారీ వర్షం కురవడంతో మ్యాచ్ రద్దయింది. అప్పటికే రన్ రేట్ మెరుగ్గా ఉండడంతో భారత్‌ను విజేతగా నిర్వహకులు ప్రకటించారు.



## పారిస్ ఒలింపిక్స్‌కు ఏడుగురు భారత్ షట్లర్లు

**ఢిల్లీ:** మాజీ వరల్డ్ చాంపియన్ పీవీ సింధుతో సహా ఏడుగురు భారత్ షట్లర్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల సింగిల్స్‌లో సింధు, పురుషుల్లోన హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్‌లు ఎప్పు డో తమ తమ బెర్తెలను ఖరారు చేసుకున్నా, కటాఫ్ డేట్ పూర్తి కావడంతో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) అధికారికంగా ప్రకటించింది. నిబంధనల ప్రకారం 2023 మే 1 నుండి 2024 ఏప్రిల్ 30 వరకూ సాగే ఒలింపిక్స్ సైకిల్‌లో డెడ్‌లైన్‌లోపు వరల్డ్ ర్యాకింగ్స్‌లో టాప్-16లో ఉన్న వారుపారిస్‌లో నిర్వహించే ప్రతిష్టాత్మక ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తారు. ఈ నేపథ్యంలో 12వ ర్యాంక్‌లో నిలిచిన సింధు, 9, 13 ర్యాంక్‌లు సాధించిన ప్రణయ్, లక్ష్య సేన్‌లు అర్హత సాధించారు. సూపర్ ఫామ్‌లో ఉన్న డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జంట మూడో ర్యాంక్‌లో నిలిచి ఒలింపిక్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కాగా, మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జంట 13వ స్థానంతో జాక్‌పాట్ కొట్టేయగా, ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీకి నిరాశే ఎదురైంది. ఈ ఏడాది పేలవ ప్రదర్శన చేసిన కిదాంబి శ్రీకాంత్ కూడా అర్హత సాధించలేకపోయాడు. శ్రీకాంత్ గత టోక్యో ఒలింపిక్స్‌కూ దూరం కావడం, ఇప్పుడు కూడా ఒలిపిక్స్‌లో అర్హత సాధించక పోవడం విశేషం.

# వాణిజ్యం

## జిఎస్‌టి వసూళ్లు రూ.2.10 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, మే 1:** దేశంలో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల్లో ముఖ్యమైనదిగా జిఎస్‌టి పన్ను విధానం అని చెప్పుకోవచ్చు. వ్యాట్ స్థానంలో తీసుకురాబడిన జిఎస్‌టి వసూళ్లు ప్రతినెల పెరుగుతూ పోతున్నాయి. తాజాగా ఇది తన గత రికార్డులను తానే బద్ధలు కొట్టుకోవడం విశేషం. దేశంలోని వస్తు సేవల పన్ను వసూళ్లు తన గత అన్ని రికార్డులను బద్ధలు కొట్టి ఆల్ టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 2024 ఏప్రిల్ నెలలో జిఎస్‌టి వసూళ్లు తొలిసారిగా రూ.2 లక్షల కోట్ల మార్కును అధిగమించి రూ.2.10 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. దీంతో ఈసారి ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం చేకూరింది. పన్ను వసూళ్లలో ఇదొక కొత్త చారిత్రాత్మకమైనదిగా నిపుణులు చెబుతున్నారు. స్థూల ఆదాయం యేడాది ప్రాతిపదికన 12.4 శాతం పెరిగింది. రాబడుల తర్వాత నికర ఆదాయాన్ని పరిశీలిస్తే,యేడాది ప్రాతిపదికన 17.1 శాతం పెరిగి రూ.1.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గతయేడాది ఇదే నెలతో పోలిస్తే గణనీయమైన 12.4శాతం వృద్ధిని సాధించింది. దేశీయ లావాదేవీలు 13.4శాతం పెరగడం అద్భుతమైన పెరుగుదల కారణంగా చెప్పవచ్చు. కేంద్రవస్తువులు అండ్ సేవలపన్ను రూ.43,846 కోట్లుగా వెల్లడైంది. రాష్ట్ర వస్తువులు, సేవల పన్ను ,రూ.53,538 కోట్లుగా ప్రకటించబడింది. ఇంటిగ్రేటెడ్ గూడ్స్‌అండ్ సర్వీసెస్ టాక్స్ దిగుమతి చేసుకున్న వస్తువులపై వసూలు చేసిన రూ.37,826 కోట్లతో సహా రూ.99,623 కోట్లుగా నమోదైంది. సెస్ దిగుమతి చేసుకున్న వస్తువుల పై వసూలుచేసిన రూ.1008 కోట్లతో కలిపి రూ.13,260కోట్లుగా ఉంది. జిఎస్‌టి వసూళ్లు భారత ఆర్థిక వ్యవస్థ మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైన హై-ఫ్రీక్వెన్సీ సూచికగా పరిగణించ బడతాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా కొనసాగుతున్న ప్రతికూలతల మధ్య దేశీయ ఆర్థిక వ్యవస్థ అంతర్లీన ఆర్థిక బలాన్ని రికార్డు స్థాయిలో పెరిగిన జిఎస్‌టి వసూళ్లు సూచిస్తున్నాయి.




**ముంబై, మే 1:** ప్రతి నెల మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు తమ గ్యాస్ విక్రయ ధరలను సవరిస్తుంటాయి. అంతర్జాతీయమార్కెట్లలో హెచ్చుతగ్గులకు అనుగుణంగా ఎల్‌పిజి సిలిండర్ల ధరలను మారుస్తుంటాయి. ఈ క్రమంలో ఎన్నికల వేళ వినియోగదారులకు స్వల్ప ఊరటను అందించే విధంగా తగ్గింపు ప్రకటన బుధవారం వచ్చింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర రూ.19 మేర తగ్గించబడింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో తగ్గిన రిటైల్ విక్రయ ధర రూ.1,745.50గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో దేశంలోని

## రూ.19 తగ్గిన వాణిజ్య సిలిండర్

ఇతర మెట్రో నగరాల్లో ధరలు గమనిస్తే, ముంబైలో రూ.1,698.50, చెన్నైలో రూ.1,911, కోల్‌కతాలో రూ.1,859గా కొనసాగుతున్నాయి. అమెరికాలో ముడిచమురు నిల్వలు పెరగడంతో పాటు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సంభావ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి పెరుగుతున్న ఆశావాదం కారణంగా వరుసగా మూడవ రోజు పడిపోయిన ప్రపంచ చమురు ధరల తాజా తగ్గుదలకు దోహదపడింది. గత నెలలో కూడా దేశంలోని చమురు కంపెనీలైన భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 19 కేజీల గ్యాస్ సిలిండర్లతో పాటు 5 కేజీల



ఫ్రీట్రేడ్ సిలిం డర్ల ధరలను తగ్గించాయి. వాస్తవానికి దేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ వ్యాపారులు వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌ల రేట్లు తగ్గడం కొంత సానుకూల అంశమని చెప్పుకోవచ్చు. దీనికి ముందు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ప్రజలు రెండు విడతల్లో గృహ వినియోగ డొమెస్టిక్ సిలిండర్‌ల ధరలను తగ్గించింది. వాస్తవానికి ఇది చాలా కాలంగా సామాన్య ప్రజలు ఎదురుచూసిన తగ్గింపు.

## ఫండ్స్ జాయింట్ ఖాతాలకు నామినీ తప్పనిసరి కాదు!

**ముంబై, మే 1:** సంయుక్తంగా నిర్వహించే మ్యూచువల్ ఫండ్ ఖాతాలకు నామినీ ఎంపికను కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఐచ్ఛికం చేసింది. ఈ పెట్టుబడి సాధనంలో ఇన్వెస్ట్ ప్రక్రియను మరింత సులభతరం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే కమొడిటీ, విదేశీ పెట్టుబడుల పర్యవేక్షణకు ఒకే ఫండ్ మేనేజర్ ఉండడానికి ఫండ్ హౌస్‌లకు అనుమతించింది. సెబి ఏర్పాటు చేసిన వర్కింగ్ గ్రూప్ మ్యూచువల్ ఫండ్ నిబంధనలను సమీక్షించి, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఇచ్చిన సిఫారునసల ఆధారంగా ఈ నిర్ణయాలు వెలువడ్డాయి. పై రెండు సిఫార్సులపై సెబి విస్తృత సంప్రదింపులు జరిపింది. జాయింట్ హోల్డర్‌లకు నామినీ నిబంధనలసడలింపు ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. ఎవరైనా ఒకరికి జరగకూనిది జరిగిన సమయంలో నిధుల బదిలీ సహా ఇతర ప్రక్రియలు సులువవుతాయని వివరించారు. జీవించి ఉన్న సభ్యుడిని నామినీగా చేర్చడాన్ని ఈ నిబంధనల అవకాశం కల్పిస్తుందన్నారు. మ్యూచువల్‌ఫండ్ హోల్డర్లు నామినీని ఎంపిక చేయడం లేదా అవసరం లేదని తెలియ చేయడాన్ని సెబి తప్పనిసరి చేసిన విషయం విదితమే. దానికి 2024 జూన్ 30ని గడువుగా విధించింది. లేదంటే గడువు తర్వాత నిధులను విత్‌డ్రా చేసుకోవడం కుదరదు. అయితే తాజా ఉత్తర్వుల్లో జాయింట్ అకౌంట్ హోల్డర్లకు మాత్రం మినహాయింపునివ్వడం వల్ల పై నిబంధనలను సడలించినట్లయింది. మరోవైపు గోల్డ్ ఇటిఎఫ్‌లు, సిల్వర్ ఇటిఎఫ్‌లు, కమొడిటీ మార్కెట్‌లో పాల్గొనే ఇతర ఫండ్‌ల వంటి కమొడిటీ మార్కెట్‌లో పాల్గొనే ఇతర ఫండ్‌ల వంటి కమొడిటీ ఆధారిత ఫండ్‌లకు ప్రత్యేక మేనేజర్‌ను నియమించడం ఐచ్ఛికం అని సెబి తెలిపింది. అలాగే ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్స్ నిర్వహణకు సైతం విధిగా ఫండ్ మేనేజర్‌ను నియమించడం తప్పనిసరి కాదని తెలిపింది. దేశీయ విదేశీ/కమొడిటీ ఫండ్ల కోసం ఒకే మేనేజర్ ఉండడం వల్ల నిర్వహణ వ్యయం తగ్గుతుంది.

## యుపిఐ లావాదేవీలు రివర్స్‌గేర్

**న్యూఢిల్లీ, మే 1:** దేశంలో వేగంగాపెరుగుతున్న యుపిఐలావాదేవీ ఈయేడాది ఏప్రిల్‌లో నెల ప్రాతిపదికన స్వల్పంగా తగ్గాయి. మార్చి నెలతో పోలిస్తే గతనెలలో యుపిఐ లావాదేవీలు సంఖ్యాపరంగా ఒకశాతం, విలువ పరంగా 0.7శాతం తగ్గాయి. సమీక్షించిన నెలలో మొత్తం రూ.19.64లక్షల కోట్ల విలువ లావాదేవీలు నమోదవగా, అంతకుముందు నెలలో 19.78 లక్షల కోట్లుగా ఉన్నాయి. సంఖ్యాపరంగా 1,330 కోట్ల లావాదేవీలు జరిగాయి. మార్చిలో 1,344 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. అయితే వార్షిక ప్రాతిపదికన యుపిఐ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా డిజిటల్ వినియోగం వృద్ధి సాధిస్తుండడం, యుపిఐ నిర్వహణలో ఉన్న సౌకర్యం ఇందుకు కారణం. గతేడాదితో పోలిస్తే ఏప్రిల్‌లో యుపిఐ లావాదేవీలు సంఖ్యాపరంగా 50శాతం, విలువలో 40శాతం పెరిగాయి. ఐఎంపిఎస్ లావాదేవీలకు సంబంధించి మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో విలువపరంగా 7శాతం, సంఖ్యాపరంగా 5శాతం తగ్గాయి.

## ప్రధాన రంగాల వృద్ధి 5.2శాతమే

**న్యూఢిల్లీ, మే 1:** భారత్‌లో మార్చి నెలలో ఎనిమిది ప్రధాన రంగాల వృద్ధి 5.2 శాతంగా నమోదైందని వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ఇది ఫిబ్రవరిలో 7.1శాతం నుంచి తగ్గడం విశేషం. అదే యేడాది ప్రాతిపదికన బొగ్గు, ముడి చమురు, ఉక్కు, సిమెంట్, విద్యుత్, ఎరువులు, రిఫైనరీ ఉత్పత్తులు, సహజ వాయువులతో కూడిన ఎనిమిది ప్రధాన రంగాల ఉత్పత్తి 2022-23లో 7.8శాతం నుంచి 2023-24లో 7.5శాతానికిచేరింది. ఉక్కు ఉత్పత్తి ఫిబ్రవరిలో 9.1శాతం నుంచి మార్చిలో 5.5శాతం తగ్గింది. అలాగే బొగ్గు ఉత్పత్తి 11.6శాతం నుంచి 8.7శాతానికి, సహజవాయువు 11.3 శాతం నుంచి 6.3శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో 9.1శాతంగా ఉన్న సిమెంట్ ఉత్పత్తి 10.6శాతం పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి ఫిబ్రవరిలో 7.5శాతం నుంచి 8.0శాతం పెరగ్గా, రిఫైనరీ ఉత్పత్తుల ఉత్పత్తి ఫిబ్రవరిలో 2.6శాతం వృద్ధితో పోలిస్తే 0.3శాతం తగ్గింది. ఎనిమిది ప్రధాన రంగాలు దేశ పారిశ్రామికోత్పత్తి సూచి (ఐఐపి)కి 40.27 శాతం వాటా అందిస్తున్నాయి.మార్చిలో కోర్ సెక్టార్ అవుట్‌పుట్ నెమ్మదిగా పెరగడం వల్ల ఐఐపి సూచిక ప్రకారం, ఎనిమిది ప్రధాన పరిశ్రమల పారిశ్రామిక వృద్ధి కూడా తగ్గవచ్చని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.



## కోటక్ బ్యాంకు డైరెక్టర్ రాజీనామా..

**ముంబై, మే 1:** దేశంలోని అగ్ర ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజంగా కొనసాగుతున్న కోటక్ మహీంద్రా బ్యాంకు ప్రస్తుతం ఊహించని చిక్కులతో సతమతమవుతోంది. గతవారం రిజర్వ్ బ్యాంకు ఐటి సెక్యూరిటీ విఫలంపై కఠిన చర్యలతో బ్యాంకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణన్ వెంకట్ సుబ్రహ్మణియన్ రాజీనామా చేశారు. బ్యాంకు గడ్డ పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ తక్షణమే అమల్లోకి వచ్చేలా రాజీనామా చేసినట్లు స్టాక్ ఎక్చేంజ్ ఫైలింగ్స్ ప్రకారం వెల్లడైంది. దాదాపు 30యేళ్లుగా బ్యాంకుతో కలిసి పనిచేసిన మణియన్ జనవరిలో మేనేజ్‌మెంట్ రీజిగ్‌లో ఎలివేట్ అయ్యారు. తాను ఫైనాన్స్ రంగంలో ఇతర అవకాశాలను అన్వేషిస్తున్నందున కోటక్ మహీంద్రా బ్యాంకు నుంచి వైదొలగాలని నిర్ణయించినట్లు, కంపెనీ బోర్డు నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మణియన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారణాసి పూర్వ విద్యార్థి, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ, ముంబైలోని జమ్నాలాల్ బజాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ నుంచి ఆర్థిక నిర్వహణలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అలాగే కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్ పూర్తి చేశారు. ప్రస్తుతం కోటక్ మహీంద్రా బ్యాంకులోని పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ బ్యాంకు షేర్లపై కనిపించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.1,800గా బ్రోకరేజ్ నిర్ణయించింది. బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శాంతి ఏకాంబరం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీలను పర్యవేక్షిస్తారని, బ్యాంకు కొత్తగా




నియమితులైన ఎండి, సిఇఒ అశోక్ వాస్వానీ హోల్‌సేల్, కమర్షియల్ అండ్ ప్రైవేట్ బ్యాంకులను పర్యవేక్షించనున్నారని తెలుస్తోంది. బ్యాంకుతో కలిసి సుదీర్ఘంగా 29యేళ్లు మణియన్ పని చేయడాన్ని వాస్వానీ ప్రశంసించారు.

## క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్ తగ్గింపు

**ముంబై, మే 1:** ప్రతి 15 రోజులకు ఒకసారి కేంద్రప్రభుత్వం విండ్‌ఫాల్ టాక్స్ రేట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే నెల మొదటి తారీఖున ఎన్నికల తరుణంలో తగ్గింపుల ప్రకటన కార్పొరేట్ కంపెనీలకు పెద్ద ఊరటను ఇచ్చే అంశంగా కొనసాగుతోంది. దేశీయంగా ఉత్పత్తి చేసే ముడిచమురుపై విండ్ ఫాల్ టాక్స్‌ను కేంద్ర ప్రభుత్వం టన్నుకు రూ.9,600 నుంచి రూ.8,400కి తగ్గిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఇది ప్రత్యేక అదనపు ఎక్సైజ్ డ్యూటీ రూపంలో దేశంలో విధించబడుతోంది. అంతకుముందు ఏప్రిల్ 16న ప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ టాక్స్‌ను మెట్రిక్ టన్నుకు రూ.6,800 నుంచి రూ.9,600కి పెంచిన విషయం విదితమే. ఏప్రిల్ 4న ప్రభుత్వం పెట్రోలియం క్రూడ్‌పై విండ్‌ఫాల్ పన్నును మెట్రిక్ టన్నుకురూ.4,900నుంచి రూ.6,800కి పెంచింది. అంతకు ముందు మార్చి 15, 2024న దేశీయ ముడి చమురు అమ్మకాలపై విండ్‌ఫాల్ పన్నును ఆర్థిక మంత్రిత్వ శాఖ టన్నుకు రూ.4,900గా నిర్ణయించిన విషయంవిదితమే. ప్రస్తుత నోటిఫికేషన్ ప్రకారం డీజిల్, పెట్రోల్, విమానఇంధనం ఎగుమతిపై జీరో పన్నును కొనసాగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. కొత్త రేట్లు మే 1 నుంచి అమల్లోకి వచ్చాయి. జులై 1, 2022న భారత ప్రభుత్వం తొలిసారిగా విండ్‌ఫాల్ లాభాలపై పన్ను విధించే దేశాల జాబితాలో చేరింది. గత రెండు వారాల చమురు ధరల సగటు ఆధారంగా ప్రతి పదిహేను రోజులకు పన్ను రేట్లను కేంద్ర ప్రభుత్వం సమీక్షిస్తుందని తెలిసిందే.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.